సంపుటము XVIII
నెం. 2

19 సెప్టెంబరు, 1991
గురువారము,
(శక సం. 1913,
భాద్ర 0-28)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | | పేజి. నెం. |
|---|---|---|---|
| 1. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. | .. | 155 |
| 2. | స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు. | .. | 196 |
| 3. | సభాకార్యక్రమము. | .. | 198 |
| 4. | రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయము: జక్కంపూడి రామమోహనరావు పై చేసిన అభియోగాన్ని ఉపసంహరించుకొనుటను గూర్చి. | .. | 204 |
| 5. | ప్రకటన. | .. | 255 |
| 6. | సభాసమక్షములో వుంచిన పత్రములు | .. | 255 |


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునుందు ముద్రించబడినది.
1991.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | శ్రీ ఏ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి |
| | : | శ్రీ డి. నరసయ్య |
| | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ డి. చినమల్లయ్య |
| కార్యదర్శి | : | శ్రీ ఏ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : | శ్రీ ఏ. పద్మనాభన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | : | శ్రీ టి.వి. రామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : | శ్రీ ఏ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : | శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ బి. శ్రీనివాసులు |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఏ. వెంకటరావు |
| | : | శ్రీ ఎస్. స్టైలాస్ |
| | : | శ్రీ వై. వెంకటేశ్వరరావు |
| చీఫ్ రిపోర్టరు | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(ఐదవ సమావేశము : ఇరవయ్యవరోజు)

---

గురువారము, 19 సెప్టెంబరు, 1991.

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### సహకార సంఘాలలో బూటకపు సభ్యత్వము

151–

*5438–సర్వశ్రీ జి. వెంకటరెడ్డి (దుగ్గిరాల), సిహెచ్. గోవర్ధనరెడ్డి (బాపట్ల), కె. పి. కొండారెడ్డి (మార్కాపూర్):– సహకారశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని అనేక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో ప్రస్తుతం వున్న సభ్యత్వము బూటకమైనట్టిదను విషయం ప్రభుత్వానికి విదితమేనా;

(ఆ) అయినచో, సంఘాల యాజమాన్యానికి ఎన్నికలు నిర్వహించకముందే, సంఘాలలోని సభ్యత్వపు సాధారణ పరిశీలన జరపడానికి ప్రభుత్వం తీసికొన్న చర్యలేవి?

సహకారశాఖామంత్రి (శ్రీ వి. రాంభూపాల్ చౌదరి):– (అ) అవునండీ.

(ఆ) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలన్నిటి సభ్యత్వం విషయంలో పరిశీలనను ముమ్మరంగా చేపట్టి, అట్టి బోగస్, అర్హత లేని సభ్యులను గుర్తించి, వాటి తొలగింపు నిమిత్తం చర్య తీసుకోవాలని సహకార కమీషనరు, సహకార సంఘాల రిజిస్ట్రారు అధికార్లకు సవివరమైన ఆదేశాలను జారీచేశారు. అయితే, అట్టి గుర్తింపు కోసం విస్తృతమైన మార్గదర్శక సూత్రాలను వారికి తెలియజేయాలి.

పరపతి సంఘాలకు ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా, పాథమిక వ్యవసాయ సహకార సంఘాల సభ్యత్వపు ముమ్మర పరిశీలనను శీఘ్రతరం చేసి; ఆ ప్రక్రియను పూర్తిచేయాలని, బోగస్ సభ్యత్వం గల వారిని గుర్తించి, వారిని తొలగించి వేయటానికి ఇచ్చిన మార్గదర్శక సూత్రాల మేరకు, బోగస్ సభ్యుల ఏరివేత కాలంలో గుర్తించినట్టి అనర్హులైన సభ్యులను తొలగించాలని కూడా సహకార కమీషనరు, సహకారసంఘాల రిజిస్ట్రారు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలను జారీచేశారు. రాష్ట్రంలోని జిల్లా సహకార సంఘాల అధికారుల నుండి నెలసరి నివేదికలను పొందడమవుతున్నది. ఈ నివేదికలపై సమీక్షించడమయింది.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో సభ్యత్వ జాబితాలను పరిశీలించిన మీదట, 95,071 మంది సభ్యులను అర్హతలేని సభ్యులుగా కనుగొనడం జరిగింది. వీరిలో 1990 జూన్

---

*An asterisk before the name indicates confirmation by the Member.



J. No. 215-1

వరకు 91,146 మంది సభ్యులను తొలగించడమైంది అర్హతలేని 3,925 మంది సభ్యులను తొలగించవలసి వుంది. ఈ విధంగా బోగస్/అర్హత లేని సభ్యులు ఉన్నారని కనుగొన్నపుడెల్లా వారిని తొలగించడానికి అన్ని చర్యలను తీసుకోవడమవుతున్నది.

శ్రీ జి వెంకటరెడ్డి.- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ బోగస్ మెంబర్‌షిప్ విషయంలో 1983 సంవత్సరం తరువాత తెలుగుదేశం ప్రభుత్వం మీకు అధికారం యిచ్చినప్పుడు సంఖ్య ఎంత? తరువాత యీ కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత ఉన్న సంఖ్య ఎంత?

Shri V. Rambhupal Chaudhary:- Sir, I request the Hon'ble Member to put the question again.

శ్రీ కె పి కొండారెడ్డి:- అధ్యక్షా, కొన్ని మండలాలు ఏరియాలకు పాప్యులేషన్ బేసిస్‌మీద యీ సొసైటీలను ఏర్పాటు చేస్తున్నారు. అదే విధంగా అన్ని మండలాలకు సంబంధించి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తున్నదా? లేదా? తరువాత యీ చట్టం చాలా లోపభూయిష్టంగా ఉన్నమాట వాస్తవమేనా? ఈ సహకార సంఘాలలో యీ చట్టము అమలుపరిచేందుకు ఏ ఉద్దేశ్యంతో యీ సంఘాలను స్థాపించింది? ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం యీ సంఘాలద్వారా ఏఏ పనులు చేయించడానికి ఆలోచన చేస్తున్నది? ఈ సొసైటీలను రీఆర్గనైజేషన్ చేయడానికి ఏమైనా ఆలోచన ఉందా?

శ్రీ వి రామభూపాల్‌చౌదరి:- స్పీకర్ సర్, యీ సొసైటీల రీఆర్గనైజేషన్ అనేది యీ సొసైటీల వయబిలిటీని బట్టి ఉంది ఇప్పుడు ఉన్న పద్ధతి ప్రకారం, రూల్సు ప్రకారం ఆ సొసైటీ వారు వారి స్టాఫ్‌కు సంబంధించిన జీతభత్యాలు యిచ్చుకోవాలి అటువంటి పరిస్థితులలోనే ఆయా ప్రాంతాలలోని సొసైటీలను ఫారమ్ చేయడం జరుగుతోంది ఎక్కువ ప్రాంతం కవరు అయితే ఏమైనా సొసైటీల రన్నింగుకు ఇన్‌కన్వీనియన్స్ ఉంటే వాటిని బైఫరకేషన్ చేయడం జరుగుతోంది In the general body meeting of the society, 2/3rd Members must be present. 2/3 మెంబర్సు జనరల్‌బాడీ నుంచి ఆ సొసైటీని బైఫర్‌కేట్ చేయాలని రిజల్యూషన్ పాస్ చేస్తేనే బైఫర్‌కేట్ చేయడం జరుగుతోంది.

శ్రీ ఎ మాధవరెడ్డి (భోన్గిర్) - అధ్యక్షా, 91,146 మంది సభ్యులను బోగస్ మెంబర్‌షిప్ క్రింద నిర్ణయింపబడిన తరువాత వారిని సొసైటీలనుంచి రిమూవ్ చేసినట్లు మంత్రిగారి సమాధానంలో చెప్పారు వీరందరిని కూడా ఎలాంటి నోటీసులు లేకుండా రిమూవ్ చేసినది వాస్తవమా? అట్లాగ రిమూవ్ చేసిన తరువాత ఒక లక్షమంది సభ్యులను బోగస్ మెంబర్‌షిప్ వచ్చే ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని చేసిన మాట వాస్తవమా అట్లాగ ఎంతమంది సభ్యులను చేర్పించారు?

శ్రీ వి రాంభూపాల్ చౌదరి:- స్పీకర్ సర్, ఎన్‌ఎలిజిబిలిటీ గల మెంబర్సును అయిడెంటిఫై చేయడానికి గాను కమీషనర్ ఒక మెమోరాండాను అన్ని సొసైటీలకు పంపించడం జరిగింది ఇప్పుడు ఉన్న బైలాస్ ప్రకారంగా, గైడ్‌లైన్స్ ప్రకారంగా చేయడం జరిగింది సొసైటీలలో చేరడానికి సభ్యుడు సొసైటీ ఏరియా ఆపరేషన్‌లో రెసిడెంటు అయి ఉండాలి, అట్లాగ రెసిడెంటు కాని పక్షంలో లాండెండ్ ప్రాపరిటీ అయినా ఉండాలని ఇంతేకాకుండా Every member is eligible, as an agricultural labour - agricultural allied activities ........ ఇవన్నీ కూడా క్లియర్‌గా సొసైటీలకు సంబంధించిన బోర్డులమీద డిస్‌ప్లే చేసిన తరువాతనే

రిజిస్ట్రారుగారు యీ విషయంలో ఉన్న గైడ్‌లైన్సు చూసుకొని చేయడం జరుగుతుంది. ఆ విధంగా డిస్ట్రిక్టు కోఆపరేటివ్ ఆఫీసర్లకు సర్క్యులర్ యిష్యూచేయడం జరిగింది. ఇప్పుడు మాధవరావుగారు అన్నట్లు అన్‌ఎలిజిబుల్ సభ్యులు చేర్చుకొన్నవారి సంఖ్య కావాలన్నారు. అన్ని స్టెప్స్ తీసుకొన్న తరువాత అన్‌ఎలిజిబుల్ సభ్యులను తీసివేయడం జరిగిందని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– ఇప్పుడు యీ సొసైటీలలో అర్హులైన వారిని సభ్యులుగా తీసుకుంటారా? ఎందుకంటే అనర్హులైన వారిని సభ్యులుగా తీసుకోవడం జరుగుతోంది. తరువాత వెంటవెంటనే ఎన్నికలు జరిపిస్తారా? ఏ దశలో ఎన్నికలు జరిపిస్తారు?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– అర్హులైన సభ్యులను చేర్చుకోవడానికి ప్రయత్నం జరుగుతోంది. దీనిమీద హైకోర్టులో వివాదము ఉంది. వచ్చేనెల దీనిమీద హియరింగు ఉంది. దీని మీద ఫైనల్ జడ్జిమెంటు వచ్చిన తరువాత గవర్నమెంటు డెసిషన్ తీసుకుంటుందని మనవిచేస్తున్నాను. If there any specific instances, we will take action and restore the membership.

(Interruptions)

Sir, he is interested to put the question but he does not like to have the answer.

శ్రీ ఎమ్. రత్నబోస్ (గన్నవరం):– ఈ సహకార సంఘాలను సింగిల్ విండోలో చేర్చిన తరువాత రాష్ట్రములోని అన్ని సొసైటీలలో కూడా బోగస్ సభ్యులను చేర్పించి సహకార వ్యవస్థను ఒక రకంగా అస్తవ్యస్తం చేశారు. అస్తవ్యస్తమైన ఈ బోగస్ మెంబర్‌షిప్‌ను రద్దు చేసి తిరిగి సమగ్రంగా చట్టాన్ని కొత్తగా రూపొందిస్తారా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:– అసలు కోపరేటివ్ అంటేనే membership is open to all. మరి ఎగ్జిస్టింగ్‌గా ఉన్న చట్ట పరిధి ప్రకారం, మనకు చట్టములో ఉన్న గైడ్‌లైన్స్ ప్రకారం మెంబర్స్ అనేది not only, agriculturists and artisans, agriculture labour, even agricultural allied activities తో ఇన్‌వాల్వ్ అయిన ప్రతివారు మెంబర్స్ కావడానికి చట్టప్రకారం అవకాశం ఉంది కాబట్టి మనము మెంబర్స్‌ని రిస్ట్రిక్ట్ చేయడం అనేది జరగదు.

శ్రీ ఎమ్. రత్నబోస్:– సహకార వ్యవస్థను సమగ్రంగా ఆలోచించి బోగస్ మెంబర్‌షిప్‌ను రద్దు చేసే రకంగా కొత్త చట్టాన్ని ప్రపోజ్ చేస్తారా అని అడుగుతున్నాను. సహకార చట్టాని మార్చి ఈ బోగస్ మెంబర్‌షిప్‌ని రద్దు చేసి కొత్తగా చట్టాన్ని రూపొందిస్తారా?

(సమాధానం లేదు)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకరేకల్):– మంత్రిగారు 95 వేల మంది అనర్హులు ఈ సొసైటీలలో ఉన్నారని చెపుతున్నారు. ఈ 95 వేల మంది ఆ ఏరియాలో భూమి కాని, ఇల్లు కాని

లేని వారేనా? లేకపోతే మ్మైనర్సా? లేకపోతే దివాళా తీసినవారని ధృవపరుస్తున్నారా? (2) వారు ఏవయితే గైడ్‌లైన్స్ ఇచ్చారో ఆ కాపీని సభకు సమర్పిస్తారా? ఇదే కాకపోతే తిరిగి వారిని చేర్చుకోవానికి ప్రయత్నిస్తారా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- ఇన్‌ఎలిజిబుల్ మెంబర్స్ అంటే క్లియర్‌కట్‌గా ఆ సొసైటీ ఏరియా ఆఫ్ ఆపరేషన్‌లో రెసిడెంట్ కానటువంటివారు, రెసిడెంట్ కాకున్నా లాండెడ్ ప్రాపర్టీ లేనటువంటి వారు ఇన్‌ఎలిజిబుల్ మెంబర్స్ అవుతారు. సపోజింగ్ - ఆ సొసైటీ ఆపరేషన్‌లో ఉన్నటువంటి మెంబర్ రెసిడెంట్ కాకున్నా ప్రాపర్టీ ఉంటే హి ఈజ్ ఎలిజిబుల్. అదే విధంగా రెసిడెంట్ కాకుండా, ప్రాపర్టీ లేకుంటే ఇన్‌ఎలిజిబుల్ అవుతారు. అది ఒక క్రయిటీరియా.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:- మీరు చెప్పిన 95 వేల మంది ఆ ఏరియా ఆఫ్ ఆపరేషన్‌లో ఐదర్ ప్రాపర్టీ ఆర్ హవుస్ - ఏదీ లేని వారని ధృవపరుస్తున్నారా? (2) మ్మైనర్ లేక దివాళా తీసిన వారని మీరు చెప్పారు. ఈ 4 సూత్రాలు వర్తించిన వారా? లేక ఇతర విధాలుగా వారిని తొలగించారా? తొలగిస్తే తిరిగి వారిని చేరుస్తారా?

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి:- ఈ సర్క్యులర్ మెమోలో కమిషనర్ ఇచ్చినటువంటి నిబంధనల ప్రకారం తొలగించడం జరిగింది. నిబంధనలకు అనుగుణంగా లేకుండా వారిని తొలగిస్తే - the guidelines are already displayed in all the co-operative societies Sir. Then, where is the question of circular?

శ్రీ పి. నరసింహారెడ్డి (జహీరాబాద్):- బోగస్ మెంబర్‌షిప్ ఎలిమినేట్ చేశామని మంత్రిగారు చెప్పారు. గత ఎలక్షన్స్ డిక్లేర్ అయిన తరువాత మెదక్ జిల్లాలో బోగస్ మెంబర్‌షిప్ ఎలిమినేట్ చేయక ముందు మళ్లీ ఎలక్షన్స్ కలక్టర్‌గారు డిక్లేర్ చేసి డేట్ ఎనౌన్స్ చేశారు. కనుక మెదక్ జిల్లాలో ఇంతవరకు ఎన్ని బోగస్ మెంబర్‌షిప్ ఎలిమినేట్ అయ్యాయి? కాకపోతే ఇప్పుడు చర్య తీసుకుంటారా?

Sri V. Rambhupal Chowdary:- In Medak district, number of Members: 2,95,000 and verified 2,95,000 and according to our records there were no bogus Members.

శ్రీ ఎస్. చంద్రబాబునాయుడు (కుప్పం):- మంత్రిగారు చెపుతూ 91 వేల మందిని ఇన్‌ఎలిజిబుల్ మెంబర్స్‌గా తీసేసామని చెప్పారు. కాని ఇది నోటిఫికేషన్ అయిన తరువాత మీరు తీసేసిన మాట వాస్తవమేనా? నోటిఫికేషన్ ఇచ్చారు, ఇచ్చిన తరువాత తీసేసారు. ఎలక్షన్స్‌కి రెండు సార్లు నోటిఫికేషన్ ఇచ్చారు. కోర్టు కూడా ఎలక్షన్స్‌ని ఎబెయన్స్‌లో పెట్టారు తప్ప ఎలక్షన్స్ రద్దు చేయలేదు. మీరు క్లియర్‌గా మీ ఎఫిడవిట్‌లో కూడా చెప్పడం జరిగింది. ఆ విధంగా నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత తీసేసిన మాట వాస్తవమేనా? రెండవది, ముఖ్యమంత్రిగారు కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఏలకు మాత్రం లెటర్స్ వ్రాస్తూ మీరంతా బోగస్ మెంబర్స్ అందరిని తీసేయండి. అదే విధంగా మీకు ఏమైనా ప్రాబ్లమ్స్ వస్తే కలక్టర్స్‌ని కాంటాక్టు చేయ్యండి. కలక్టర్స్‌కి నేను ఇనస్ట్రక్షన్స్ ఇచ్చాను అన్న మాట వాస్తవమేనా? ఈ పేరుతో మీరు మొత్తం బోగస్ మెంబర్స్ పేరుతో ఎలిజిబుల్ మెంబర్స్‌ని తీసివేయడం జరిగింది. ఇది వాస్తవం అవునా, కాదా? The entire

process has taken place - even elemination of bogus Membership and the process కూడా 1987లో తెలుగుదేశం ప్రభుత్వములో ఇనీషియేట్ చేశారు. It is a continuous process from 1987. Elemination of bogus Membership is a continuous process.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- నోటిఫికేషన్ ఇష్యూ, వోటర్స్ లిస్టులు మీరు బోర్డు మీద పెట్టారు. నోటీసు ఇచ్చి వోటర్స్ లిస్టు బోర్డు మీద పెట్టాక ఇప్పుడు ఆ లిస్టులలో మీరు తీసేస్తున్నారు. After notification - the election process is on and how can you notify a Member, removing his name from the list of voters, i.e., after notification. (2) ముఖ్యమంత్రిగారి దృష్టికి మేము తెలుగుదేశం పార్టీ పరంగా ఆయనకు రిప్రజెంట్ చేశాము. కొన్ని సొసైటీలలో రుణాల డిమాండు కలక్షన్‌కి పంపి వారి మెంబర్‌షిప్ తీసేసారు. Is this Government has taken a decision that artisans are not eligible to be Members of Co-operative Societies? If so, why are the artisans removed from the voters' list?

Sri V. Rambhupal Chowdhary:- Sir, artisans are definitely Members of the co-operative societies. If any such incidents are brought to the notice of the Government, we will rectify it. గౌరవసభ్యులు ఎలక్షన్ నోటిఫికేషన్ అన్నారు. తమరికి తెలుసు. ట్వైస్ కూడా ఎలక్షన్ నోటిఫికేషన్ షెడ్యూలు ఇవ్వడం జరిగింది. మరి కోర్టులో ఉన్నటువంటి లిటిగేషన్స్ అయితేనేమి somehow or the other, we could not conduct elections. Bogus membership elimination is a continuous process. మరి ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత కోర్టు ఆదేశాల ప్రకారం ఎలక్షన్ ఎప్పుడయితే మనం కండక్టు చేసుకోలేకపోయామో, తరువాత ఈ బోగస్ మెంబర్‌షిప్ ఎలిమినేషన్ అనేది It is going on even to-day also. The process is going on. ఇంకా కొన్ని జిల్లాలలో ఇన్‌టెన్సివ్ వెరిఫికేషన్ జరుగుతూంది.

## క్రీడామండలిచే టెండర్లు లేకుండా ఫుట్‌బాల్ ఒలింపిక్స్ పనుల నిర్వహణ

152-

*5272-శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఫుట్‌బాల్-ఒలింపిక్స్ సందర్భంగా మూడు కోట్ల రూపాయల విలువగల క్రీడా మండలి పనులను క్రీడామండలి, విద్యుచ్ఛక్తి మండలికి చెందిన అత్యున్నత అధికారులు టెండర్లు పిలువకుండా నిర్వహించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానికి బాధ్యులెవరు; ఇందుకు సంబంధించి ప్రభుత్వం తీసికొనదలచిన చర్యఏమి?

క్రీడలు, యువజన సర్వీసుల శాఖమంత్రి (శ్రీ కె. లక్ష్మీనారాయణ):- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):– ఈ ఫుట్‌బాల్ ఒలంపిక్స్ విషయములో టెండర్స్ లేదనేది అంటున్నారు. నిజముగా ఎలక్ట్రిసిటీ పని చేయాలంటే ఆర్. అండ్ బి. వారి చేతే చేయించాలి. అయితే ఆర్. అండ్ బి. వారిచేతే చేయించారా, ఎవరి చేత చేయించారో, ఆ విషయం చెప్పాలి. (2) అసలు ఇది నామినేషన్ మీద ఇచ్చారా, టెండర్స్ మీద ఇచ్చారా? టెండర్స్ ఇస్తే ఎంత ఎక్సెస్‌తో ఇచ్చారో ఆ వివరాలు తెలపాలి. ఈ టెండర్స్‌లో ఎవరెవరు పాల్గొన్నారు, ఏ ఏజెన్సీస్ – ఆ విషయాలు కూడా చెప్పాలి. అదే రకంగా దీనికి ఒలంపిక్స్ గేమ్స్ విషయములో మరి ఖర్చు క్రింద గ్రాంట్స్ సెంట్రల్ గవర్నమెంట్ తరుపున ఎంత ఇచ్చారు? మరి ఫ్లడ్‌లైట్స్‌కి ఎంత ఖర్చు పెట్టారు? పూర్తి వివరాలు తెలపాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

Sri K. Lakshminarayana:- Sir, it is a prestigeous event. ఇది మన ఆంధ్రప్రదేశ్‌లో నడపడమే మన ఆంధ్రప్రదేశ్‌కి ఒక స్పోర్ట్స్‌మెన్ యొక్క వన్నె తెచ్చిందని
3.50 మీ ద్వారా గౌరవసభ్యులకు చెపుతున్నాను. ఆర్. అండ్ బి. ద్వారా చేయించారా అని అడిగారు, ఇందులో అన్ని డిపార్ట్‌మెంట్స్ ఇన్‌వాల్వ్ అయివున్నాయి. ఆర్ అండ్ బి., ఏ.పి.ఎస్.ఇ.బి., అలాగే ప్రభుత్వపరంగా అన్ని డిపార్ట్‌మెంట్స్ ఇందులో ఇన్‌వాల్వ్ అయివున్నాయి. హెచ్.ఎం.టి., బజాజ్ ఇండియా, ఫిలిప్స్ కంపెనీవంటి రెప్యూటెడ్ కంపెనీలు ఫ్లడ్‌లైట్స్ ఏర్పాటుకు ఆఫర్స్ ఇవ్వడం జరిగింది, అందులో లోయస్ట్ కొటేషన్‌ను ఆఫర్ చేయడం జరిగింది. ఇక సెంట్రల్ గవర్నమెంట్ ఏమైనా ఇచ్చారా అని అడిగారు, దీనిలో షేర్ తీసుకొమ్మని సెంట్రల్ గవర్నమెంట్‌కు వ్రాయడం జరిగింది, అక్కడినుంచి ఇంకా సమాధానం రాలేదు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– ఫ్లడ్ లైట్స్‌కు ఎంత ఖర్చుపెట్టారో తెలియాలికదా?

మిస్టర్ స్పీకర్:– సెంట్రల్ గవర్నమెంట్‌కు వ్రాశారు, వారు తప్పకుండా ఖర్చు పెడతారు.

## సిమెంటు కర్మాగారములకు బొగ్గు కేటాయింపు

153–

*5330–సర్వశ్రీ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్), కె. సుబ్బారెడ్డి (కోయిలకుంట్ల), ఎస్. రఘురామ్ (జగ్గయ్యపేట), సిహెచ్. విద్యాసాగరరావు, పి. అశోకగజపతిరాజు (విజయనగరం), వై. రామకృష్ణుడు (తుని), కె. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):– ముఖ్యమంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) 1991లో రాష్ట్రంలోని సిమెంటు కర్మాగారములకు కేటాయించిన బొగ్గు పరిమాణమెంత; ఎంత విడుదల చేశారు;

(ఆ) 1991లో కోల్ ఇండియా మరియు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారు రాష్ట్రంలోని వివిధ తాప విద్యుత్ కేంద్రాలకు ఎంత పరిమాణంలో బొగ్గును కేటాయించారు;

(ఇ) రాష్ట్రంలో తాప విద్యుత్ కేంద్రాలకై వుద్దేశింపబడిన బొగ్గును ఏమైనా సిమెంటు కర్మాగారములకు మళ్లించినారా;

(ఈ) అయినచో, అందుకుగల కారణము లెవి?

ముఖ్యమంత్రి తరఫున, కోర్టులు, న్యాయశాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- (అ) ఆంధ్రప్రదేశ్ సిమెంటు యూనిట్లకు కేంద్రప్రభుత్వపు స్టాండింగు లింకేజి కమిటీ కేటాయించిన బొగ్గు పరిమాణం, 1990-91, 1991-92 సంవత్సరాలలో (ఆగష్టు వరకు) ఎస్.సి.సి.ఎల్ చేసిన వాస్తవ సరఫరా వివరాలు ఈ క్రింద వివరించడమయింది:

| సంవత్సరం | లింకేజి | సరఫరా |
|---|---|---|
| | (లక్షల టన్నులలో) | |
| 1990-91 | 15.30 | 10.05 |
| 1991-92 (ఆగష్టు వరకు) | 5.42 | 3.81 |

(ఆ) లింకేజి కమిటీ, ఎస్.సి.సి.ఎల్. బొగ్గు క్షేత్రాలనుండి, కోల్ ఇండియా లిమిటెడు నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్‌సంస్థకు చెందిన థర్మల్ విద్యుత్ కేంద్రాలకు కేటాయించిన బొగ్గు పరిమాణాలు, 1990-91, 1991-92 సంవత్సరాలలో ఆగష్టు వరకు బొగ్గు వాస్తవ సరఫరా వివరాలు ఈ క్రింద వివరించడమయింది.

| | 1990-91 | | 1991-92 (ఆగష్టు వరకు) | |
|---|---|---|---|---|
| | (లక్షల టన్నులలో) | | | |
| విద్యుత్ కేంద్రాలు | లింకేజి | సరఫరా | లింకేజి | సరఫరా |
| 1. కొత్తగూడెం | 31.95 | 26.31 | 13.35 | 11.81 |
| 2. విజయవాడ (ఎస్.సి.సి.ఎల్.నుండి) | 20.40 | 23.24 | 13.51 | 12.53 |
| (కోల్ ఇండియా లిమిటెడు నుండి) | 14.70 | 10.98 | 5.60 | 5.38 |
| 3. రామగుండం 'బి' | 3.90 | 2.54 | 1.52 | 0.60 |
| 4. నెల్లూరు | 1.80 | 0.48 | 0.74 | 0.56 |
| మొత్తం. | 72.75 | 63.55 | 34.72 | 30.88 |

(ఇ) లేదండి.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో వాస్తవాలు లేవు. మొన్ననే 304 రూల్ క్రింద సింగరేణి కాలరీస్‌కు సంబంధించి ఇచ్చిన నోటీసుకు సమాధానం

చెప్పారు. అందులో 1988-89, 1989-90, 1990-91 సంవత్సరాలకు సంబంధించి కోర్ సెక్టార్, నాన్‌కోర్ సెక్టార్‌కు సంబంధించిన డిటెయిల్స్ ఇచ్చారు. అందులో పవర్‌కోసం 1990-91లో ఎలాట్ చేసింది 124.14 లక్షల టన్నులు అని వివరాలు ఇచ్చారు. కాని ఇప్పుడు ఇచ్చిన సమాధానంలో 72.75 లక్షల టన్నులు అని ఇచ్చారు. ఈ రెండూ వ్రాత పూర్వకంగా ఇచ్చిన స్టేట్‌మెంట్స్. అదేవిధంగా 1989-89లో 128.37 లక్షల టన్నులు, 1989-90లో 130.49 లక్షల టన్నులు పవర్‌కు ఎలాట్ చేశారు. కాని 1990-91 వచ్చేసరికి 6 లక్షల టన్నులు తగ్గిపోయింది, అంటే 124.14 లక్షల టన్నులు మాత్రమే ఎలాట్ చేశారు. అదేమాదిరిగా సిమెంట్ ఇండస్ట్రీకి 1988-89లో 19.25 లక్షల టన్నులు వుంటే, 1989-90లో 14.76 లక్షల టన్నులు వుంది. 1990-91లో 4 లక్షల 70 వేలు పెంచారు, అంటే 18.6 లక్షల టన్నులు ఇచ్చారు. ప్రశ్నలోని 'సి' విభాగాన్ని చూడండి, "రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఉద్దేశించిన బొగ్గుతో ఏమైనా సిమెంటు ఫ్యాక్టరీలకు మళ్ళించారా" అని అడిగితే "లేదండి" అని సమాధానమిచ్చారు. దీనినిబట్టి చూస్తే మీరు ఇచ్చిన ప్రకటనలోనే పరస్పర విరుద్ధమైన అంశాలు ఉన్నాయి, ఏది వాస్తవమో క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, There is neither discrepancy nor deception in my answer. Probably, there is something wrong in understanding. What is the mode of supply of coal - అనే లెక్క తీసు కొన్నప్పుడు గౌరవసభ్యులందరికీ బాగా తెలుసు, Power houses and cement industries come under one sector and the rest come under other sector. కోర్‌సెక్టార్, నాన్‌కోర్ సెక్టార్ వున్న సంగతి తెలుసు. There are two types. కోర్‌సెక్టార్‌కు సప్లయి విషయంలో Linkages to the core sector are given by the Standing Linkage Committee which is constituted by the Government of India. మనయొక్క ప్రమేయం ఏమీలేదు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కానిస్టిట్యూట్ చేస్తుందన్న విషయం కూడా వారికి తెలుసు ఈ కమిటీ - Every fortnight, every quarter under the Chairmanship of Additional Secretary, Department of Coal, Government of India వారి అధ్వర్యంలో మీట్ అవుతుంది - and it decides and finalises - ఎవరికి ఎంత ఇవ్వాలన్నది అక్కడ వున్న ప్రొడక్షన్‌నుబట్టి నిర్ణయించడం జరుగుతుంది. తద్వారా సరఫరాచేసే బొగ్గును కూడా - It is again monitored by the Secretary, Co-ordination, Government of India. There is no necessity to suppress anything. ఇందులో ఎవరూ చేసేది ఏమీలేదు. మేము ఇచ్చిన వివరణలు సెంట్‌పర్సెంట్ కరక్టుగా ఉన్నాయి. I once again say there is neither deception nor discrepancy.

శ్రీ కె. విద్యాధరరావు:- జవాబుచెప్పకుండా ఉపన్యాసం చెపితే సరిపోతుందా?

మిస్టర్ స్పీకర్:- ఆకాశం క్రింద పడడంలేదు, కాస్త మెల్లగా అడగండి, చెపుతారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు సిమెంట్ ఫ్యాక్టరీలకు ఎట్ ది కాస్ట్ ఆఫ పవర్ ఇండస్ట్రీ కోల్ ఎలాట్‌చేసిన మాట వాస్తవంకాదా అని నేను మంత్రిగారిని క్లియర్‌గా అడిగాను. మొన్న 304 నోటీసుకు ఇచ్చిన సమాధానానికి, ఇప్పుడు ఇచ్చిన సమాధానానికి తేడా వుంది. పవర్,

సిమెంట్, రైల్వేస్, పౌవర్ వాటర్ ప్లాంట్స్ – ఇలా కోర్ సెక్టార్, నాన్‌కోర్ సెక్టార్‌కు సంబంధించిన గ్రాండ్ టోటల్ చెప్పారు· వారు మిస్‌లీడ్ చేస్తున్నారు, వాస్తవం చెప్పండి·

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి.– నేను చెప్పిందే వాస్తవం·

మిస్టర్ స్పీకర్:– ఆన్సర్‌తో డిస్‌క్రిపెన్సీ వచ్చిందంటున్నారు, కాని మెల్లగా అడగండి

Sri D.K. Samarasimha Reddy:- For the convenience of Hon'ble Members, I have got the entire figures as to what was allocated and what was supplied right from 1983.ఆగష్టు దాకా వున్న వివరాలు అన్నీ వున్నాయి· ఇది, మొన్న ఏమి చెప్పాను – దానికి అనుగుణంగానే వున్నది· వేరే ఏది కాదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

Sri K. Vidyadhara Rao:- We will send the answers to you. You see the answer ...

Mr. Speaker:- You have put the question .....

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:– గౌరవసభ్యులు సప్లిమెంటరీ వేశారు· వేసినప్పుడు నేను చెప్పిన జవాబును సావధానంగా వినాలి· జవాబు దొరుకుతుంది· వారు ఉపనాయకునితో మాట్లాడుతూ ఎలా వింటారు? ఎలా? Deception is somewhere else and not with me. ఇప్పుడు పవర్ హౌసెస్‌కు, సిమెంటు యూనిట్స్‌కు 1983–84లో 92·46 లింకేజీ ద్వారా వుంటే వాళ్ వాక్ సప్లయిడ్ ఓన్లీ 64·66 సిమెంటు యూనిట్స్‌కు 27·62 వుంటే, 18·20 సప్లయి జరిగింది· అంటే· Should I level an allegation adopting the standards adopted by the Hon'ble Member that at that time there was some diversion? I am not prepared to make any such irresponsible allegation. 1984 – 85 లో 104·97 లింకేజీ వుంటే, 74·32 ఓన్లీ వాక్ సప్లయిడ్· సిమెంటు యూనిట్స్‌కు 28·34 వుంటే, 14·78 వాక్ సప్లయిడ్· In 1985-86 the linkage was 123.45 and the supply was 98.91. For the cement units the linkage was 28.7? and the supply was 18.89. In 1986-87. the linkage was 135.75 and the supply was 104.53. In 1987-88 the linkage was 145.82 and the supply was 115.63. For the cement units, the linkage was 33.72 and the supply was 17.48. Here again there was a change because the production has gone down during that year. In 1988-89, the linkage was 148 41 and the supply was 128.37. For the cement units it was 33.12 and the supply was 19.28. In 1989-90, the linkage was 146.46 and the supply was 130.49. For the cement units the linkage was 32.46 and the supply was 14.76. In 1990-91 the linkage was 157.68 and the supply was 124.14. The cement units the allocation was 27.45 and the supply was 18.06. In 1991-92 (upto August) the linkage was 70.84

and the supply was 53.22 whereas for the cement units the linkage was 11.51 and the supply was 7.70. It varies according to the allocation and the supply depending upon the production. It is monitored before brought to the House. What is the deception here?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఫిగర్స్ జగ్లరి చేస్తూ కూడా మొత్తం మార్చుతున్నారు. కోల్ లింకేజి గురించి, సరఫరా గురించి మాట్లాడుతున్నారు. మీరు యిచ్చిన సమాధానంలోనే 1990-91కి 72.75 ఇచ్చారు, కాని, సరఫరా 63 55 ఇచ్చారు అది మాకు కూడా అర్థం అయింది ఓవర్‌ఆల్ పిరియడ్‌కు ఇచ్చారు. మా క్వశ్చన్ ఒకసారి చదవండి? 1991లో రాష్ట్రంలో గల సిమెంటు ఫ్యాక్టరీలకు బొగ్గును ఎంత పరిమాణంలో కేటాయించి, విడుదల చేశారు? (బి) 1991లో రాష్ట్రంలో వివిధ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు కోర్ ఇండియా, ఎస్‌సిసిఎల్. ఎంత పరిమానంలో బొగ్గును కేటాయించారు? (సి) రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఉద్దేశించిన బొగ్గులో ఏమైనా సిమెంటు ఫ్యాక్టరీలకు మళ్లించారా? క్లియర్‌గా ఉంది మంత్రిగారు చెప్పుతూ, ఇప్పుడు చెప్పిన ఫిగర్స్ 1988-89, 1989-90, 1990-91, మీరు ఆ ఫిగర్స్ ఇచ్చారు. పవర్ హౌసెస్‌కు ఇచ్చారు, సిమెంటు ఫ్యాక్టరీస్‌కు ఇచ్చారు; స్టీల్స్, ఎఫ్‌సిఐ, హెవీ మెషినరీ, కోర్ అండ్ నాన్‌కోర్ సెక్టార్‌లో ఇచ్చారు. 1988-89లో 128.37 లక్షల టన్నులు పవర్‌కు కేటాయించారు. సిమెంటుకు 19.25 లక్షల టన్నులు కేటాయించారు. 1989-90లో 130.4 లక్షల టన్నులు కేటాయించారు. 14.76 లక్షల టన్నులు సిమెంటుకు కేటాయించారు. 1990-91లో యీ ఆరోపణలు ఉన్నాయి; యిప్పుడు చెప్పినవి కాదు, చాలా రోజుల నుంచి చెప్పుతున్నాము. పవర్ జనరేషన్ పడిపోయి వున్నది కాబట్టి, మీరు పవర్‌కు యివ్వకుండా 124 పెట్టి, అదె సిమెంటుకు 18.6 పెట్టారు. 14-15 అంటె, 3.35 లక్షల టన్నులు ఎక్స్‌ట్రా యిచ్చి 6.5 లక్షల టన్నులు తగ్గించారు. దాని పర్యవసానంగా రాష్ట్రంలో మొత్తం విద్యుత్ ఉత్పత్తి పడిపోయింది. దీంటో, ఆ రోజుల్లో మేము చెప్పాము - ఎవరు అయితే సిమెంటు ఫ్యాక్టరీస్ వారు వున్నారో, వారు ప్రెషర్ తెచ్చి, డబ్బులు యిచ్చి కోల్ ఎలాట్‌చేసుకోవడం జరిగింది. ఇది వాస్తవం కాదాయని అడుగుతున్నాను - చెప్పాలని కోరుతున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- If you approach a problem with a prejudiced mind and a closed mind, you cannot get anything. Here it is exactly what has happened.

Sri N.T. Rama Rao (Hindupur):- I am sorry for the comment.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- బేసిక్‌గా నేను చెప్పాను. He has put a supplementary and I am on my legs. I would appeal through you to the Opposition Leader. All the basic matters, i.e. the supply of coal though linkage, core sector, non-core sector, what are the guidelines, who does it నేను చెప్పాను. One basic factor appears to have been lost sight of by the Hon'ble Member. We have nothing to do. The people who do it are the Government of India Additional Secretary and the

Secretary Co-ordination Committee.మొట్టమొదటనే బేసిక్‌గా చెప్పాను. దానితోపాటు 1990-91, 1991-92కు చెప్పారు. తమరు పరిశీలించండి? There is absolutely no ambiguity in it.

(ఇంటరప్షన్)

1990-92కు 157.65 లక్షల టన్నులు పవర్ హౌసెస్‌కు లింకేజి కింద ఇవ్వాలి అంటె, సప్లయి 124.14 లక్షల టన్నులు అని గౌరవసభ్యులతో మనవిచేశాను. Whereas for the cement units the allocation that was made by the Co-ordination Committee was 27.45 lakh tonnes and the supply was 18.05 lakh tonnes. In 1991-92 the linkage was 70.84 lakh tonnes and the supply was 53.22 lakh tonnes అని కూడా గౌరవ సభ్యులతో మనవిచేశాను

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- ఇప్పుడు వారు చాలా స్పష్టంగా సమాధానం చెప్పారు. ఇదే మినిష్టరుగారు అదే మూడు రోజుల క్రితం చెప్పారు. ఇది కరెక్టు అయితే అది తప్పు అయి వుండాలి. 304లో ఆన్సర్ ఇచ్చారు. మేము పంపిస్తున్నాము. 1990-91కి పవర్ సెక్టర్‌కు, 124.45 లక్షల టన్నులు సప్లయి చేస్తున్నామన్నారు అని యీ మంత్రిగారు సమాధానం చెప్పారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నో దయచేసి క్షమించండి. నేను తిరిగి మరొకసారి రిపీట్ చేస్తాను. 1990-91కి పవర్ హౌసెస్‌కి లింకేజి క్రింద ఇచ్చేది 157.65 లక్షల టన్నులు అంటే సప్లయి చేసింది 124.14 లక్షల టన్నులు అని చెబుతున్నాను ఏం డిఫరెన్సు ఉంది? నాకు అర్థం కావడం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు.- అధ్యక్షా, తమరు ఆన్సర్ చూడండి మాకు ఇచ్చిన కాగితాలలో ఏముందో చూడండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- 'ఆస్ట్రేలియా డిఫీటెడ్ ఇండియా' అన్నా 'ఇండియా వజ్ డిఫీటెడ్ బై ఆస్ట్రేలియా' అన్నా ఒకటే.

శ్రీ పి. నాగేశ్వరరావు:- తేడా వస్తే, కరెక్టు చేసి ఇస్తే ఫరవాలేదు.

మిస్టర్ స్పీకర్:- ఏమయినా ఉంటే కరెక్టు చేసి ఇస్తారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- కరెక్టు చేసి ఇవ్వలేదు. ఇందులో ఉంటె. 1990-91కి టోటల్ చేసిన తరువాత, అన్ని పవర్ సెక్టార్స్‌కు ఇచ్చింది 72.75 లక్షల టన్నుల లింకేజి అని అన్నారు. సప్లయి 63.55 లక్షల టన్నులు అని ఉంది. మొన్న 124 లక్షల టన్నులు సప్లయి చేసినట్లుగా ఉంది. ఏది కరెక్టు? ఆనాడు తప్పు చేస్తే, హౌస్‌ని తప్పుదోవ పట్టించినందుకు ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయాలి. మా వద్ద ఆన్సర్ పెట్టే ముందే ఫలానాది కరెక్టు చేసుకోవాలని చెప్పాలి. ఇదేం అన్యాయం? ఆన్సర్స్ ఇట్లా ఇచ్చిస్తారా?

(ఇంటరప్షన్స్)

బ్యాడ్ ఇంటెన్షన్‌తో సమరసింహారెడ్డిగారు అబ్జెక్టివ్స్ పెట్టి చెబుతున్నారు. ఎవరిది బ్యాడ్ ఇంటెన్షన్ చెప్పండి?

మిస్టర్ స్పీకర్:- పబ్లిక్ ఇంపార్టెంట్ ఇష్యూ తీసుకుంటే, మధ్యలో డిస్క్రిపెన్సీ ఉందని చెప్పి 'నో' అనీ 'ఎస్' అనీ కొట్లాడితే ఎట్లా? ఏదయినా ఉంటే రెక్టిఫై చేసుకోవచ్చు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈ రెండూ మీ వద్దకు పంపుతున్నాను. చూసి చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరే చూడండి ఏది నిజమో చెప్పండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇది తప్పయితే క్షమాపణ చెప్పాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏమిటిది అధ్యక్షా? అబద్ధాలు చెబుతున్నారు మంత్రిగారు. ఇదేం సమాధానం?

మిస్టర్ స్పీకర్:- నాగేశ్వరరావుగారు నెమ్మదిగా మాట్లాడుతున్నారు. మీకు ఇంత కోపం ఎందుకు?

శ్రీ కె. విద్యాధరరావు:- ఆ విధంగా మంత్రులు తప్పుడు సమాచారాలు చెబితే ఎట్లా? రెండు విరుద్ధమైన ప్రకటనలు వారు చేశారు.

మిస్టర్ స్పీకర్:- ఏదయినా డిస్క్రిపెన్సీ ఉంటే చెప్పండి. (మంత్రిగారితో)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అటువంటిదేమీ లేదు. అందుకే జాగ్రత్తగా సమాధానం వినాలని మనవిచేస్తున్నాను. Sir, exactly, there is no variation. That 304 was pertaining to Singareni Colleries. Whereas, in this, there have been similar supplies made from Coal Authority of India also and that they are forgetting.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఆ విధంగా అయితే క్వాంటిటీ ఇంక్రీజ్ కావాలి. కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ కలిపితే ఇంకా ఎక్కువ కావాలి. కాలేదు. చూడండి మీరే. క్లియర్‌గా ఉంది. మమ్మల్ని చెప్పమంటే చెబుతాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మీరే చదవండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి (నల్గొండ):- సర్, ఒక సజెషన్.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మమ్మల్ని చెప్పమంటే చెబుతాము.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- అధ్యక్షా, .....

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్. కూర్చోండి. నో సజెషన్.

శ్రీ పి· నాగేశ్వరరావు:- మంత్రిగారిని ఒకసారి చూడమనండి అభ్యంతరం లేదు· సింగరేణి కాలరీస్, కోల్ ఇండియా రెండూ కలిపితే ఇంకా ఎక్కువ కావాలి· కాలేదు· తగ్గింది·

మిస్టర్ స్పీకర్:- డిస్క్రిపెన్సీ ఏదయినా ఉంటే .....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ· మాధవరెడ్డి:- మంత్రిగారు విరుద్ధంగా చెప్పారు· క్షమాపణ చెప్పాలి·

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి· వినే ఓపిక కూడా లేకపోతే ఎట్లా? మీ అలవాటు మానుకోవాలి· మంత్రిగారూ, టోటల్ పెంచాలి· టోటల్ పెరగాలి అంటున్నారు· డిస్క్రిపెన్సీ ఉంటే సరిచెయ్యండి· ఇందులో తప్పేంలేదు· ఏమీ కాదు·

శ్రీ డె·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఫిగర్స్ గురించి ఏముంది? దాచిపెట్టే అవసరం లేదే? దీనిలో ఏమీ లేదు· Is it their intention? There is absolutely nothing. If there are some minor variations I did not have my 304.

(ఇంటరప్షన్స్)

You should have the patience to hear me. This is the answer I give. It is upto them to take any recourse as they like.

(శ్రీ పి· నాగేశ్వరరావు, శ్రీ ఎస్· చంద్రబాబునాయుడు, శ్రీ కె· విద్యాధరరావు, శ్రీ ఎ· మాధవరెడ్డి మొదల్గైన గౌరవ సభ్యులు అభ్యంతరం తెలుపసాగారు)

శ్రీ పి· నాగేశ్వరరావు:- డిస్క్రిపెన్సీ ఉంది· మాటలు అనే అవసరం లేదు· కరెక్టు చేసుకుని ఆన్సర్ తేవాలి కదా? తప్పుడు సమాచారం ఇస్తుంటే ఎట్లా? క్షమాపణ చెప్పవలసిన అవసరం వస్తుంది·

Sri D.K. Samarasimha Reddy:- I have given my answer. I have nothing more to add.

Sri P. Nageswara Rao:- What is this? This is also the answer given by him four days back in this House when we were discussing the issue of Singareni Colleries. I once again say that this is the answer given by him just four days back in this House.

Sri K. Vidyadhara Rao:- Is this the answer expected from the Hon'ble Minister?

Sri A. Madhava Reddy:- Sir, the Minister ...

Mr. Speaker:- When I have not asked you, why do you stand?

Sri A. Madhava Reddy:- No, .....

మిస్టర్ స్పీకర్:- ఒకేసారి అందరు లేచి 'నో' అనకుండా, కొంత సమయం ఇస్తే వారి నుంచి ఆన్సర్ రావచ్చు.

శ్రీ ఎ. మాధవరెడ్డి.- ఎందుకు అనకూడదు? తప్పుడు చెబితే విని, కూర్చోవాలా?

మిస్టర్ స్పీకర్:- నో ఇది పద్ధతి కాదు. వారు 'నా ఆన్సర్ ఇది' అంటున్నారు. మీరు తప్పు అంటున్నారు. తప్పు అనుకుంటే దానికి వేరే కోర్సు ఉంటుంది. నోటీస్ ఇవ్వవచ్చు. అంతా ఒకేసారి లేచి అడిగితే జరిగేదేముంటుంది? పీస్‌ఫుల్‌గా మాట్లాడితే ఏమయినా జరుగుతుంది. This is the minimum norm and decorum of the House.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము కూడా అంగీకరిస్తాము. అయితే డిస్క్రిపెన్సీ ఉంది. మొన్న ఒకటి చెప్పారు. ఇప్పుడు వేరుగా ఉంది. మంత్రిగారు పర్టిక్యులర్‌గా ఉన్నారు. ఇప్పుడు చెప్పేది కరెక్ట్ అంటున్నారు. అంటే మొన్న చెప్పింది సర్యైనది కాదా? అబద్ధం అంటారా?

మిస్టర్ స్పీకర్:- వాస్తవం కాకపోతే, దానికి వేరే కోర్సు ఉంది.

Sri P. Nageswara Rao:- Sir, what he said is "What I am saying now is correct." Does it mean that what he said the other day is not correct?

Sri D.K. Samarasimha Reddy:- Sir, 'What I am saying now is correct' అనేది రికార్డులో ఉందా? చూడండి. I said: 'This is the answer I have given and nothing more to add'. అన్నాను.

మిస్టర్ స్పీకర్:- వేరియేషన్ ఉంటే అదేం పెద్దది కాదు .....

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- పెద్దది ఎందుకు కాదు. పెద్ద విషయం ఇది. 124 లక్షల టన్నులకి 62 లక్షల టన్నులకి తేడా ఏమీ లేదా? ఇది చిన్న విషయమా? ఇంచుమించు డబుల్ ఉంది. ఇదంతా ఎక్కడికి పోయింది? సిమెంట్ ఫ్యాక్టరీలకు పోయింది.

మిస్టర్ స్పీకర్:- వేరియేషన్ ఉంటే రెక్టిఫై చేసుకోవచ్చు. పెద్ద పబ్లిక్ ఇంపార్టెన్సు లేదు కనుక ఇంత హ్యాస్లైట్ చేసే అవసరం లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇంపార్టెన్స్ ఉంది.

Mr. Speaker:- You know the alternative. You take recourse to that.

శ్రీ పి. నాగేశ్వరరావు:- నేను మీతో అంగీకరిస్తున్నాను. ఇది కరెక్ట్ అయితే దీని మీదే నిలబడాలి. రెండూ కరెక్ట్ అనలేం కదా? సరిచేసుకోమనండి. నేను చెప్పేదే కరెక్టు అని వారు అనుకుంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- మీరు వారు చెప్పింది కరెక్టు కాదు అంటున్నారు. ఆల్టర్నేటివ్ కోర్స్ ఏమిటో మీకు తెలుసు. నేను వివరించనవసరం లేదు.

శ్రీ పి. నాగేశ్వరావు:- నాకు తెలుసు.

మిస్టర్ స్పీకర్:- ఇంకా ఎందుకు దీనిని డ్రాగ్ చేయ్యడం? మీకు పవర్ ఉంది. కాగ్నిజెన్స్‌లోకి తీసుకోవచ్చు. అంతే కానీ ...

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము చెప్పేది తప్పయితే క్షమాపణ అడుగుతాము

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- దీనిలో ఎటువంటి డిస్క్రిపెన్సీ లేదు. అటువంటిది ఉంటే దాచ వలసిన అవసరం లేదు. ఒక్క విషయం చూడండి. 124.14 లక్షల టన్నుల అనేది నూటికి నూరు పాళ్లూ కరెక్టు. దీనిలో ఇంకొక విషయం మరచిపోతున్నారు. టోటల్ సప్లయిలో ఎ.పి.ఎస్.ఇ.బి.కి ఎంత, ఎన్.టి.పి.సి.కి ఎంత అన్నది మన దాంతో కూడా లింకేజి మెట్టూర్, పర్లీ, రాయచూర్‌కి ఎంత అన్నది ఉంది.

ఏ.పి.ఎస్.ఇ.బి.కి 1989-90లో తాము ఒక విషయం చూసుకోండి. I will give up the break-up for the convenience of the Members. 1990-'91 is the subject now. The Hon'ble Members must know that the National Thermal Power Corporation has also its units. I will give the break-up. Let them make a total. 9.20 ఉ.

(Interruptions)

Kindly make a note of it. For APSEB a quantity of 52.57 lakh tonnes is supplied. For Mettur Unit of NTPC the supply is 50.03 lakhs. For Parley the supply is 7.12 lakh tonnes. For Raichur Thermal Power Plant the supply is 13.72 lakh tonnes. You total it and then you will get the figure of 124.14 lakh tonnes.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సమరసింహారెడ్డిగారు చెప్పిన విద్యుత్ కేంద్రాలు 4. ఈ నాలుగు కేంద్రాలూ కలుపుకుంటే 72.75 లక్షలు. టోటల్ నాలుగే ఇక్కడ ఉన్నాయి. మీరు అనేది ఈ నాలుగు ఐటమ్స్ కలిపితే 72.75 ఉంది. మీరు గతంలో 304కు ఇచ్చిన ఆన్సర్‌లో ఉన్నవి అవన్నీ ఇందులోలేవు కాబట్టి అవన్నీ ఇందులో కలపలేము కాబట్టి ఆన్సర్ కరక్టుగా వస్తుంది అంటారా? Is that the answer?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను అందుకే చెప్పాను. మై ఆన్సర్ ఈజ్ వెరీ క్లియర్. నేను ఏమి చెప్పాను - During 1990-91 a quantity of 124.14 lakh tonnes has been supplied.

Sri Ch. Vidyasagar Rao:- I am not disputing the figure.

Sri D.K. Samarasimha Reddy:- That figure is not disputed by anybody. I have been given the break-up. You total it and you will find the correct figure.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మళ్ళీ ఫిగర్స్ అన్నీ చెప్పి మమ్ములను కన్‌ఫ్యూజ్ చేయకండి. నేను ఒక్కటే అడుగుతున్నాను. మీరు లెక్క ఇచ్చారు. కూడాలా, తీసి వేయాలా అన్నది చక్కగా చెప్పక ఎందుకు ప్రాబ్లమ్ చేస్తున్నారు? సిమెంటు ఫ్యాక్టరీలకు తరలించారూ అన్న అభియోగం దానిలో ఎన్నో ఇన్వాల్వ్ అవుతాయా? మంత్రిగారు స్పష్టంగా చెప్పాలి. ఈ నాలుగు ఐటెమ్స్ మిగతా కొన్ని ఒమిటెడ్ ఐటెమ్స్ చేర్చినట్లయితే మీరు 304లో ఆన్సర్ ఇచ్చినది 124.14 లాక్ టన్స్ వారు చెప్పినది కలుస్తుందా? అది చెప్పమనండి. సపోజ్ ఇప్పుడు వారు చెప్పిన ఈ నాలుగూ యాడ్ చేస్తే 124.14 లాక్ టన్స్ కోల్ వస్తుందా? జమ చేయమంటారా? తీసి వేయమంటారా?

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు టైం 9.25 గంటలు. మీరు ఇచ్చేది ఉంటే ఏమి యాక్షన్ అన్నది మీరు తీసుకోమని చెప్పాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సర్. సర్. సర్ ...

Sri D.K. Samarasimha Reddy:- The point is very simple. They were disputing a particular figure that was given by me. I have given the answer by giving the total figure with breakup also for each item. I have asked Mr. P. Nageswara Rao to total it and find out whether the figure that has been given by me is correct or not.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నేను జమ చేసుకుంటాను. సర్ నాకూ కొన్ని లెక్కలు తెలుసు ఈ 4 ఐటమ్స్‌కు ఇచ్చారు. 4 ఐటెమ్స్ 72.75 ఉంది. మిగతా ఐటెమ్స్ ఏవయితే చెబుతున్నారో అవి ఎంతెంత అని చెప్పండి. నేను కూడుకుంటాను. కూడుకుంటే 124.14 లాక టన్స్ వస్తే నేను సాటిస్‌ఫై అయి కూర్చుంటాను.

మిస్టర్, స్పీకర్:– మీరు 124.14/91-92 ది వారు టోటల్ చెప్పే సమయంలోనే మీరే మంటున్నారు – సర్, సర్ అది అడగడం లేదు అంటున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సరేనండి ఇప్పుడు అడుగుతున్నాము. చెప్పమనండి.

Mr. Speaker:- He will give a clear answer to it.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మీరు సాటిస్‌ఫై అయితే కూర్చుంటాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– పోనీ మీరు కూడండి. మమ్ములను ఎందుకు ఇబ్బంది పెడతారు?

మిస్టర్ స్పీకర్:– నేను కూడేట్లు ఉంటే మీరు వినేట్లు ఉంటే బాగానే ఉంటుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నేను ఒకటి అంటున్నాను. ఈ 4 ఐటెమ్స్ ప్రపోజల్స్ అన్నీ మీరు జమ చేయండి.

Sri D.K. Samarasimha Reddy:- I would like to correct the Hon'ble Member that there are no proposed items of mine. Items do exist.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇవి సరిగా రాకపోతే మిగతా కోల్ ఏదయితే ఉన్నదో సిమెంటు కంపెనీలకు ఇచ్చారనే, దాని మీద కుంభకోణం ఉందనే అభియోగం వేయక తప్పుతుందా? మీరు చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- ఈ ఆన్సర్‌కు ఇంకొక నోటీసు ఇచ్చి జవాబు చెప్పించుకోండి. నాగేశ్వర రావుగారికి బాగా తెలుసు. ఏమి కోర్సు ఉందనేది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నా సంగతి ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- మీకు కోర్సు తీసుకునే అధికారం ఉంది. ఆ కోర్సు కూడా తీసుకోకుంటే నేను ఏమి చేయాలి?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నాగేశ్వరరావుగారు అర్థం చేసుకుంటే నాకు అభ్యంతరం లేదు సర్ అది చెప్పడం లేదు. I want a clear answer from the Hon'ble Minister. 304 శాసనసభలో వచ్చింది. It has become the property of the House. అందులో ఆన్సర్ ఇచ్చారు. దానికి మాకూ లెక్క కలవడం లేదు. ఆ లెక్క కలవని బొగ్గు అక్రమంగా సిమెంటు ఫ్యాక్టరీలకు మీరు తరలించారా?

మిస్టర్ స్పీకర్:- టోటల్ చెబితే మీరు వినడం లేదు. He will again give a clear reply to you. You have asked question and he will reply. Shall he reply or not?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.- మీరు చెప్పండి. మేము వినడానికి సిద్ధంగా ఉన్నాము. Before he gives his reply you must be convinced. మీరు కన్విన్స్ అయితే మేము కన్విన్స్ అయినట్లే.

Mr. Speaker:- Let us also here the reply.

Sri D.K. Samarasimha Reddy:- Sir, the question from Vidyasagara Rao is more to the Chair.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- వారు ఇచ్చే రిప్లయి నాకు తెలుసు. ఆ ఐటమ్స్ కలిపితే మొత్తం ఎంత వస్తుందో నాకు చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- ఆయన ఏ రిప్లయి ఇచ్చేదీ మీకు ఎలా తెలుసు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తమరు కన్విన్స్ అయిపోయారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వారు కన్విన్స్ కాలేదు.

Sri D.K. Samarasimha Reddy:- Then what else? Because I cannot convince certain incorrigible elements what can I do?

(అంతరాయం)

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు:- అసమర్థత ఉంది· వుయ్ ప్రూవ్ ఇట్·

Sri D.K. Samarasimha Reddy:- There is a method in addressing the House. Let them learn it first.

Mr. Speaker:- Only allegations. Except that nothing is being left in the Assembly.

Sri K. Vidyadhara Rao:- Before I ask the question ....

Mr. Speaker:- I asked one question but there is no answer from the other side. ఒకళ్ళ మీద ఒకళ్ళు ఎలిగేషన్స్ తప్ప ఏముంది? విద్యాధరరావుగారిని మాట్లాడమన్నా మీరంతా లెగుస్తున్నారు· 9·30 గంటలవుతోంది· మిగతావన్నీ ఆపుచేద్దామా?

Sri K. Vidyadhara Rao:- Before I ask my supplementary I am under a strong protest that the Hon'ble Speaker has allowed the Minister to make some remarks against us to go on record. If these remarks go on record the House can never be in order. I request the Hon'ble Speaker to expunge the remarks made by the XXX Minister.

Mr. Speaker:- If you say XXX that also I have to expunge from the record.

Sri D.K. Samarasimha Reddy:- Sir, the using of the very word XXX itself, should be expunged from the record first. If he cannot even understand the word what can I do? (Looking at opposition benches): What do you understand by the word 'incorrigible'?

మిస్టర్ స్పీకర్.- ఎవ్రీ థింగ్ సెడ్· ఎట్ లాస్ట్ నేనయితే క్వశ్చన్ ఎక్స్పంజ్ చేయవలసి ఉంది· అటువంటివి మాట్లాడుతున్నాం మనం అందరం కలసి· I am asking you also. మీరు క్వశ్చన్ వేయకుండా ఒకళ్ళ మీద ఒకళ్ళు ఎలిగేషన్స్ తప్ప ఏమీ లేదు· I can give this ruling also.

శ్రీ ఎస్ రాఘవరెడ్డి:- ఏదీ కూడా తొలగించకండి మన భాషలన్నీ రికార్డులోకి రానివ్వండి· జనం అర్థం చెసుకుంటారు· జనంలోకి ఇవన్నీ పోనివ్వండి· మీరేమీ తొలగించకండి· జనం అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది·

మిస్టర్ స్పీకర్:- నేను వద్దనడం లేదు· అందరూ అందరే· రెండూ రెండే అన్నట్లుగా ఉంది·

శ్రీ ఎస్· రాఘవరెడ్డి:- అసెంబ్లీలో ఇలా జరుగుతోందని జనం అర్థం చేసుకోవలసి ఉంది·

---

XXX Expunged as ordered by the Chair.

Sri K. Vidyadhara Rao:- This is the second question. The quantity of coal allotted to various thermal stations in the State by Coal India and Singareni collieries company. Now there is a discrepancy between the answer in 304 and the answer tabled today. Hon'ble Minister has said that he has only referred to coal supply regarding A.P.S.E.B. and not thermal stations. The question is very clear. The quantity of coal allotted to various thermal stations in the State by both Coal India and Singareni collieries. Thermal stations means, both N.T.P.C. and State Electricity Board thermal stations are covered. The answer given by the Minister clearly states that it is XXX. He himself said that he only referred to A.P.S.E.B. Such XXX answers should be corrected. The Minister has gone on record to say that he has given 72.75 as the linkage year. Regarding thermal stations of A.P.S.E.B. which was also requested by Sri Nageswara Rao, you have to add 52 lakh tonnes because that is the coal allotted to Singareni. Even then the Minister's reply is wrong. We have sent the answer given to 304 to you. Under the coal sector the power itself is 124 lakhs. ఇక్కడ చూస్తే 72 ప్లస్ 52 కలిపితే అన్నట్లు 124 లక్షల టన్నులు వస్తుంది కానీ ఈ 72 లక్షల టన్నులలో Singareni collieries alone is alloting 124 lakhs and odd to thermal station. The total here again is also wrong. This Minister is misleading the House. దయచేసి తమరికి నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. హౌస్‌లో ఒక క్వశ్చన్ పెట్టి 304 సందర్భంగా ఇవాళ అదే క్వశ్చన్ మరలా వస్తే దానికి సంబంధం లేకుండా ఇంకో [illegible] పెట్టినప్పుడు ఈ మంత్రిగారు హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. సిమెంట్ ఇండస్ట్రీకి [illegible] స్టేషన్‌కు కోల్ లింకేజ్ ఫిక్స్ ఎవరు చేశారు? డ్రైవర్స్ చేశారంటే మేము కాదు [illegible] అసోషియేషన్ లింకేజ్ విషయం డిస్కస్ చేస్తున్నారు. పవర్ సెక్టార్‌కు తగ్గించి సిమెంట్ సెక్టారుకు పెంచిన కారణంగా - వారే చదివారు 84 నుంచీ నడుపుకుంటూ [illegible] చూస్తే టి.డి.పి. గవర్నమెంట్ వుండగా పవర్ సెక్టారుకు లింకేజ్ పెరుగుతూ వచ్చింది. సిమెంట్‌కు పెరిగినా not at the cost of thermal stations. Today I want to know whether this Government has registered any objection with the Central Government for decreasing the coal allotted to thermal stations and increasing the coal to cement industries.

Mr. Speaker:- You have asked me permission to raise one question. You say the Minister in his reply had already said and if there is a variation and if you feel that he is misleading .......

(Interruptions)

---

XXX Expunged as ordered by the Chair.

నేను ఎంతో సౌమ్యంగా చెబుతున్నాను. మీరంతా కోపంగా చెబుతున్నారు. మీరు క్వశ్చన్ అడిగే ఘోరం కూడా కోపముగా వున్నది.

శ్రీ కె. విద్యాధరరావు:- ఇంత కోపానికి ఎందుకు రావలసి వచ్చిందంటే ....... I will produce the statistics in front of you.

Mr. Speaker:- Hear me. If you feel that he is misleading you can have the privilege motion. I cannot compel the Minister to reply more than that. You know better. మీరే ప్రొసీజర్ దాటిపోయి మరల ప్రొసీజర్ దాటారు అంటే ఏమీ చెబుతాను.

శ్రీ కె. విద్యాధరరావు:- సభా గౌరవాన్ని భంగపరుస్తూ ఇష్టం వచ్చినట్లు ప్రతిపక్షాల మీద విమర్శ చేసుకుంటూ మంత్రిగారు అర్థరహితంగా సమాధానం చెబుతూ బాధ్యతారహితంగా ప్రవర్తిస్తూ వుంటే తమరు అంగీకరిస్తున్నారు. సమాధానం చెప్పడం ఈ మంత్రి చేతకాదు. మరల మమ్ములను కూర్చోమంటారు ఎందుకు? You can direct him.

Mr. Speaker:- I have told you several times. This is the procedure. You can give a notice, I will admit and send.

(Interruptions)

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- మంత్రిగారికి సరైన సమాధానం చెప్పేదిరాదు అనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారిని చెప్పవద్దని మీరు కూడా చెప్పండి. మీరు మాట్లాడిన తరువాతే మంత్రిగారు మాట్లాడుతారు. మీరు ఒక అరగంట తీసుకోండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నేను ఎక్కువ వివరాలలోకి పోను. మంత్రిగారి దగ్గర నుంచి సరైన సమాధాం రాలేదు. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో మొత్తం రెండు ప్రశ్నలు కలిపి కోల్ ఇండియా లిమిటెడ్ నుండి థర్మల్ విద్యుత్ కేంద్రాలకు కేటాయించిన బొగ్గు 124.14 లక్షల టన్నులు అని చెప్పారు. ఏ లెక్కలు కలపడం ద్వారా ఆ లెక్కలు వచ్చాయో చెప్పమనండి. నాలుగు ఐటమ్స్‌కు కలిపి 72.75 లక్షల టన్నులు ఇచ్చారు. ఏ ఐటమ్ కలిపితే 124.14 లక్షల టన్నులు వస్తుందో మాకు లెక్క చెప్పాలి. ఎవరికి అయినా పొరపాట్లు వస్తాయి. జవాబు ఇచ్చేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించి చెప్పాలి. ఇప్పుడు హౌస్ నడవడానికి ఒక్కొక్క నిమిషానికి కొన్ని వేల రూపాయలు ఖర్చు పెడుతున్నది. ఇక్కడ జరిగే ప్రతి ఒక్క చర్చ ప్రజల ముందుకు పెడుతుంది. నష్టం ఒకటి, దీనితో పాటు తప్పుడు అభిప్రాయాలు ఏర్పడడానికి ఆస్కారం ఏర్పడుతున్నది. ప్రభుత్వం ఖచ్చితంగా సిమెంట్ కంపెనీలకు బొగ్గు యివ్వడం కోసం చేశారే అనుమానపడడంలో తప్పు లేదు.

మిస్టర్ స్పీకర్.- మిమ్ములను అప్రిషియేట్ చేస్తున్నాను. ప్రతి నిమిషం ఎంత విలువైనది మనం పాడు చేస్తున్నాము అన్న దానిని చెప్పడం వలన అది రికార్డులకు పోయి పబ్లిక్‌కు తెలుస్తుంది.

Sri D.K. Samarasimha Reddy:- With all humility at my command, I would submit to the Hon'ble Members that my answers have been responsible XXX.

(Interruptions)

Mr. Speaker:- Everything said like that, all of them will go from the record.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- XXX

Mr. Speaker:- Yes, he is going to conclude the discussion. Let me hear.

Sri D.K. Samarasimha Reddy:- Let me complete my speech.

శ్రీ పి· నాగేశ్వరరావు:- మేము రెస్పాన్సిబుల్‌గా వున్నాము· మరి XXX ఎవరో తేల్చాలి?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- ఇప్పుడు మంత్రిగారు సర్కైన సమాధానం చెబుతున్నాను అంటున్నారు· కానీ మంత్రిగారు ఒక క్రూయల్ కామెంట్ చేయనిది He cannot enjoy really

మిస్టర్ స్పీకర్:- మనం ఎవరం ఎవరి మీద కామెంట్ చేయకూడదు· ఆయన కామెంట్ చేయకూడదు· మీరు చేయకూడదు· వెంకటేశ్వరరావుగారు అన్నది ప్రతి నిమిషం విలువయినది·

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- బాధ్యతారహితము మాదా, మంత్రిగారిదా? ఎవరిదండి?

Sri D.K. Samarasimha Reddy:- I can assure the Hon'ble Member that I will be a dove to dove and hock to a hock.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- నా సజెషన్ వినండి·

మిస్టర్ స్పీకర్:- నేను వినవలయునా, లేక మీ ప్రక్కన కూర్చున్న వాళ్ళు వినవలయునా?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మంత్రిగారు చెప్పేవన్నీ రెస్పాన్సిబుల్ జవాబులు, మా సప్లిమెంటరీలన్నీ XXX అంటున్నారు· ఇంతవరకు అన్ని యాక్షన్స్ చేసినారు· ఇప్పుడు తమరు XXX అనేది ఎక్స్‌పంజ్ చేయండి· ఇలా ఎక్స్‌పంజ్ చేస్తూ, చేస్తూ పోతూ వుంటే ఆయన ఇంకా ఎన్నో అంటారు· ఎన్నో ఎక్స్‌పంజ్‌లు చేయవలసి వస్తుంది·

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఏమి చేస్తారు దానికి· అందరు అంతే గదా? I will expunge.

---

XXX Expunged as ordered by the Chair.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎని ఎక్స్‌పంజ్‌లు చేసినా కూడా మా బాధ ఏమిటంటే each quantity of coal has been expunged. That is the problem. We want to trace out that. The Minister has totally failed to give answer to my submission.

(Interruptions)

I request you to concentrate on me. నన్ను ఒక స్పీకర్స్ కమిటీని వేయండి మీ ఛేంబర్‌కు వారిని, మమ్ములను పిలిచి అధికారులతో కన్‌విన్స్ చేయమనండి. అంతే కానీ ఇది ఏదో కార్నర్ వేయాలని, కాదు స్పీకర్ కమిటీ వేయండి

9 40 ఉ మిస్టర్ స్పీకర్.- సభ్యులందరూ బాధ్యతాయుతమయిన వారే, ఇప్పుడు XXX అన్న పదం ఎక్స్‌పంజ్ చేయబడింది ఒక మెంబరుకు ఇంకో మెంబరును అనే అధికారం ఉందో లేదో మీకు తెలియలేదు కానీ, శాసనసభలో అనుకుంటే సభకు అగౌరవం మనం ఒక ప్రొసీజర్ ఫాలో కావాల్సి ఉంటుంది. కాబట్టి ఆ ప్రొసీజర్‌ను ఫాలో కావలసినదిగా మరీ మరీ మనవిచేస్తున్నాను. రెస్పాన్సిబిలిటీ, మిస్‌లీడ్ అంటున్నారు. రెస్పాన్సిబిలిటీగా ఆన్సర్ రాలేదంటున్నారు. మీరు ఇంకో క్వశ్చన్ వేస్తే ఎడ్మిట్ చేసి చెప్పిస్తాను ఇంకో క్వశ్చన్‌కు పోకుండా లాగితే ప్రజలు ఏమనుకుంటారు? వినేవారు ఏమనుకుంటారు? ప్రెస్‌లో ఏమి వస్తుంది? దానిని కూడా పోనివ్వకుండా లాగితే ఎట్లా? మీరంతా ఇట్లా రెస్పాన్సిబిలిటీ, XXX గురించి మాట్లాడుకొని ఒక నిముషానికి కోట్ల విలువకల ఈ హౌస్ సమయం వేస్ట్ చేయవద్దని జ్ఞాపకం ఉంచుకోండి

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి.- నా అంత నేను ఏమీ అనలేదు. వాళ్లే కావాలని కోరుకున్నప్పుడు నేను చెప్పాను.

మిస్టర్ స్పీకర్:- మీరెన్ని అనుకున్నా అది ఏదీ రికార్డులోకి పోదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వాళ్లకు వచ్చిన డౌట్ నాకు అర్థం అయింది

మిస్టర్ స్పీకర్:- ఈ డౌట్ క్లియర్ చేయడానికి ఇక్కడ కాదు. దీనిని ఎక్స్‌ప్లెయిన్ చేసే దానికి వాళ్లు, మీరు నా ఛాంబర్‌లోకి వస్తే బాగుంటుంది. నా సమయం ఎంత పాడైనా ఏమీ కాదు కానీ ఈ హౌస్‌లో ఏ నిముషాన్ని దుర్వినియోగం చేయవద్దని కోరుతున్నాను

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నన్ను ఏమి చెప్పమంటారు?

మిస్టర్ స్పీకర్:- మీరు, వాళ్లు ఛాంబర్‌లోకి వచ్చి కూర్చొని ఉన్న పరిస్థితి గురించి తెలుసుకుందాము అంటున్నాను. We shall have to agree for it. Nothing will happen.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి.- వాళ్ల అనుమానం నాకు అర్థం అయిందని చెబుతున్నాను

మిస్టర్ స్పీకర్:- ఇంకా ఎవరూ అనుమానపడవద్దు మంత్రిగారు ఎగ్రీ అయ్యారు ..

(అంతరాయం)

క్లారిఫికేషన్‌లేదు మీరు చెప్పండి మనం ఎంత వేస్ట్ చేస్తున్నామో దయచేసి కూర్చోండి

---

XXX Expunged as ordered by the Chair.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు చెప్పినదానికి ఆయన క్లియర్‌గా ఆన్సర్ చేశారా?

మిస్టర్ స్పీకర్:- ఛాంబర్‌లో కూర్చొని చెబుతానన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అందరు శాసనసభానాయికులతో సమావేశం అయిన తరువాత రూలింగ్ ఇవ్వవలసి ఉంది.

మిస్టర్ స్పీకర్:- మీరు మాట్లాడిన తరువాత సజెషన్ చెప్పాలి. ముందుగానే రూలింగ్ అంటే ఎట్లా? The Minister has agreed to come to my chambers with opposition leaders. We will discuss.

### హుస్సేన్‌సాగర్ చుట్టూగల భూముల దురాక్రమణ

154-

*2255-(ఎ)-సర్వశ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం), జి.ఎస్.ఎస్. శివాజీ (సోంపేట), ఎం. ఓంకార్ (నర్సంపేట):- రెవిన్యూశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ చుట్టూగల ప్రభుత్వ భూముల దురాక్రమణ జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) దురాక్రమణ చేసిన భూముల విస్తీర్ణం ఎంత, దురాక్రమణదారుల తొలగింపుకై తీసుకున్న చర్య ఏమి?

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి):- (అ) అవునండి.

(ఆ) 45 ఎకరాల 18 గుంటల విస్తీర్ణంగల భూమి ఆక్రమణలో వుంది. సికిందరాబాదు, మండల రెవిన్యూ అధికారి భూమి ఆక్రమణదారులపై ల్యాండ్‌గ్రాబింగ్ కోర్టులో కేసులు దాఖలు చేశారు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, హుస్సేన్‌సాగర్ జంటనగరాల నడిబొడ్డులో చాలా ఇంపార్టెంట్ ప్లేస్ అని మనకు తెలుసు. హుసేన్‌సాగర్‌లో 48.18 కుంటలు ఎన్‌క్రోచ్ జరిగిందని ప్రభుత్వం స్వయంగా ఒప్పుకొంది. ఎంక్రోచ్‌మెంట్ ఎప్పుడు జరిగిందనేది మొదటి ప్రశ్న. ఎంక్రోచ్‌మెంట్ చేసినవారు పేదవారా, రిచ్ పీపులా స్పష్టంగా తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ఈ హుస్సేన్‌సాగర్ చుట్టుప్రక్కల లెజిస్లేషన్ ఉంది. వాల్యూ ప్రకారం చూస్తే ఈ 45.10 గుంటలు ఎన్ని కోట్ల రూపాయల విలువ చేస్తుంది? లాండ్ గ్రాబర్స్ యాక్టు క్రింద కోర్టులో వేస్తామన్నారు? ఎప్పుడు వేశారు? దీని పరిస్థితి ఏవిధంగా ఉంది?

శ్రీ డి.యల్. రవీంద్రారెడ్డి:- ఇందులో రెండు భాగాలు వున్నాయి. ఎంక్రోచ్‌మెంట్ ట్యాంక్ బెడ్‌లో ఉంది. సుమారు 25 ఎకరాల వరకు ఎంక్రోచ్‌మెంట్ జరిగింది. ఈ మొత్తం 45.19 కుంటలకు 11.12 కుంటలు ల్యాండ్ గ్రాబింగ్ ట్రిబ్యునల్ కేసుల క్రింద ఫైల్ చేయడం జరిగింది. మిగిలిన స్థలం విషయంలో వేరియస్ స్టేజెస్‌లో సర్వేలో ఉంది. మిగిలింది కూడా ల్యాండ్ గ్రాబింగ్ క్రింద సర్వే చేస్తాము.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- 45 ఎకరాలు ఎంక్రోచ్‌మెంట్ జరిగిందంటే ప్రభుత్వానికి ఎంత డబ్బు వస్తుందని మంత్రిగారిని అడుగుతున్నాను ఇందులో స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

Mr. Speaker:- (looking at the Minister) You must take action immediately for it.

జంటనగరాలలో పేవ్‌మెంట్ దుకాణాలు

155-

*3088-సర్వశ్రీ వి. శివరామకృష్ణారావు (బద్వేలు), టి. పురుషోత్తమరావు (వరంగల్లు) సి. దాస్ (సత్యవేడు), కె. శాయిరెడ్డి (హుజూరాబాద్):- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో ఉన్న పేవ్‌మెంటు దుకాణాల సంఖ్య ఎంత;

(ఆ) దుకాణాల యజమానులు యమ్.సి.హెచ్. నుండి అనుమతి పొందినారా;

(ఇ) అయినచో, వారినుండి సాలీనా ఎంత పన్ను వసూలు చేస్తున్నారు;

(ఈ) సదరు దుకాణాలు ఫుట్‌పాత్‌లను పూర్తిగా ఆక్రమించుకొని ప్రజలకు విపరీతమైన అసౌకర్యాన్ని కలిగిస్తున్న విషయము వాస్తవమేనా; అయినచో ఈ విషయములో తీసికొనదలచిన చర్యయేమి?

పురపాలక శాఖామంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):- (అ) 2,259 దుకాణాలు ఉన్నాయి.

(ఆ) అవునండీ.

(ఇ) 1990-91లో రూ. 2,65,420/- లను వసూలుచేయడం జరిగింది.

(ఈ) లేదండీ.

శ్రీ టి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం యిస్తూ, ఫుట్‌పాత్‌ల మీద దుకాణాలు పెట్టడానికి అనుమతి యిస్తున్నామని చెప్పారు. 'బి'లో ఫుట్‌పాత్‌ల మీద నడిచేవారికి అసౌకర్యంగా లేదన్నారు. సికింద్రాబాద్ మోండా మార్కెట్ చూస్తే ఫుట్‌పాత్‌ల మీద ఉన్న షాపులు, దుకాణాలు కూడా మనుషులు నడవడానికి వీలులేని పరిస్థితి ఉన్నది. దయచేసి దీనికి సమాధానం చెబుతారా?

Sri M. Narasimha Reddy:- During 1990-91 existence of 350 unauthorised bunks causing inconvenience to the pedestrian traffic has come to the notice of the Corporation authorities on the following roads. ఇప్పుడు గౌరవసభ్యులు అన్నచోట తీసివేయడం జరిగింది. All the

above 350 unauthorised bunks are removed paving the way for free flow of traffic on the road. ఇప్పుడు ఏదైనా అధికారుల దృష్టికి వస్తే ఈ బంక్సును, షాప్స్‌ను వెంటనే రిమూవ్ చేయడం జరుగుతుంది.

### ఎం.బి.ఏ. కోర్సులో సీట్లు

156–

*3256–సర్వశ్రీ పి. శంకరరావు (షాద్‌నగర్), డి. కిరణ్ కుమారి (అచ్చంపేట), టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల), కె. గౌరురెడ్డి:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా.

(అ) మన రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ఒక్కొక్క దానిలో ఎం.బి.ఏ. కోర్సులో ఎన్నెన్ని సీట్లు గలవు;

(ఆ) ఎం.బి.ఏ. కోర్సులో ప్రవేశానికై ఎస్.టి., ఎస్.సి., బి.సి.ల అభ్యర్థులకు ప్రత్యేకింపు నియమాన్ని అనుసరిస్తున్నారా?

ముఖ్యమంత్రి తరపున ప్రాథమిక, మాధ్యమిక విద్యాశాఖమంత్రి (డా. పి.వి. రంగారావు):– (అ) వివరణ సభాసమక్షంలో వుంచడమయింది.

(ఆ) అవునండి.

<u>ఒక్కొక్క విశ్వవిద్యాలయంలోను, వాటి అనుబంధ కళాశాలలోనూ ఎం.బి.ఎ. కోర్సులో లభ్యంగావున్న సీట్లకు సంబంధించి ప్రశ్న నెం. 3256కు సమాధానంగా సభాసమక్షంలో వుంచిన వివరణ:–</u>

| వరుస సంఖ్య | విశ్వవిద్యాలయం పేరు | కోర్సు వివరాలు | సీట్లు | షెడ్యూల్డు కులాల/షెడ్యూల్డు తెగల/వెనుకబడిన తరగతులకు చెందినవారి కోసం కేటాయించిన సీట్ల శాతం |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| 1. | జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ. | 1. హైదరాబాదు, జె.ఎన్.టి.యు., ఎస్‌సిడియల ఎం.బి.ఎ. సీట్లు (6 సెమిస్టర్ కార్యక్రమం) (పార్ట్ టైం) కల్పించడమయింది. | 40 | 15%/6%/25% |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| | | 2. జె.ఎస్.టి.యు. స్కూల్ ఆఫ్ మేనేజిమెంటు ప్రతిపాదించినవి ఎం.బి.ఎ. సీట్లు (4 సెమిస్టర్ కార్యక్రమం) (పూర్తికాలిక) | 20 | 15%/6%/25% |
| | | 3. ఎం.బి.ఎ. (ప్రతిపాదించినది) (ప్రతిపాదించిన కేటగిరీకి రిజర్వేషను నిబంధన వర్తించదు.) | 20 | -డిటో- |
| 2. | శ్రీ కృష్ణదేవరాయ | ఎం.బి.ఎ. | 30 | -డిటో- |
| 3. | ఉస్మానియా | 1. (ఎం.బి.ఎ. రెండు సంవత్సరాల పూర్తికాలిక కోర్సు | 140 | -డిటో- |
| | | 2. ఎం.బి.ఎ. సాయం సమయంలో 3 సంవత్సరాల పార్ట్‌టైం మేనేజిమెంటు కార్యక్రమంలో. | 102 | -డిటో- |
| 4. | నాగార్జున | ఎం.బి.ఎ. | 145 | -డిటో- |
| 5. | శ్రీ వెంకటేశ్వర | ఎం.బి.ఎ. | 30 | -డిటో- |
| 6. | ఆంధ్రా | 1. ఎం.బి.ఎ. (పూర్తికాలిక) | 120 | -డిటో- |
| | | 2. ఎం.బి.ఎ. (పార్ట్ టైం) | 30 | -డిటో- |
| 7. | కాకతీయ | ఎం.బి.ఎ. | 20 | -డిటో- |

.50 డాక్టర్ పి. శంకరరావు:- అధ్యక్షా, మంత్రిగారు, వారి సమాధానములో పర్సంటేజ్ ప్రకారం యిచ్చారన్నారు. ఒక్కొక్క యూనివర్శిటీలో పర్సంటేజ్ అనేది గాకుండా ఎంత పర్సంటేజ్‌కు ఎంత సంఖ్యలో యిచ్చారనేది వారి వద్ద సమాచారం వుందా? రెండవది, ఎక్కడైతే ప్రయివేటు కాలేజీలలో యం.బి.ఎ. కోర్సు వున్నదో, అక్కడ రూలు ఆఫ్ రిజర్వేషనను పాటించడం లేదనే వదంతి

వుంది· అలాంటి కాలేజీల గురించి ఏమైనా యిన్ఫర్మేషను వుందా? అలాంటి వారి మీద ఏమైన చర్య తీసుకున్నారా అని అడుగుతున్నాను·

డాక్టర్ పి·వి· రంగారావు:– అధ్యక్షా, యం·బి·ఎ· కోర్సులో ప్రైవేటు కళాశాలలకు కూడ యీ ఎస్‌టి·, ఎస్‌సి, బిసి· రిజర్వేషను వర్తిస్తాయి· వర్తించకుండ వున్నవి మా దృష్టికి రాలేదు· గౌరవ సభ్యుల వద్ద ఏమైనా వివరాలు వుంటే ఆ వివరాలు మాకు పంపిస్తే తగిన చర్య తీసుకుంటాము·

మిస్టర్ స్పీకర్:– క్వ·నెం· 157 (3175) ·· పోస్ట్‌పోన్డ్·

వ్యవసాయ పాలిటెక్నిక్‌లు

158–

*1933–శ్రీ ఎ· మోహన్‌రెడ్డి (మదనపల్లి):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని రైతుల కోసం వ్యవసాయ పాలిటెక్నిక్ కోర్సులు ప్రవేశపెట్టే ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(ఆ) అయినచో, సదరు పాలిటెక్నిక్ కోర్సులను ఏ పద్ధతిలో ప్రారంభిస్తారు;

(ఇ) ప్రతి జిల్లాలో అట్టి పాలిటెక్నిక్ ఒక దానిని ప్రారంభించే ప్రతిపాదన ఏమైనా వున్నదా?

ముఖ్యమంత్రి తరపున, సహకార శాఖ మంత్రి (శ్రీ వి· రాంభూపాల్ చౌదరి):– అధ్యక్షా ప్రస్తుతం రాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలెంలో ఒక పాలిటెక్నిక్ యినిస్టిట్యూషన్ వుంది అగ్రికల్చర్ యూనివర్సిటీ పెర్‌స్పెక్టివ్ ప్లాను ప్రకారము ఎనిమిదవ ప్రణాళికలో ఆరు పాలిటెక్నిక్ యినిస్టిట్యూషన్సు, 2000 ఎ·డి· లోపల ప్రతి జిల్లాకు ఒక పాలిటెక్నిక్ పెట్టాలనే పెర్‌స్పెక్టివ్ ప్లాను యూనివర్సిటీలో వుంది·

శ్రీ టి· జీవన్‌రెడ్డి:– కరీంనగరం జిల్లాలోని జగిత్యాల ప్రాంతములో గల వ్యవసాయ పరిశోధన కేంద్రం మరియు వత్నాల అభివృద్ధి క్షేత్రమును దృష్టిలో వుంచుకొని ఇక్కడ వ్యవసాయ పాలిటెక్నిక్ కోర్సును ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా· వారు చెప్పినవి ఎప్పటి నుండి అమలులోకి రాగలవో చెప్పగలరా?

శ్రీ వి· రాంభూపాల్ చౌదరి:– రీసెంట్‌గా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్/అగ్రికల్చర్ రీసెర్చ్ టీమ్ హైదరాబాదు వచ్చినప్పుడు అగ్రికల్చర్ యూనివర్సిటీ వారు యీ ఎనిమిదవ ప్రణాళికలో ఆరు పాలిటెక్నిక్ యినిస్టిట్యూషన్సును యివ్వవలసిన ఆవశ్యకతను గురించి వారికి ఒక రిప్రజెంటేషన్ యివ్వడం జరిగింది· అందులో ముఖ్యంగా Agriculture University has proposed to start polytechnics at Palem, Mahaboobnagar district, Jagtyal in Karimnagar district, Lanin in Guntur district, Anakapalli in Vizag district, Nandyal in Kurnool district, Tirupathi in Chittoor district.

శ్రీ టి జీవన్‌రెడ్డి:- అవి ఎప్పటిలోగా అమలులోకి వస్తాయో తెలియజేస్తారా?

(జవాబు లేదు)

సంఘవ్యతిరేక శక్తులు శ్రీ డి. వెంకటరామప్పై కాల్పులు జరుపుట

159-

*3034-సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, సి విఠల్‌రెడ్డి (నర్సాపూర్), వి నారాయణరావు (మునుగోడు):- హోం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) 8-8-1990 తేదీన కరీంనగర్ జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ దుగ్గిరాల వెంకటరావుప్పై సంఘవ్యతిరేక శక్తులు కాల్పులు జరిపి చంపిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, నేరస్థులను బంధించుటకై తీసుకున్న చర్యలేవి?

హోం శాఖమంత్రి (డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి):- (అ) అవునండీ

(ఆ) ఎలకతుర్తి పోలీసు స్టేషనులో ఐ.పి.సి 149 విభాగం క్రింద 25(1)(ఎ) ఆయుధాల చట్టంతో 148, 452, 302, 427, 506 విభాగాల క్రింద ఒక కేసు రిజిస్టరు అయింది. స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ దుగ్గిరాల వెంకటరావు హత్యకు సంబంధించి పి.డబ్ల్యు. గ్రూపుకు చెందిన సి.పి.ఐ. (ఎంఎల్) వర్గం వారు 12 మందికి ప్రమేయం ఉంది. అయిదుగురుని అరెస్టు చేసి కోర్టుకు పంపడమయింది. మిగిలినవారు పరారీలో ఉన్నారు పరారీలో ఉన్న నిందితులను పట్టుకొనడానికి ఈ కేసు దర్యాప్తులో ఉంది.

శ్రీ పి నాగేశ్వరరావు:- అధ్యక్షా, దర్యాప్తులో వుందని చెప్పారు దర్యాప్తు ఎంత కాలం పడుతుంది? చార్జిషీటు పేట్టారా లేదా? పెట్టకపోతే ఎంత కాలములో పెడుతారు? మంత్రుల యిండ్లు పేల్చినప్పుడు వారికి కాంపన్సేషను యిస్తున్నారు. వీరికి ఏమైనా ఎక్స్‌గ్రేషియా యిచ్చారా? వారి కొడుకుకు ఏమైనా వుద్యోగం యిస్తారా లేదా? దయచేసి చెప్పాలని కోరుతున్నాను. ఆయన గతములో కర్షక పరిషత్తు ఛైర్మన్. మన సభ్యుడు కూడ అందరికి గౌరవనీయుడు.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- కేసు చార్జిషీటు చేయడం అయింది. ఎక్స్‌గ్రేషియా కూడ యివ్వడం అయింది.

Mr. Speaker:- They are particular to get his son appointed. He will look into it.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- ఇంతవరకు ఎక్స్‌ట్రీమిస్టు యాక్టివిటీస్ వల్ల చనిపోయిన వారి పిల్లలకు ఎవరికి వుద్యోగాలు యిచ్చిన విషయం లేదు. కాని పరిశీలిస్తాము.

మిస్టర్ స్పీకర్:- వారు శాసన సభ్యులుగా వుండిరి తొందరగా యిచ్చే ప్రయత్నం చేయండి. They want to represent.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇదివరకు ఎస్యూరెన్సు యిచ్చింది ప్రభుత్వం

శ్రీ పి· నాగేశ్వరరావు:– ఇంతకు ముందు ఎస్యూరెన్సు యిచ్చారట· ఆ ఎస్యూరెన్సును నిలబెట్టుకున్నా పర్వాలేదు·

మిస్టర్ స్పీకర్:– వారు శాసనసభ్యులు· ఆయన కొడుకుకు యిచ్చే ప్రయత్నం చేయండి అని వారు అడిగేది – ఎస్యూరెన్సు ఏమీ లేదు – కాని చేస్తే బాగుంటుందని వారు అడుగుతున్నారు·

డాక్టర్ యం·వి· మైసూరారెడ్డి:– పరిశీలిస్తాను· ఎందుకంటే, It is a policy decision.

Mr. Speaker:- You have to help him.

శ్రీ ఎ· మాధవరెడ్డి:– గతములో ప్రభుత్వం ఎస్యూరెన్సు యిచ్చింది·

శ్రీ పి· నాగేశ్వరరావు:– హుజూరాబాదులో ఆయన పనిచేస్తున్నాడు· పర్మనెంట్ చేయుమని అడుగుతున్నాము· పెద్ద విషయం కాదు·

మిస్టర్ స్పీకర్:– వారు పరిశీలిస్తాం అంటే తప్పకుండా అది రికార్డులో వుంటుంది గదా· పరిశీలిస్తామన్నారు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– వారికి యిష్టం అయితే వెంటనే యిస్తారు·

మిస్టర్ స్పీకర్:– ఇస్తారు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– పర్మనెంటు చేయమని అడిగితే ఏమిటండి, He is working temporarily.

మిస్టర్ స్పీకర్:– ఆన్ హ్యుమానిటేరియన్ గ్రౌండ్స్ ఎట్లా అయినా ప్రయత్నం చేయాలి, తప్పదు·

శ్రీ పి· నాగేశ్వరరావు:– చేయించండి·

మిస్టర్ స్పీకర్:– ఆయన అన్నారు· I cannot go and ask the Government that you should give him a job.

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, మీరు ఎస్యూరెన్సు యివ్వండి మాకు·

మిస్టర్ స్పీకర్:– నేను ఎట్లా యిస్తాను, జాబ్ యిస్తామని·

(ఇంటరప్షన్స్)

మీ కొరకు నేను అది చెప్పి వారిని అడుగుతుంటే, మీరందరు లేచి నిలబడితే ··· ఎన్నినార్లు యీ అలవాటు ···

శ్రీ ఎ· మాధవరెడ్డి:– గతములో ప్రభుత్వం ఎస్యూరెన్సు యివ్వడం జరిగింది· దానిని అమలు చేయించండి·

మిస్టర్ స్పీకర్:- మనిషి బ్రతికే ఎస్యూరెన్సు యివ్వలేము, జాబ్ యిచ్చేది ఏను ఎట్లా యిస్తాను?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మళ్లీ పరిశీలిస్తాం అంటే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- పరిశీలిస్తామన్నారంటే - There is a chance. పోస్ట్పోన్డ్ కశ్చన్ నెం. 3173 ...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది అన్యాయం.

మిస్టర్ స్పీకర్:- చాలా న్యాయం, చాలా డెమొక్రటిక్ ప్రిన్సిపుల్స్తో నేను చెప్పేది - అందరు నిలబడడం న్యాయం కాదు. అందరు నిలబడడం న్యాయం కాదని యిప్పటికైనా నేర్చుకోండి. ప్రతి రోజు క్రొత్తేనా మనకు. Atleast consider from this time onwards.

శ్రీ పి. నాగేశ్వరరావు:- యం.ఎల్.ఎ. లు హత్య గావించబడినప్పుడు గాని మంత్రుల యిండ్లు పేల్చినప్పుడు గాని 5 లక్షలు 10 లక్షలు ఎక్స్గ్రేషియా గాని కాంపన్సేషను గాని యిచ్చారు. మేము అడుగుతున్నది - వారి అబ్బాయి టెంపరరీగా జాబ్చేస్తున్నారు, హుజూరాబాదులో Let it be made permanent. పెద్ద కోరిక ఏదో అడిగినట్లు? కోట్ల రూపాయల ట్రాన్సాక్షను ఏదో అయినట్లు? కాన్ఫిడెన్స్ రావాలి గదా ప్రజలలో - ప్రభుత్వం విక్టిమ్స్ కొరకు ఏదైనా చేస్తున్నారనేది కాన్ఫిడెన్సు రావడములో అభ్యంతరం ఏమిటి? ఉద్యోగం టెంపరరీగా వుంది, పర్మనెంటు చేయమని అడుగుతున్నాము. What is wrong in it?

10.00 ఉ. శ్రీ టి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, శ్రీ వెంకటరావుగారు చనిపోయిన విషయం మీద, చాలా అమానుషమైన హత్య జరిగిన విషయం మీద కొంచెము కనికరించి అయినా వినకపోతే ఎలాగ?

మిస్టర్ స్పీకర్:- లేదు. You have no right.

శ్రీ టి. పురుషోత్తమరావు:- వినకపోతే .....

మిస్టర్ స్పీకర్:- వారు అడిగిన దానిలో anything can be given పర్మనెంటుది కానీ టెంపరరీది కాని.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- It is a policy decision. పరిశీలిస్తామని కూడా చెప్పాను. మొండిగా వాదిస్తామని అంటే ఎట్లాగ? ఇప్పటికిప్పుడే సమస్య తేలాలని అందరూ లేచి నిలబడితే ఎలాగ?

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- మొండిగా వాదించడం లేదు.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- పరిశీలిస్తాము అని చెప్పాను. ఇప్పటికిప్పుడే సమస్య తేలాలని అందరూ లేచి నిలబడితే ఎట్లాగ?

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికిప్పుడే సమస్య తేలాలని కాదు. ప్రయత్నం చేయండి. ఇందులో 2 రకాల సమస్యలు ఉన్నాయి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎక్స్‌గ్రేషియా ఇచ్చామని చెప్పారు. ఇవ్వలేదు. దయచేసి వెరిఫై చేసి చెప్పమనండి. చెప్పేది అయినా న్యాయంగా చెప్పాలి కదా He was not paid.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- ఎక్స్‌గ్రేషియా ఇచ్చాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇవ్వలేదు, వెరిఫై చేయండి.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- దానిని పిలవవలసిన అవసరం మాకు ఏమీ లేదు. ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎంత ఇచ్చారు?

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- ఇంతకుముందు ఇచ్చిన ప్రకారంగా 10 వేలు ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్:- మీరు వెరిఫై చేసుకొని అడగాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఇది వాస్తవ విరుద్ధమైనది. 10 వేలు ఇచ్చారు, అది వారు తీసుకోలేదు.

మిస్టర్ స్పీకర్:- తీసుకోలేదని చెప్పండి..

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఒకరికి 5 లక్షలు ఇవ్వడం ఏమిటి? మరొకరికి 10 వేలు ఇవ్వడం ఏమిటి?

Mr. Speaker:- You can demand. 10 వేలు సరిపోదని నెమ్మదిగా అడగండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- 10 వేల రూపాయలు ఇవ్వబోయారు, తీసుకోలేదు.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- శ్రీ దుగ్గిరాల వెంకటరావుగారి భార్యామణికి 4-6-1991న 10 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది.

శ్రీ పి. నాగేశ్వరరావు:- 5 లక్షలు చొప్పున ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి. ఇక్కడ 10 వేలు ఇచ్చామని అంటున్నారు. దీనికి పాలసీ డెసిషను ఏమీ లేదా? వారి ఇష్టం వచ్చినట్లు ఇస్తున్నారు. కాల్పులు జరిగితే 10 వేలు ఎక్కడపడితే అక్కడ కలెక్టరుగారు ఇస్తున్నారు. కొన్నిచోట్ల 5 లక్షలు ఇచ్చారు. కొన్నిచోట్ల ఇళ్లకు నష్టపరిహారం ఇచ్చారు.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- కలెక్టరు అయినా ఇవ్వవచ్చు. అదీ గవర్నమెంటు డబ్బే. అంత తిరస్కారంగా మాట్లాడటం బాగుండలేదు. కలెక్టరు అయినా ఇవ్వవచ్చు, ఎవరైనా ఇవ్వవచ్చు, పాలసీ ప్రకారం ఇస్తారు.

Sri P. Nageswara Rao:- You cannot avoid it.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- పెద్దలు శ్రీ నాగేశ్వరరావుగారు అంటే గౌరవం ఉంది. వారు అంత తిరస్కారంగా మాట్లాడటం బాగుండలేదు.

మిస్టర్ స్పీకర్:- ఎక్స్‌గ్రేషియా 10 వేలు ఇవ్వలేదనేది తప్పు. ఇచ్చారని అన్నారు. మీరు ఇంకా కొంచెము ఎక్కువ కావాలని కోరుతున్నారు, మంచిదే You can make the request.

శ్రీ పి. నాగేశ్వరరావు:- డిస్క్రిమినేషను వద్దని వారిని కోరుతున్నాను. ఆయన నా పార్టీ వారు కాదు. ఆయన అందరికీ గౌరవమైన వ్యక్తి. స్వతంత్ర సమరయోధుడు. ఉన్న ఉద్యోగాన్ని పర్మనెంటు చేయాలని కోరాము, అది వారు ఆలోచించాలి. అట్లాగే 10 వేలు ఎక్స్‌గ్రేషియా కాదు. ఇతరులకు 5 లక్షల వరకు ఇచ్చారు, లక్ష రూపాయలు ఇచ్చారు మీ ఇష్టం వచ్చినట్లు. ఆయన కర్షకపరిషత్ ఛైర్మన్‌గా చేసారు. వారికి అదనంగా ఇవ్వడానికి అర్హుడే. ఆయన గతంలో మన శాసనసభ్యుడు. మీరు దయతో ఇతరులకు ఇచ్చిన బారామీటరుతో ఆయనకు కూడా ఇన్‌క్రీజుడ్ ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాము. What is wrong in it.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, వారు రిక్వెస్టు చేసారు. అందులో రెండు విషయాలు ఉన్నాయి. పరిశీలిస్తామని చెప్పాను. 1. ఎక్స్‌ట్రిమిస్టుల చేతులలో విధినిర్వహణలో చనిపోయిన వారు ఉన్నారు. వారు పోలీసులు, ఉద్యోగస్థులు. రెండవది - ఎక్స్‌ట్రిమిస్టుల చేతులలో చనిపోయిన సిటిజన్సు ఉన్నారు. రెండింటినీ రెండు దృక్కోణాలతో చూడాలి. ఆ విషయాలను పరిశీలిస్తున్నాము. ఈ రెండింటి గురించి మాట్లాడితే బాగుంటుంది. ఈ సమస్య పరిష్కారం కోసం తీవ్రంగా ఆలోచన చేస్తున్నాము.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- How long time you will take?

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- హౌ లాంగ్ టైం అంటే It is a policy decision. Not only of one man, we are thinking over that issue.

మిస్టర్ స్పీకర్:- ఆయనకు పర్మనెంటు ఉద్యోగం లేదు, టెంపరరీ ఉంది.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి.- ఏమి ఉందో నేను పరిశీలించాలి కదా అధ్యక్షా. ఇప్పుడు ఇక్కడే సమాధానం చెప్పాలని వారు నిలబడి అడిగితే ఎట్లాగ?

మిస్టర్ స్పీకర్:- మిమ్ములను సమాధానం చెప్పమని అనడంలేదు.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- ఇది ఈనాడు వచ్చిన సమస్యకాదు. ఎక్స్‌ట్రిమిస్టుల వల్ల ఇది ఈ రోజున వచ్చిన సమస్య కాదు. 10 సంవత్సరాలుగా ఉంది. తెలుగుదేశం పార్టీవారు అధికారం చేసినప్పుడు కూడా ఆ సమస్య ఉంది. అప్పుడు కూడా ఈ సమస్యలు జరిగాయి. అవన్నీ చూడాలి కదా. ఇప్పుడే సమాధానం చెప్పాలని నిలబడడం ఏమైనా బాగుందా? నేను పరిశీలిస్తాను అని చెప్పాను.

మిస్టర్ స్పీకర్:- హోం మినిష్టరుగారూ - ఇక్కడ సభ్యులు నా దగ్గర ఒక అప్లికేషను పెట్టారు. ఇందులో 2 ఇష్యూలు ఉన్నాయి. ఎక్స్‌గ్రేషియా పెంచడం గురించి, జాబ్‌ను పర్మనెంటు చేయడం గురించి. ఇవి మీరు పరిశీలించండి

డాక్టర్ ఎమ్ వి. మైసూరారెడ్డి:- ఇంకొక జి.ఓ. ప్రకారం ఇప్పుడు 25 వేలు ఇస్తున్నారు. పాత జి.ఓ. ప్రకారం ఆ రోజున వారికి 10 వేల రూపాయలు ఇవ్వవచ్చు, ఇచ్చి వేసారు. మళ్ళీ మార్చారు కనుక ఇప్పుడు చనిపోయిన వారికి 25 వేలు ఇస్తున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- శ్రీ దుగ్గిరాల వెంకట్రావుగారు మాజీ లెజిస్లేటరు. There are no two things. అని ఒక డెసిషను తీసుకున్నారు. ఆయన ప్రాణం పోయింది. కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు - పెనుగొండ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ చెన్నారెడ్డిగారు దురదృష్టవశాత్తు నక్సలైట్ల చేతులలో చంపబడ్డారు. అలాగే శ్రీ వెంకటరావుగారు కూడా. దయచేసి మీరు యూనిఫారం పాలసీ పెట్టుకొని చేయండి. ఈనాడు కొన్ని చోట్ల లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారు. పోలీసు కాల్పులలో చనిపోతే మీరు లక్ష రూపాయలు ఇచ్చారు. ప్రాణం పోతే మీరు ఈనాడు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి వెనుకాడుతున్నారంటే దురదృష్టం. మేము ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొని వెళ్ళాము. అది పరిశీలించాలని అంటున్నాము.

Mr. Speaker:- You have given a suggestion. వారు తొందరగా ఇప్పుడు ఎట్లాగ సమాధానం చెబుతారు?

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, దయచేసి వినండి. ముఖ్యమంత్రిగారు ప్రస్తుతం హౌసులో లేకపోయినా వారి ఛాంబరులో ఉన్నారు కనుక హౌసు ఎడ్జర్న్ అయ్యేలోగా వారు దయచేసి వచ్చి విశాలహృదయంతో ఎనౌన్సు చేయాలని మనవిచేస్తున్నాను. ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడిన వారి ప్రాణాలు పోయాయి. కనుక నక్సలైట్ల చేతులలో చనిపోయిన ప్రజా ప్రతినిధులకు కాని ఉద్యోగస్థులకు కాని పోలీసులకు, విధి నిర్వహణలో చనిపోయిన వారికి మీరు ఎక్స్‌గ్రేషియా ఇంకా ఎక్కువ ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్:- మనం అందరం అక్కడకు పోయి వారిని కలిసి తొందరగా పరిశీలించమని చెబుదాము. ముఖ్యమంత్రిగారు ఇక్కడనే ఉన్నారు. 10.10 ఉ.

Sri K. Vidyadhara Rao:- I am appealing the Chief Minister to announce ex-gratia. నేను అపీల్ చేయడం తప్పా?

మిస్టర్ స్పీకర్:- అపీల్ చేయడం కరెక్టు. ఎక్స్‌గ్రేషియా యింకా ఎక్కువ పెంచమని అడుగుదాము.

22-8-91 తేదీ నుండి వాయిదా వేయబడిన ప్రశ్న

## బలహీన వర్గాల గృహముల నిర్మాణము

25-

*3173-(కె)-సర్వశ్రీ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట), సిహెచ్. విద్యాసాగరరావు, ఎం. రఘుమారెడ్డి, పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ళ), పి. శంకరరావు, సి. నర్సిరెడ్డి (మక్తల్), వై. కృష్ణమూర్తి (పార్వతీపురం), కె. రామచంద్రారావు (కొల్హాపూర్), జి. అప్పల సూర్య నారాయణ, టి. జయప్రకాశ్ (తెర్నాం). సిహెచ్. రామచంద్రరావు (తాళ్ళరేవు), జి. వెంకటరెడ్డి, గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి), బి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు), ఎన్. రాఘవరెడ్డి, బి. వెంకటేశ్వరరావు, కె. రాములు (ఇబ్రహీంపట్నం), కె. బొజ్జి (భద్రాచలం):- కార్మిక గృహనిర్మాణ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1990-91లో బలహీనవర్గాలకు ఎన్ని గృహములు నిర్మించదలవారు; అందు నిమిత్తం కేటాయించిన మొత్తాలు ఎంతెంత;

(ఆ) ఇంతవరకు పూర్తి అయిన గృహములెన్ని; ఇంకు ఎన్ని పూర్తి కావలసియున్నది?

గృహనిర్మాణ శాఖామాత్యులు (శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి):- (అ) బలహీన వర్గాల వారి కోసం 1990-91 కార్యక్రమంలో మంజూరు చేసిన ఇళ్ల మొత్తం సంఖ్య 1,27,622. ప్రభుత్వ సబ్సిడీ నిమిత్తం సంవత్సరానికి బడ్జెట్‌లో మొత్తం రూ. 53.005 కోట్లను సమకూర్చి, బలహీనవర్గాల గృహ నిర్మాణ కార్యక్రమం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థకు విడుదల చేయడం జరిగింది.

(ఆ) ఇప్పటివరకు నిర్మాణం పూర్తి చేసిన మొత్తం ఇళ్ల సంఖ్య 1,72,348. 77,600 యిండ్లు నిర్మాణం పూర్తి అయినవి. 90-91 లో 76,652 యిండ్లు పూర్తి చేయవలసిన యిండ్లు.

శ్రీ టి. రాజేశ్వరరావు:- నేను మూడు సప్లిమెంటరీలు అడుగుతాను. వారికి మంత్రిగారు సమాధానం యివ్వాలి. బలహీనవర్గాల వారి కోసం 1990-91 కార్యక్రమంలో మంజూరు చేసిన ఇళ్ల మొత్తం సంఖ్య 1,27,622. అందులో 77,652 యిండ్లు యింకా నిర్మాణం పూర్తి చేయవలసి ఉంది అని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. 40 పర్సంటు యిండ్ల నిర్మాణము అయినది. యింకా 60 పర్సంటు యిండ్ల నిర్మాణం పూర్తి కావలసి ఉంది. ఈ మిగిలిన యిండ్ల నిర్మాణము ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? 1,27,622 యిండ్ల నిర్మాణానికి 1000 కోట్ల రూపాయల వరకు అవసరం ఉంటుంది. వీటి నిర్మాణానికి ఈ సంవత్సరము 53 కోట్ల రూపాయలు సమకూర్చింది ప్రభుత్వము. మిగిలిన సొమ్ము యివి పూర్తి కావడానికి ఏ విధముగా సమకూర్చుతారు? జిల్లాలలో బకాయీలు కడితే కాని యిండ్ల నిర్మాణం పూర్తి చేయమని ఆదేశాలు పంపిన మాట వాస్తవమేనా? వారు బకాయీలు కట్టడం లేదని యిండ్ల నిర్మాణము జరగడం లేదు. తుఫాను ఏరియాలో ఎన్ని యిండ్ల నిర్మాణము జరుగుతున్నది. మిగిలిన జిల్లాలకు ఎన్ని యిండ్లు కేటాయించినారు?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ప్రభుత్వ సబ్సిడీ నిమిత్తం 53 కోట్ల రూపాయలు యివ్వడం జరిగింది. మిగతా ఎమౌంట్ హడ్కో లోను యిస్తుంది. సైక్లోను ఏరియాలో 55,000 యిండ్లు తీసుకోవడం జరిగింది. బకాయీలు వసూలు చేయడం విషయంలో ఎవరైనా కడితే తీసుకోవడం జరుగుతున్నది. యిచ్చే వారి దగ్గరే తీసుకోవడం జరుగుతోంది. మిగతా యిండ్లు డిఫరెంట్ స్టేజ్‌లో ఉన్నాయి. ఆగష్టు నాటికి 15,479 యిండ్లు తీసుకోవడం జరుగుతున్నది. 1,72,000 యిండ్లు బ్యాక్‌లాగ్ హౌసెస్ ఉన్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు 1,87,000 యిండ్లు ఉన్నాయి. మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామారావుగారు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు వెళ్లి 15 వేలు యిండ్లు సైక్లోను ఏరియాస్‌కు యిస్తామని చెప్పారు. కాని వారు శాంక్షను చేయలేదు, ఎమౌంట్ విడుదల చేయలేదు. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత డబ్బు విడుదల చేయడం జరిగింది.

శ్రీ యం. రఘుమారెడ్డి:- మంత్రిగారి దగ్గర నుంచి సరియైన వివరణతో వస్తుందని అనుకున్నాము. పోస్టుపోను అయినటువంటి క్వశ్చనుకు తిరిగి అదే ఆన్సరు అయితే ఎట్లాగు? తమరే మా రెస్క్యూకు రావాలి అధ్యక్షా. గత ప్రభుత్వములో ఎన్ని యిండ్లు శాంక్షను చేసి ఉంటే మీ ప్రభుత్వము వచ్చిన తరువాత వాటి బాపతు ఎన్ని బ్యాక్‌లాగ్ ఉన్నాయి? హౌసింగు ప్రోగ్రాము

ప్రకారం జూను టు జూను తీసుకుంటారు· బడ్జెట్‌లాగ మార్చి టు మార్చి తీసుకోరు· గత ప్రభుత్వము కాలములో బ్యాక్‌లాగ్ శాంక్షను చేయకుండా ఎంత ఉంది? 1990–91 సంవత్సరానికి 53 కోట్ల రూపాయలు యిస్తున్నారు· మా జిల్లాలో కలెక్టరుగారు మీటింగు పెట్టినప్పుడు 25 వేలు యిండ్లు యిస్తున్నారని చెప్పినారు· ఆ లెక్కన చూస్తే 1,27,622 యిండ్లు ఎట్లాగు వచ్చినవి? ఎన్ని కంప్లీటు అయినవి, ఎన్ని ఉన్నాయి? What is the number of houses so far completed? యివి ఎన్ని సంవత్సరాలలో కంప్లీటు అవుతాయి? 1990–91 సంవత్సరములో ఎన్ని కంప్లీటు అయినవి? జిల్లాల వారీగా ఎక్కడెక్కడ నిర్మాణము చేసినారో ఆ వివరాలు చెబుతారా? పోయినసారి యిదే శాసనసభలో చెన్నారెడ్డిగారు 87,000 యిండ్లు యిస్తున్నామని ప్రకటన చేశారు· ఈ మంత్రిగారు 1,27,622 యిండ్లు 1990–91 కార్యక్రమంలో మంజూరు చేసినట్లుగా చెబుతున్నారు· అప్పటి ముఖ్యమంత్రిగారు హౌస్‌ను తప్పుదోవ పట్టించారా? ఈ మంత్రిగారు హౌస్‌నను తప్పుదోవ పట్టిస్తున్నారనుకోవాలా? ఈ వ్యత్యాసము ఎట్లాగు వచ్చింది·

మిస్టర్ స్పీకర్:– సీనియరు మెంబరు అయి ఉండి కూడా సప్లిమెంటరీ వేయడం రాదు ···

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– 3–10–89న 47,622 యిండ్లు రిలీజ్ చేయడం జరిగింది· 1–10–90న 35,000 యిండ్లు స్కీమ్‌నుకు సంబంధించినవి రిలీజ్ చేయడం జరిగింది· 4–1–91వ తేదీన 28,000 యిండ్లు రిలీజ్ చేయడం జరిగింది· 1991లో 20 వేల యిండ్లు – యింతకు ముందు మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామారావుగారు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు వెళ్ళినప్పుడు 15,000 యిండ్లు యిస్తామని వారు అక్కడ ఎనౌన్సు చేయడం జరిగింది· కాని ఆ తరువాత శాంక్షను చేయలేదు, ఎమౌంట్ రిలీజ్ చేయలేదు· ముఖ్యమంత్రి శ్రీ యన్· జనార్ధన్‌రెడ్డిగారు 4–1–91వ తేదీనాడు మీటింగు పెట్టి రిలీజ్ చేయడం జరిగింది· 20 వేల యిండ్లకు శాంక్షను చేయడం జరిగింది· ఎమౌంటు కూడా రిలీజ్ చేయడం జరిగింది· 53 కోట్ల రూపాయల సబ్సిడీ గవర్నమెంటు రిలీజ్ చేయడం జరిగింది· యిండ్ల ప్రొగ్రెస్‌ను బట్టి హడ్కో మని రిలీజ్ చేస్తుందని మనవిచేస్తున్నాను· సభ్యులు రఘుమారెడ్డిగారు డిస్ట్రిక్ట్ వైజ్ వివరాలు అడిగారు, మొత్తం లిస్టు వారికి పంపుతాను·

శ్రీ ఎం· రఘుమారెడ్డి:– 1990–91లో కంప్లీటయిన ఇండ్ల సంఖ్య ఎంత? జిల్లాలవారీగా చెప్పండి· 10·20 ఉ·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– చెప్పమంటే చెబుతాను· లేక లిస్టు పంపమంటే పంపుతాను·

మిస్టర్ స్పీకర్:– నాట్ నెసెసరీ, పూర్తి సమాధానము వచ్చింది·

శ్రీ పి· ఇంద్రారెడ్డి:– 1990–91 సంవత్సరం కోసము మినిష్టరుగారు రూరల్ హౌసింగ్ కోసము లక్ష 24 వేల ఇండ్లు చేశామన్ని అన్నారు· పర్మనెంటు హౌసింగ్ కోసము మొత్తం రాష్ట్రములో ఎన్ని వేల ఇండ్లు మంజూరు చేశారు? ఈ రాష్ట్రములో ఈ ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తరువాత, అపోజిషన్ శాసనసభ్యులకు ఆయా నియోజకవర్గాలలో జిల్లా మంత్రి కోటా 50 శాతమని, ముఖ్యమంత్రిగారి కోటా 20 శాతం అని జి·ఓ·ను ఇష్యూ చేశారు· అది తప్పండి· ఆ జి·ఓ·ను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను· అర్బన్ హౌసింగ్ ప్రోగ్రాములో 1990–91లో ఎన్నిన ఇండ్లు మంజూరు చేశారు? 1992 సంవత్సరములో ఎన్ని ఇండ్లను మంజూరు చేయ బోతున్నారు·

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అర్బన్ హౌసింగ్ గురించి సుమారుగా 1990-91లో 35 వేల ఇండ్లు తీసుకోవలెనని, 1991-92లో 35 వేల ఇండ్లు తీసుకోవలెనని వుంది. వారు 50 శాతం ఎం.ఎల్.ఎ. కోటా, 30 శాతం ఇంచార్జి మినిష్టరు కోటా 20 శాతం సంబంధించిన మినిష్టరు కోటా, సి.ఎం.గారి కోటాకు సంబంధించిన జి.ఓ.ను కాన్సెల్ చేయాలని అన్నారు. అది ఏ ప్రతిపక్ష ఎం.ఎల్.ఏ.లకు లేదని మాత్రం మా ఉద్దేశం కాదండి. అక్కడక్కడా ఎవరికయితే ఇబ్బంది వుంటుందో ఎవరయితే ఎం.పి.లు గానీ అక్కడుండే మండల్ ప్రెసిడెంట్లు గానీ హరిజన గిరిజనులు గానీ వచ్చి అడిగితే వారికి ఇవ్వడం జరుగుచున్నది. కాని అది కాన్సెల్ చేయడం జరగదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- ఈవాళ అర్బన్ ఏరియాలో స్కీట్స్ లేవు. అర్బన్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ పెట్టినప్పటికీ, అర్బన్ ఏరియాలో ఇండ్లను కట్టుకోలేకపోతున్నారు. ఈ మధ్య ప్రభుత్వమొక రిలాగ్జేషన్ ఇచ్చింది. అర్బన్ ఏరియా కాంప్లెక్స్ దగ్గర కూడా కట్టడానికి అవకాశాన్ని ఇస్తూ శ్రీకాకుళం జిల్లాలో ఆవేళ మేము 800 ఇండ్లకు శాంక్షన్ చేశాము. డబ్బులు కూడా కట్టేశారు. అవి ఇంతవరకు పెండింగులో వున్నాయి. ఆ 800 ఇండ్లు కట్టడానికి చర్యలు తీసుకుంటారా?

మత్స్యకారులకు ప్రత్యేకంగా ఆనాడు ఎన్.టి. రామారావుగారు ఇండ్లు ఇచ్చారు. ఈ రోజు మత్స్యకారులకు ఇండ్లు ఇస్తారా? 50 శాతం ఇవ్వడం అనేది అన్‌డెమొక్రాటిక్ అవుతుంది. అటువంటి పరిస్థితిలో ప్రతియొక్కరికి ఇండ్లు కట్టడానికి అవకాశములేనటువంటి నికృష్టమైన స్థితిలో ఎం.ఎల్.ఎ.ను పెట్టడం గౌరవప్రదం కాదు. అది రిలాక్స్ చేస్తారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- వారు శ్రీకాకుళం జిల్లా అర్బన్ ఏరియా హౌసింగ్ గురించి చెప్పారు. అది పరిశీలన చేస్తాను. చాలామటుకు బ్యాక్‌లాగ్ హౌసింగ్ ప్రోగ్రాములున్నాయి. గత ప్రభుత్వములో ఎమౌంటు మంజూరు చేయకుండా, ఇండ్ల కార్యక్రమం తీసుకున్నారు. అయినప్పటికీ కూడా గత ప్రభుత్వము చేసిందనేది లేకుండా, ఏ ప్రభుత్వమయినా, ఇండ్ల కార్యక్రమం తీసుకొన్నప్పుడు, వాళ్ళు రిలీజ్ చేశారా లేదా, ఇండ్లు తీసుకున్నారా లేదా అనే ఉద్దేశము లేకుండా, ఎవరయినా బలహీనవర్గాలు హరిజన గిరిజనులు ఆర్థికంగా వెనుకబడిన వారున్నారనే ఉద్దేశముతో ఆ ప్రభుత్వము చేసినప్పటికీ, మేము గౌరవిస్తూ, లక్షల ఇండ్లు మేము వచ్చిన తరువాత చేయడం జరిగింది. వాళ్ళు లక్ష 27 వేల ఇండ్లు ఏవిధంగా తీసుకోవడం జరిగిందని అడిగారు. సెమీ పర్మనెంట్ రూరల్ హౌసింగ్ 30,100 రూరల్ పర్మనెంట్ హౌసెస్ 67,292 అర్బన్ పర్మనెంట్ హౌసెస్ 1,430. ఇవి మెయిన్‌గా గ్రామపంచాయితీవి. మునిసిపాలిటీవి కావు. స్కైక్లోన్ 35 వేల ఇండ్లు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో 10 వేలు ఇండ్లు తీసుకోవడం జరిగింది. మొత్తం 1,25,622 ఇండ్లు 1990-91కు తీసుకోవడం జరిగింది. మొత్తం ఎమౌంటు రిలీజ్ చేయడం జరిగింది.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ:- మత్స్యకారుల గృహ విషయం ఏమిటి?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- నేను వేరుగా వారికి రిప్లయి ఇస్తాను; కనుగొన్న తరువాత;

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:- ఇండ్ల కాలనీల శాంక్షన్ విషయంలో మంత్రులకు వాటాలు, ముఖ్యమంత్రికి వాటాలు - ఇష్యూ చేసిన జి.ఓ. ప్రకారం మొత్తం జిల్లాలో శాంక్షన్ అయిన ఇండ్ల కోటాలు ఏవయితే వున్నాయో వాటిని సడలిస్తూ జి.ఓ.ను కాన్సెల్ చేస్తారా? లేదా?

గతములో చేతి వృత్తుల వారికి, మత్స్యకారులకు కానీ, చేనేత కార్మికులకు గానీ, నాయీ బ్రాహ్మణులకు గాని తెలుగుదేశం ప్రభుత్వంలో ఆనాడు రిజర్వేషన్ ఏర్పాటు చేశారు. అవి ఇప్పుడు మీరు పూర్తిగా తీసివేశారు. వారిని పునరుద్ధరిస్తారా లేదా? వెంటనే చర్యలు ఎప్పుడు తీసుకుంటారు? ఈ ముగ్గురకు ఇండ్ల కాలనీలు కట్టడానికి మీరిచ్చిన 8 వేలు సరిపోవడంలేదు. దాన్ని పెంచే ప్రతిపాదన వుందా? ఆ కాలనీలలో సివిక్ అమెనిటీస్, రోడ్లు, మంచినీరు గాని, బావులు గానీ తెలుగు దేశం ప్రభుత్వము ప్రొవయిడ్ చేసింది. వాటిని ఇప్పుడు మొత్తం మానివేశారు. అవి తిరిగి పునరుద్ధరిస్తారా లేదా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– మొత్తం ఇండ్లలో 50 శాతం ఎస్.సి.లకు, 10 శాతం ఎస్.టి.లకు, 30 శాతం బి.సి.లకు, 10 శాతం ఓ.సి.లకు వుంది. 10 శాతం బి.సి. కోటాలో వచ్చిన దానిలో వారు చెప్పినది తీసుకుంటాము. వారు జి.ఓ.ను విత్‌డ్రా చేయాలని కోరుతున్నారు. గత ప్రభుత్వములో తెలుగుదేశం ప్రభుత్వ విషయం మాకు తెలుసు. ఎందుకంటే మాకు అనభవాలున్నాయి. వారు ఎక్కడయితే ఎం.ఎల్.ఏ.లు వుండరో వారికి ఇస్తూ వుండిరి. వేరే వారికి అటువంటిది ఏదీ కాకుండా వుండే. దానికి నేను మనవిచేసేది ఏమిటంటే . . .

(ఇంటరప్షన్స్)

పచ్చ చొక్కా వేసుకొన్న వారికి తెలుస్తుంది. తెలుగుదేశం ఎం.ఎల్.ఎ. రెప్రజెంట్ చేసినా, వేరే ప్రతిపక్ష ఎం.ఎల్.ఎ. రిప్రజెంట్ చేసినా, ఇతర నాయకులు చేసినా, ఇతర నాయకులు చేసినా అందరిది కన్సిడర్ చేయడం జరుగుతుంది. ఈ జి.ఓ. చాలా రీజినబుల్‌గా వుంది. అందరూ ఎప్రిసియేట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ వై. క్రిష్ణమూర్తి:– మంత్రిగారు 1990–91 సంవత్సరానికి కోటి 27 లక్షలు మంజూరు చేసినట్లు, మరియు కోటి 25 లక్షలు చేసినట్లు పూర్తి అయినట్లుగా కూడా చెప్పారు. అయితే ముఖ్యంగా విజయనగరంజిల్లాలో పార్వతీపురం మునిసిపాలిటీకి ఒక ఇల్లు కూడా ఇవ్వలేదు. వారికి పట్టాలు కూడా వున్నాయి. డబ్బు కూడా కట్టి వున్నారు. 600–800 మంది డబ్బు కట్టి వున్నారు. ఆ విషయం మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– వారిచ్చిన ఇన్‌ఫర్మేషన్ తీసుకొని, నేను వారికి పాసాన్ చేస్తాను.

శ్రీ ముత్యంరెడ్డి (దొమ్మాట):– అధ్యక్షా, మా దగ్గర ముగ్గురు ఎం.ఎల్.ఏలు ఉన్నారు. నంది ఎల్లయ్యగారు కూడ కాంగ్రెస్‌లో గెలిచారు. మా మెదక్‌లో మా ఇళ్ళు ఎందుకు కట్ చేశారు?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.ను గురించి వారిని గురించి కూడ చెబుతాను. పరిష్కరిస్తాను.

శ్రీ డి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, చేనేత కార్మికులకు హౌసెస్ శాంక్షన్ చేశారు. ఇళ్ళు కొన్ని కట్టారు. వారికి ఫండ్సు ఇంకా రిలీజు చేయలేదు. హౌసెస్ కంప్లీటు చేశారు. పూర్తి చేయడానికి డబ్బులు ఎప్పుడు రిలీజు చేస్తారు? రెండవది స్కోప్ డొంక్షన్ డౌండిడు స్థానంలో 20 వేల ఇళ్ళు ఆ రోజు ఎలక్షన్ స్టేజులో వచ్చింది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న

ఎన్.టి. రామారావుగారు అప్పుడు టూర్ కాన్సిల్ చేసుకుని అక్కడికి పోయి శాన్‌క్షన్ చేశారు. మళ్లీ టూరు కంటిన్యూ చేశారు. పద్నే లోపల ఓడిపోవడం జరిగింది. అంతేగాని చేయకుండా కాదు. మీరు చేసింది కాదు. 11 లక్షల ఇళ్లు కట్టించాము మేము. అది గుర్తు పెట్టుకోవాలి. మీ చెన్నారెడ్డి కాదు, జనార్ధనరెడ్డి కాదు. వారు కట్టించినవి కాదు అవన్నీ కూడ. అదే విధంగా స్కైక్లోను డామేజిదుకి ఇళ్లు చేశారు, ఒంగోలులో ఫండ్సు రిలీజు చేశారు; పది వేలు. అవి నిజంగా ఎఫెక్టు అయిన వారికి కాకుండా మీ కార్యకర్తలకు ఇచ్చారు. ఆ రోజు డామేజి క్రింద 500 రూపాయలు ఇచ్చారే ఆ లిస్టుకి ఈ లిస్టుకి టాలీ కావడం లేదు. ఈ 10 వేలు ఇళ్లు అధికారం మీ ఇష్టము వచ్చినట్లు చేసుకున్నారు. ఆ రోజు కష్టపడిన వారికి ఇవ్వలేదు. దానిని గురించి మీరు ఏమి చేస్తారు? మూడవది మినిష్టరు కోటాకి హైకోర్టులో స్టే వచ్చింది. స్టే వచ్చినా లెక్క పెట్టకుండా శాన్‌క్షన్ ఇస్తున్నారు. ఏ యే కాన్‌స్టిట్యుయన్సీల నుంచి ఇళ్లు ఇచ్చారు, మినిష్టరు కోటా క్రింద? హవుసింగ్ బోర్డు ఛైర్మన్ క్రింద? లిస్టు బయటపెట్టండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– చేనేత కార్మికుల గురించి చెప్పారు. 10,365 ఇళ్లు తీసుకోవడం జరిగింది. అందులో 8,673 ఇళ్లు పూర్తి అయ్యాయి. 1,692 మిగిలి ఉన్నాయి. అధ్యక్షా, అవి కూడ పూర్తి చేస్తాము. రామారావుగారు తుఫాను వచ్చినప్పుడు అక్కడకు పోయి అక్కడ ఎనౌన్సు చేయడం జరిగింది అని చెప్పారు. ఎనౌన్సు చేయడం జరిగింది, వారు డబ్బు రిలీజు చేయలేదు. శాన్‌క్షన్ చేయలేదు. మేము వచ్చిన తరువాత వారు చేసింది కూడ గౌరవించి ఎమవుంటు రిలీజ్ చేయడం జరిగింది. ఎవర్నైతే దీంట్లో ఉన్నారో వారికి కేటాయించాము. బాక్‌లాగ్ సుమారు లక్షా 80 వేలు ఇళ్లు ఉన్నాయి. అవి కూడ పూర్తి చేస్తున్నాము.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– చేయడంలేదు, ఇప్పుడు ఆపేశారు.

శ్రీ కె. బుజ్జి:– అధ్యక్షా, ఖమ్మంజిల్లాలో భద్రాచలం నియోజకవర్గం మొత్తం ఫ్లడ్ వస్తే మొత్తం గ్రామాలు అన్నీ కూడ ముంపుకు గురి అయిపోయి అక్కడ ఎస్.సి.లు గాని ఎస్.టి.లు గాని మొత్తం వారు వరదకి దెబ్బతీయడం కనీసం వారు చిన్న చిన్న టాపేరాలు కట్టుకునే పరిస్థితిలో లేరు. భద్రాచలం నియోజకవర్గానికి పైనుంచి వరద గోదావరి, పేలేరు, శబరి మొత్తం ముంపుకి గురిఅయి ఉన్నాయి. కాబట్టి ఎస్.సి.లను, ఎస్.టి.లను, బి.సి.లను ఈ మూడు జాతుల వారిని ఆదుకోడానికి మీరు ఏమి చేస్తారు?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– పాత ముఖ్యమంత్రిగారు ఎనౌన్సు చేసిన వాటికి రామారావుగారు ఎనౌన్సు చేసిన వాటికి ఇప్పుడున్న ముఖ్యమంత్రిగారు 20 వేల స్కైక్లోన్ హవుసెస్‌కి శాన్‌క్షన్ చేయడం జరిగింది. ఖమ్మం గురించి చెబుతున్నారు, వారు డిటేల్సు ఇచ్చినట్లయితే తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):– ఇప్పుడు సాధారణంగా మన రాష్ట్రంలో ఫైర్ ఏక్సిడెంట్సు పేదల ఇళ్లలోనే జరుగుతున్నాయి. మీరు కోటాలు ఇస్తున్నారు. అట్లాకాకుండా గృహ నిర్మాణ మంత్రిగారు ఇచ్చే ఈ పెర్సంట్‌లకే పోతూ ఉంటుంది. ఫైర్ ఏక్సిడెంట్లు జరిగినవాటికి ప్రత్యేకంగా కేటాయించి ఇస్తేనే గాని చాలవు. మీరు వేటిని సపరేటుగా కేటాయింపులు చేస్తారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఇందిరా రోజ్‌గార్ పథకం క్రింద కొన్ని యిళ్లు కట్టడానికి ప్లానులో ఏర్పాట్లు చేయడం జరుగుతోంది. ఈ విషయంలో ఎక్కువ సంఖ్యలో

అప్లికేషన్స్ పెండింగులో ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగారితోను, దానికి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తున్నాము.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, about the programme of Housing in the State, this Government has been totally ineffective and incompetent. The Policy of Housing itself has been revoked. The Government announcements have not been implemented on ground. Besides, the distribution of Houses also and that policy is also being done on partisan basis. In protest of the Government's policy, and not taking any action, we and our party stage a walk out Sir.

(TDP Members staged a walkout)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, అసలు యీ గవర్నమెంటు వచ్చిన తరువాత మేము కోరాము. యీ హవుసింగు ప్రోగ్రాము తెలుగుదేశం పార్టీవారు మొదలుపెట్టింది కొనసాగించండి అని అడిగాము. మీరు వినలేదు. ఇప్పుడు యీ ప్రభుత్వం వారు ఒక లక్షా డబ్బయివేల యిళ్ళు కట్టామంటున్నారు. That is subject to verification. When I asked the C.M., through you Sir, and request him to change the policy? he said he would consider. మీ సి.ఎల్.పి.లో కూడా కమిటీ ఛైర్మన్, సభ్యులు యీ హవుసింగు కోటాలో వాటాలు కావాలంటున్నారు. అటువంటి పరిస్థితులలో ఓపెన్‌గా 1000 యిళ్ళలో 100 యిళ్ళు వచ్చే పరిస్థితి కూడా కనపడడంలేదు. అందువల్ల మేము ముఖ్యమంత్రిగారి, హవుసింగు మంత్రిగారికి యిచ్చే కోటాలో కొన్ని యిళ్ళు మాకు కావాలని అడిగాము. అది కూడా జరగలేదు కాబట్టి మేము దానికి నిరసనగా యీ సభనుంచి వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.కి చెందిన గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ పి. రామయ్య:- యీ హవుసింగు ప్రోగ్రాములో చాలా అవకతవకలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగారు, హవుసింగు మంత్రిగారు కూడా వారి కోటాలు తీసుకొంటున్నారు. ఎం.ఎల్.ఏ లకు సంబంధిత నియోజకవర్గాలలో ఉన్నవారికి కూడా వారు చెప్పిన వారికి గాని యీ యిళ్ళు రావడంలేదు. అందువల్ల నియోజకవర్గములోని ప్రజలలో చాలా అసంతృప్తి పెరుగుతోంది. ఇప్పుడు కాంగ్రెసు పార్టీవారు తమ యిష్ట ప్రకారం చేసుకోవడానికి జి.ఓ.లు యిష్యూ చేస్తున్నారు. ఇప్పుడు శాసనసభ్యులకు విధిగా యీ హవుసింగు ప్రోగ్రాములో భాగస్వాములుగా జిల్లా కమిటీలలో మండల్ కమిటీలలో చేయాలని మేముకోరినా ముఖ్యమంత్రిగారు, హవుసింగు శాఖామంత్రిగారు ఏమీ సమాధానం యివ్వలేదు కాబట్టి మా పార్టీ తరఫున మేము యీ సభనుంచి వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.(ఎం.) పార్టీకి చెందిన గౌరవసభ్యులు వాకౌట్ చేసారు.)

శ్రీ సి. నర్సిరెడ్డి:- అధ్యక్షా, శాసనసభ్యులు తమ నియోజకవర్గములలో ఉన్న బీదవారికి గవర్నమెంటువారు కట్టిన యిళ్ళను ఒక్కటికూడా యిప్పించలేకపోతున్నారు. దానికి కారణం,

సంబంధిత మంత్రులు, ముఖ్యమంత్రిగారికి కోటాలు ఉంటున్నాయి. ఈ కోటాల బెడదను తప్పించమని మేము చెబుతున్నాము. ఎం.ఎల్.ఏ.లతో బాటు మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా యీ హౌసింగు స్కీమ్సులో పాలుపంచుకొని యిళ్లు కావాలనడం శోచనీయం. అది సమంజసంకాదని మనవిచేస్తున్నాను. మామాటను యీ ప్రభుత్వం పెడచెవిని పెడుతున్నది కాబట్టి మా పార్టీతరఫున వాకౌట్ చేయడం జరుగుతున్నది.

(వాకౌట్ చేశారు.)

Smt. Christine Lazarus (Nominated):- Sir, May I request the Hon'ble Minister to confirm atleast 5% of these Houses for Weaker Section i.e., Christian Community and Mr. Speaker Sir, May I know as to what could be the allotment of our quota i.e., according to my representation?

Mr. Speaker:- Yes - that comes under minority also.ఇప్పుడు సభ్యులు అడుగుతున్నది ఏమిటంటే యీ హౌసింగు స్కీములలో మైనారటీ వర్గమునకు సంబంధించి ఏమైనా యిళ్లు యిస్తున్నారా అని మంత్రిగారిని అడుగుతున్నారు. దానికి మంత్రిగారు సమాధానం చెబితే సరిపోతుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- మైనారిటీల క్రింద బి.సి. కమ్యూనిటీల తరఫున యిళ్లు వారికి వచ్చే నిష్పత్తి ప్రకారం కేటాయించడం జరుగుతున్నదని మనవిచేస్తున్నాను. అయినా సభ్యులు చెప్పిన విషయాల మీద నేను పరిశీలన చేయిస్తాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- అధ్యక్షా, నేను ప్రభుత్వ చేతలకు నిరసనగా సభనుంచి వాకౌట్ చేస్తున్నాను. ఇప్పుడు రూపాయి విలువ చాలా విలువైనది. ఈ హౌసింగు ప్రోగ్రాము క్రింద యిస్తున్న డబ్బు లెట్రిన్సును, బాత్‌రూములను కట్టడానికి సరిపోవడంలేదు. అవి లేకుండా యిళ్లు కడుతున్నారు. తరువాత వాటిని కట్టుకోవడం అంటే చాలా యిబ్బందులు పడాలి. డబ్బు ఖర్చు కూడా ఎక్కువ అవుతుంది. కాబట్టి గృహనిర్మాణ శాఖామంత్రిగారు ముందు కట్టబోయే యిళ్లకు బాత్‌రూమ్స్, లెట్రిన్స్ కట్టుకోవడానికి గాను డబ్బు అదనంగా కేటాయిస్తూ స్కీములు తయారుచేయించవలసిందిగా కోరుతున్నాను.

شری سید سجاد :- ویکر سیکشن کے ھاؤزنگ بورڈ میں مائنارٹیز بھی شامل ہیں۔ لیکن انھیں گھر الاٹ کرنے کے تعلق سے منسٹر صاحب کوئی واضح جواب نہیں دیئے ہیں اسلئے میں اور میری پارٹی واک آوٹ کرتی ہے۔

( ایم آئی ایم ممبرس چلے گئے )

مسٹر اسپیکر :- میرے حلقہ مادھوراؤ کے تعلق سے پوچھنے والا تھا لیکن آپ بہت جلد واک آوٹ کردیئے ہیں۔

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, యీ వాకౌట్స్ మేము ఎందుకు చేస్తున్నామనేది అధికారులు ఏమీ ఆలోచించడంలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గత ప్రభుత్వం ప్రారంభించిన హౌసింగు ప్రోగ్రామ్స్ పూర్తి చేయడానికి గాని కొత్తగా ఏమీ భూములు ఎక్వయిర్ చేయడంలేదు. ఇప్పుడు యీ కట్టిన యిళ్లలో మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు కూడా వారి కోటాలు ఫిక్స్

చేసుకోవడంవల్ల యీ సంబంధిత శాసనసభ్యులకు వారి నియోజకవర్గాలలోని బీదవారికి యిళ్ళు యిప్పించడానికి ఆస్కారం లేకపోతున్నది. అట్లాగ ఎందుకు చేస్తున్నారని మేము యిక్కడ అడుగుతుంటే ప్రభుత్వం తరఫునుంచి ఎవరూ బాధ్యత తీసుకొని సమాధానం చెప్పడంలేదు. గత ప్రభుత్వము వారు తలపెట్టిన స్కీములను పూర్తిచేసి బీదవారికి యిళ్ళు కట్టి యిస్తామని చెప్పి యిక్కడ ప్రజలకు కూడా ఎవరూ హామీ యివ్వలేకపోతున్నాము. మేము చెప్పిన మాటలు యీ ప్రభుత్వం ఆలోచన చేయడంలేదు కాబట్టి మా పార్టీ తరఫున మా సభ్యులు యీ సభనుంచి వాకౌట్ చేస్తున్నాము.

(బి.జె.పి.కి చెందిన గౌరవ సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):– అధ్యక్షా, యీ హవుసింగు స్కీములకు ప్రభుత్వం కావలసిన నిధులు కేటాయించడంలేదు. మీరు చేస్తున్న పనులు ప్రజలకు చాలా అసంతృప్తి కలుగజేస్తున్నాయి. రూరల్ ఏరియాలలో 8,000 రూపాయలు అర్బన్ ఏరియాలలో 12,000 రుపాయలు యీ హవుసింగు ప్రోగ్రాము క్రింద యిళ్ళు కట్టుకోవడానికి యిస్తున్నారు. కాని ఆ డబ్బు ఏమీ సరిపోవడంలేదు. కాబట్టి రూరల్ ఏరియాస్‌లో 12,000 రూపాయలు, అర్బన్ ఏరియాస్‌లో 16 వేల రూపాయలు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. మేము ఎంత అడిగినా మంత్రిగారు సరియైన సమాధానం యివ్వలేదు కాబట్టి వెంటనే యీ కార్యక్రమాలను పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, యీ హవుసింగు స్కీములలో ఏర్పాటు చేసిన కోటాల విషయంలో యింతకుముందు గౌరవసభ్యులు మాట్లాడారు. 50 శాతం ముఖ్యమంత్రిగారికి, 20 శాతం సంబంధిత మంత్రిగారికి వారు చెప్పిన వారికి యివ్వాలనేది ఉన్నది. గత ప్రభుత్వం అనుభవాన్ని బట్టి యీ కోటాలు ఫిక్స్ చేయడం జరిగింది. ఎందుకంటే గత ప్రభుత్వంలో పచ్చ చొక్కాలు వేసుకొనేవారికందరకూ కూడా యీ యిళ్ళు యిచ్చేవారు. కాని యీ ప్రభుత్వం ప్రజలు చెప్పిన విధంగా బలహీనవర్గాల ప్రజలకు యీ యిళ్ళు యివ్వడానికి గాను ముఖ్యమంత్రిగారికి, సంబంధింత హవుసింగు మంత్రిగారికి యీ కోటాలు ఫిక్స్ చేయడం జరిగింది. మేము అసలు యిళ్ళు ఏమీ కట్టలేదని సభ్యులు అంటున్నారు. కాని 1991 సంవత్సరంలో 21,651 యిళ్ళు, నిర్మాణం చేసాము. తరువాత జూన్ 91 సంవత్సరం నాటికి 22,715 యిళ్ళు, జూలై 1991 నాటికి 18,155 యిళ్ళు ఆగష్టు 1991 నాటికి 15,491 యిళ్ళు తరువాత ఏప్రిల్ నుంచి ఆగష్టు వరకూ లక్షా ఇరవై వేల యిళ్ళు కట్టడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చాక బలహీనవర్గాల గృహనిర్మాణం 10·50 ఉ.
కార్యక్రమం క్రింద ఎంతో ప్రాధాన్యత ఇస్తూ, హరిజనులకు, గిరిజనులకు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు – మరి గత ప్రభుత్వం సుమారుగా 1,87,644 ఇళ్ళు కొద్ది డిఫరెంట్ షేప్‌లో సాంక్షన్ అయిన కొన్ని ఇళ్ళు సరిగా చేయక వదిలేసినవి ఉన్నప్పటికి కూడా బలహీనవర్గాలను దృష్టిలో పెట్టుకొని మేము అవి తీసుకోవడం జరిగింది. మరి 15 వేల ఇళ్ళు సైక్లోన్ సందర్భముగా – వారు ప్రకాశం, నెల్లూరు జిల్లాలో 15 వేల ఇళ్ళు ఇస్తే, వారు సాంక్షన్ చేస్తే ఈ ముఖ్యమంత్రిగారు అది కూడా సైక్లోన్‌లో ఎఫెక్టు అయిన వారు కనుక వారు చెప్పిన దానిని కూడా గౌరవించి బ్రాడ్ మైండెడ్‌గా అవి కూడా సాంక్షన్ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 1990 నుంచి ఇప్పటివరకు ఎన్ని ఇళ్ళు కట్టారు అంటే 1·72 లక్షల ఇళ్ళని చెప్పడం జరిగింది. ఆ లెక్కన ఎక్కువ ఇళ్ళు, గృహనిర్మాణ కార్యక్రమం చేస్తున్నామనే ఉద్దేశంతోనే అది ప్రజల మైండ్ డైవర్టు చేయాలనే ఉద్దేశంతో వారు వాకౌట్ పోవడమే కాని వేరే ఉద్దేశం కాదని నేను మనవిచేస్తున్నాను. జె.కె. రెడ్డిగారు చెప్పారు. ముఖ్యంగా ఎమ్.ఐ.ఎమ్. సోదరులు వాకౌట్

ప్రేస్తూ వెళ్లిపోయారు. నేను మనవి చేసేది ఇది మున్సిపల్ కార్పొరేషన్‌లో వస్తుంది, అర్బన్ హౌసింగ్‌లో వస్తుంది, వారికి తెలుసో లేదో తెలుగు, అది అర్బన్ హౌసింగ్‌లో ఓ.డి.ఏ. స్కీమ్స్ క్రింద హైదరాబాదు సిటీలో మున్సిపల్ కార్పొరేషన్ తరుపున గృహనిర్మాణలు సజ్జాద్‌గారి కానిస్టిట్యుయన్సీలోను, మస్కతిగారి కానిస్టిట్యుయన్సీలోను, ఈ కానిస్టిట్యుయన్సీలలో గృహనిర్మాణ కార్యక్రమాలు చేసబడ్డం జరిగింది; చేపడుతున్నామని మనవిచేసున్నాను. కొద్దిగా ఎమౌంట్ తక్కువ ఉందని చెప్పారు. ఇప్పుడు రు. 8 వేలు, రు. 12 వేల గురించి చెప్పడం జరిగింది. దాని గురించి ఏను ఆలోచన చేసి పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను. తరువాత చేనేత కార్మికులు, బీడీ కార్మికుల గురించి గృహ నిర్మాణ కార్యక్రమం తీసుకుంటూనే ఉన్నామనీ మనవిచేస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు

### సర్వీసులపైను చార్జీలకిచ్చు మినహాయింపును తగ్గించుట

160ఎ–

*5445–సర్వశ్రీ టి. రాజేశ్వరరావు, వి. జయపాల్ (పర్కాల్), టి. బాల్‌రెడ్డి, ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్), సిహెచ్. విద్యాసాగరరావు:– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) సర్వీసులపైను ఛార్జీల రాయితీని రూ. 40,000/– ల నుండి రూ. 10,000/– లకు తగ్గించిన విషయం నిజమేనా?

(ఆ) దీనివల చిన్నతరహా పారిశ్రామికవేత్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం కూడా నిజమేనా?

(ఇ) చిన్నతరహా పారిశ్రామికవేత్తలకు సహాయపడేందుకు రాష్ట్రప్రభుత్వం మరల ఈ నిర్ణయాన్ని సమీక్షిస్తుందా?

ముఖ్యమంత్రిగారి తరఫున కోర్టులు, న్యాయశాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):– (అ) అవునండి.

(ఆ) ప్రతీ సర్వీసుకు రూ. 40,000/–ల స్థాయివద్ద రాయితీని కొనసాగించాలనీ అభ్యర్థనలు అందాయి.

(ఇ) ఈ విషయాని పరిశీలించడం జరుగుతున్నది.

శ్రీ టి. రాజేశ్వరరావు:– ఇప్పుడు మన రాష్ట్ర ప్రభుత్వం వారు చిన్న పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని ప్రతిసారి చెపుతూ ఉన్నారు. ప్రతి మీటింగులో కూడా అదే విషయం చెపుతూ ఉన్నారు. మరి ఈ చిన్న పారిశ్రామికవేత్తలు స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌ను కాని, ఇతర ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్‌ని కాని అప్రోచ్ అయినప్పుడు వారి ఎస్టిమేట్స్ అన్నీ వారు గతములో వేసుకున్నారు. వారి అభిప్రాయం ఉండినది రు. 40 వేల వరకు ఎలక్ట్రిసిటీ రాయితీ ఎస్టిమేట్స్,

సర్వీస్ లైన్ రాయితీ వస్తుందని చెప్పి ఒక అంచనాతో వారు ఎస్టిమేట్స్ వేసుకున్నారు. ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్‌కి కూడా అదే రకంగా ఆ ఎస్టిమేషన్‌తో రు. 40 వేల రాయితీ వస్తుందని చెప్పి వారికి సాంక్షన్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రు. 40 వేల రాయితీ కాకుండా రు. 10 వేల రాయితీ అనే ఒక నిర్ణయం వల్ల రు. 30 వేల తేడా వచ్చింది. ఒక మామూలు చిన్న తరహా పారిశ్రామికవేత్తకు రు. 30 వేలు వేరియేషన్ వాని ప్రాజెక్టు కాస్ట్‌లో వచ్చినట్లయితే అది ఎక్కడినుంచి తేగలుగుతాడు, అసలు తెచ్చే అవకాశం ఉందా? ఇది మరి ప్రభుత్వం ఎందుకు ఆలోచించలేదో? పెద్ద పెద్ద పారిశ్రామికవేత్తలకు ఎన్నో రాయితీలు ఇచ్చినప్పుడు చిన్న పారిశ్రామికవేత్తల విషయములో ఈ ప్రభుత్వానికి ఈ రకమైన ఆలోచన ఎందుకు వచ్చిందో, క్వశ్చన్ 'బి' లో నేను అడిగాను. చిన్నతరహా పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా అంటే దానికి అభ్యర్థనలు వచ్చాయని చెప్పి అన్నారు. ఈ అభ్యర్థనలు వచ్చిన విషయములో వారు ఇబ్బందులకు గురవుతున్న విషయం ప్రభుత్వం పునరాలోచించడం జరుగుతుందని చెప్పి అన్నారు. గౌరవనీయ మంత్రిగారికి నేను మనవి చేస్తున్నాను. తప్పకుండా ఈ విషయంలో హామీ ఇవ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే టైము గడచిన కొద్దీ వారికి ఇబ్బంది అవుతుంది. ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ లోన్స్ సాంక్షన్ చేయడం లేదు. ప్రైస్ ఎస్కలేషన్ అవుతుంది. దీని వల్ల మొత్తం అసలు పారిశ్రామికవేత్తలకు స్టాండ్ స్టిల్ వచ్చింది. వారు పరిశ్రమలు పెట్టే పరిస్థితి లేకుండా పోయింది. గత అయిదారు నెలలుగా they are waiting for the orders. Sir, so, through you I humbly request the Hon'ble Minister to give a statement or instructions for extending financial assistance etc.,

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– గౌరవసభ్యుని యొక్క ఆవేదనను నేను అర్థం చేసుకున్నాను. But, we have got our own restraints and constraints of finances. ఈ రు. 40 వేల చొప్పున ఇచ్చిన దాని ఫలితమాని ఇప్పటిదాకా దాదాపు రు. 17.40 కోట్లు has to be reimbursed to the Government by the A.P.S.E.B. added to that, ఇప్పుడు పరిస్థితి ఎలా ఉంది అంటే దేశ వ్యాప్తముగా ఈ పవర్ సిట్యుయేషన్ ఇంప్రూవ్ చేయడానికి తీసుకుంటున్న చర్యలలో భాగంగా మరి ఎక్స్‌టర్నల్ ఎయిడ్ కావాలన్నప్పుడు మీరు ఏ పద్ధతి లోపల పవర్ జనరేట్ చేస్తున్నారు, ఏ పద్ధతి లోపల సప్లయి చేస్తున్నారు, ఏ పద్ధతి లోపల ఈ సబ్సిడీలు ఇస్తూ ఉన్నారు అని ఈ అంశాలను పరిశీలించి ఎక్స్‌టర్నల్ ఎయిడ్ కావాలంటే వారు కొన్ని కండిషన్స్ అంటే నిర్దేశిక సూత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ పద్ధతిలో నడిపితే ఎలక్ట్రిసిటీ బోర్డులు రెడ్‌లో రాకుండా ప్రాపర్‌గా ఫంక్షన్ అవడానికి అవకాశం ఉంటుంది లేకపోతే మీరు అప్పులలో మునిగిపోయి ఎలక్ట్రిసిటీ బోర్డులు దివాళా తీసి పోయేటటువంటి పరిస్థితి వచ్చే వ్యవస్థ ఉందని, తద్వారా ఈ ఆర్థిక వ్యవస్థ మొత్తంగా కుంటుపడే ప్రమాదం ఉందని హెచ్చరించడం జరిగింది. ఈ రోజు వాస్తవం చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా దాదాపు రు. 39.43 కోట్లు ఈ 3 పెరసెంట్ స్టాట్యుటరీ మేన్‌డేటరీ రిటరన్ ఆఫ్ ది కేపిటల్ ఏదయితే ఉందో అది ఇవ్వవలసిన పరిస్థితి ఈ రోజు ఉంది. ఒక పక్క దాదాపు రు. 40 కోట్లు ఇది. ఇంకొక పక్క ఇంతవరకు ఇచ్చిన దానికి రు. 17.40 కోట్లు రీయింబర్స్ చేయవలసి ఉంది. ఈ పరిస్థితులను అన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఎన్నో సోషియో ఎకనామిక్ ప్రోగ్రామ్స్ గవర్నమెంట్ చేపట్టింది. హరిజనులకు, గిరిజనులకు, వీకర్ సెక్షన్స్‌కు సంబంధించినటువంటి కాలనీస్ కానివ్వండి, ఇళ్ళ కనక్షన్స్ కానివ్వండి వీటికి చాలా రాయితీలు ఇవ్వడం, ఫ్రీగా ఎలక్ట్రిసిటీ సప్లయి చేయడం జరుగుతూ ఉంది. ఇవన్నీ తీసుకున్నప్పుడు మరి ఇండస్ట్రియలిస్ట్సు లోపల దీనిని స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ స్కేల్‌లో definitely, they

required to be encouraged అని అనడం మరి యొక్క ప్రతిబంధకాలను, మనకు ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకున్నప్పుడు రు. 40 వేల నుంచి రు. 10 వేలకు కుదించడం జరిగిందని చెప్పి గౌరవసభ్యులతో నేను మనవిచేస్తున్నాను. మరి నిజమే – కొందరికి ఇబ్బంది కలిగిన మాట వాస్తవమే, నేను కాదనడం లేదు. వారు ఇచ్చినటువంటి అభ్యర్థనలు కూడా definitely, once the financial position improves, we will consider it at the proper time అని కూడా నేను గౌరవసభ్యులతో మనవిచేస్తున్నాను.

శ్రీ టి. బాల్‌రెడ్డి:– ఇది మొన్ననే డిమాండ్స్‌లో కూడా రిక్వెస్టు చేయడం జరిగింది ప్రభుత్వాన్ని. ఇండస్ట్రీస్ మినిస్టర్‌గారికి, లేబర్ మినిస్టర్‌గారికి చెప్పడం జరిగింది. ఈ సర్వీస్ ఛార్జెస్ విషయములో రాయితీలు అంటున్నాము. ఇది రు. 40 వేలు ఉన్న దానిని రు. 10 వేలకు తగ్గించడం అంటే ఇంకా రు. 30 వేలు భరించాలి. అంటే ఇప్పటివరకు మంత్రిగారు చెప్పినది ఏమిటంటే ఎలక్ట్రిసిటీ బోర్డుకి రు. 57 కోట్లు నష్టం వస్తుంది అనేది. ఇప్పుడు ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కావాలన్నా, నిరుద్యోగ సమస్య తీరాలన్నా కేవలం రు. 30 వేలు రాయితీ ఇవ్వడములో
00 తప్పేమీ లేదు. గుజరాత్‌లో అసలు 100 పర్సెంట్ పన్నులేకుండా వారికి రాయితీ ఇస్తున్నారు. అలాంటప్పుడు ఇక్కడ 30 వేలు తగ్గిస్తే ఎట్లా? ఇది స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్‌వారి వల్ల వచ్చిన నష్టం కాదు, ఎవరివల్ల వస్తుందో మాకు తెలియదు. కాబట్టి వున్నదానిని తగ్గించకుండా 40 వేలు రాయితీ ఇవ్వడానికి ప్రభుత్వం హామీ ఇవ్వాలి, పరిశీలిస్తామని చెప్పడం కాదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నేను మొదటే మనవిచేశాను, వారి కోరిక సమంజసమైందే కాని మనకు వున్న ప్రతిబంధకాలు ఇవి. వారితోపాటు కొత్తగా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ పెట్టిన ఇండస్ట్రియలిస్టులు ఎవరైతే ఉన్నారో – already they are enjoying the benefit of 25% of the subsidy for three years from the date of their coming into production. Definitely we are also giving incentives. If the Government continues to accept the incentives, these are the difficulties, I said, but we will definitey consider these things.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– ఒకేసారి 30 వేల రాయితీ ఇవ్వడంవల్ల ఇబ్బంది కలుగుతున్నది అంటే, అసలు 40 వేలు వున్నదానిని 10 వేలకు తగ్గించడంవల్ల ఈ ఇంబేలెన్స్ వచ్చింది. అందువల్ల 40 వేలు వున్నదానిని 30 వేలకు తగ్గించండి, అంటే 10 వేలు తగ్గించండి, అంతేకాని ఒకేసారి 30 వేలు తగ్గిస్తే ఎట్లా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అన్నీ పరిశీలనచేసిన పిమ్మటే ఈ నిర్ణయానికి రావడం జరిగింది. భవిష్యత్తులో పరిస్థితి ఇంప్రూవ్ అయినతరువాత పరిశీలనచేస్తామని చెప్పాను.

Mr. Speaker:- Yes - he will look into it.

## సభాకార్యక్రమము

Mr. Speaker:- Now Mr. K. Kalavenkata Rao please. Let him mention please.

శ్రీ కె. కళావెంకటారావు (మడుకూరు):– అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలోని వంగర మండలం ఎం.ఆర్.ఓ. గత మార్చిలో ప్రభుత్వం 1500 మంది పేదవారికి కొత్తగా రేషన్ కార్డులు ఇస్తుందని

చెప్పి ఒక్కొక్కరినుంచి 100 రూపాయల చొప్పున వసూలు చేయడం జరిగింది. 1500 కార్డ్సు ఇవ్వడం జరిగింది. అయితే బియ్యం రిలీజ్ చేసేటప్పుడు 800 కార్డ్సుకు మాత్రమే రిలీజ్ చేస్తున్నారు. మిగతా 700 కార్డ్సుకు రిలీజ్‌చేయడం లేదు. 700 కార్డ్సు ఎందుకు ఇవ్వడంలేదని కార్డ్సు తీసుకొన్న వారంతావెళ్ళి యం.ఆర్.ఓ.ను అడిగితే కలక్టరుగారు 800 కార్డ్సు మాత్రమే కోటాగా నిర్ణయించారని చెప్పారు. కలక్టరుగారితో మాట్లాడి మిగతా వారికి కూడా బియ్యం రిలీజ్‌చేసేట్లు చూస్తామని చెపుతూ ఎం.ఆర్.ఓ. నెట్టుకుంటూ వస్తే కలక్టరుగారు దానిపై ఎంక్వయిరీ చేయించారు. అలా ఎంక్వయిరీచేసినప్పుడు ఈ 700 కార్డ్సు. అంటే ఎవరికైతే బియ్యం ఇవ్వడంలేదో, ఆ కార్డ్సుహోల్డర్సు హరిజులు, గిరిజనులు, బి.సి.లు అని తేలింది, మిగతావారికి బియ్యం ఇవ్వడం జరుగుతోంది. కలక్టరు ఎంక్వయిరీ జరిపించి ఎం.ఆర్.ఒ. తప్పుచేశారు కాబట్టి ఆయనను సస్పెండు చేయాలని ప్రభుత్వానికి రిపోర్టు పంపితే ఆ ఎం.ఆర్.ఓ. గవర్నమెంట్ ఏమి ఇన్‌ఫ్లుయన్సు చేశారో కొని ఆయను సస్పెండు చేయమని కలక్టరుగారు రెండు మాసాల క్రితం పంపిన రిపోర్టును ఎక్కడో తొక్కిపెట్టారు. దీనితో ఎవరికి సంబంధంవుందో తెలియదు. కలక్టరుగారు పంపిన రిపోర్టుమేరకు వెంటనే ఆ యం.ఆర్.ఓ.ను సస్పెండు చేయాలని కోరుతున్నాను. అంతేకాక యం.ఆర్.ఓ. వంటి ఆఫీసరు చెప్పారన్న నమ్మకంతో ఒక్కొక్కరు 100 రుపాయల చొప్పున డబ్బు చెల్లించి కార్డ్సు కొనుక్కొన 700 మంది బి.సి.లు, హరిజనులు, గిరిజులకు బియ్యం ఇప్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దీనికి జవాబు చెప్పేవారు ఎవరూలేనట్టు ఉంది.

మిస్టర్ స్పీకర్:- రామచంగ్రారెడ్డిగారు వ్రాసుకొన్నారు.

శ్రీ కె. కళా వెంకట్రావు:- జీరో అవర్'లో మంత్రులంతా లాబీలో కూర్చుంటే ఎట్లా? రెవెన్యూ మంత్రిగారు లేరు, ఇతర మంత్రులు లేరు, ఒక్క రామచంద్రారెడ్డిగారు మాత్రం వున్నారు, కనీసం వారిన్నైనా నోట్ చేసుకొని చెప్పమండి.

మిస్టర్ స్పీకర్:-'జీరో అవర్'ఉ మీరు సరిగా యుటిలైజ్ చేసుకోవడంలేదు, వారు 'వి విల్ నోట్ ఇట్' అంటారు, అంతే.

భారీ పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి):- వెంకట్రావుగారు చెప్పింది సంబంధిత మంత్రిగారికి రేపు కన్వేచేస్తాను.

శ్రీ కె. రాములు:- రెంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలంలోని మంగల్‌పల్లి గ్రామంలోని హరిజనవాడపై సమారు రెండు లారీల మంది కత్తులు, గొడ్డళ్ళతోవచ్చి దాడిచేశారు. అక్కడ హరిజులకు రక్షణ కల్పించాలి. ఇప్పటికీ పోలీసులు అక్కడ వుండి ఆరాచకాలుచేస్తున్నారు. దయచేసి హరిజనులకు రక్షణ కల్పించాలని మీద్వారా హోం మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం.బి. చౌహన్ (దేవరకొండ):- అధ్యక్షా, నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో పేర్వాల ప్రాజెక్టు అనే ప్రాజెక్టుకు 1988లో శంకుస్థాప జరిగి కోటి రూపాయలు ఖర్చుపెట్టి ఎర్త్‌వర్క్, స్లూయిస్‌ల నిర్మాణం జరిపి మిగతాపని జరపకుండా రీఎస్టిమేట్ అని వేసి ఇ.ఇ.నుంచి ఎస్.ఇ.కి, ఎస్.ఇ. నుంచి సెక్రటరీకి ఫైల్‌ను త్రిప్పుతున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగకపోతే ప్రభుత్వం ఇదివరకు ఖర్చుపెట్టిన కోటి రూపాయలు వృథా అయిపోతుంది. 3 గ్రామలు, అనేక గ్రామాలలోని మూడు వేల ఎకరాలకు ఇరిగేషన్ సదుపాయం కల్పించే ప్రాజెక్టు ఇది. నా నియోజకవర్గం శాశ్వత కరువుకు గురిఅయ్యే ప్రాంతం కాబట్టి నేను

సెక్రెటరీగారికి కాల్‌ఎటెన్షన్ నోటీసు ఇచ్చాను, అది ఎక్కడ పడిపోయిందో ఏమో, మీరు ఆ కాల్‌ఎటెన్షన్ నోటీసును అడ్మిట్ చేసి అయినా నాకు అవకాశం కల్పించాలి, లేక డిమాండ్‌లో దీనిని ఇంక్లూడ్‌చేయాలి.

Mr. Speaker:- The Government is requested to note the concerned points.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఇది హోం మినిస్టరుగారికి సంబంధించింది. సిటీలో వున్న కార్లకు, స్కూటర్లకు పెద్ద సైజు నెంబర్ ప్లేట్స్ తగిలించాలని పోలీస కమిషనర్ ఆదేశించారు. ఇది 16వ తారీఖునుంచి అమలులోకి వచ్చింది. అసలు కంపెనీవారు నిర్ణయించిన సైజు మేరకు నెంబర్ ప్లేట్స్ వుంటే కమిషనర్‌గారు ఇలా ఆదేశాలు ఇవ్వడంవల్ల వాహనాల యజమానులు వంద రూపాయలదాకా ఖర్చుచేయవలసివస్తోంది. స్కూటర్స్‌కు పెద్ద నెంబర్ ప్లేట్స్ పెడితే యాక్సిడెంట్స్ జరిగే ప్రమాదం ఉంది. కాబట్టి పోలీసు కమిషనర్ ఇచ్చిన ఆదేశాలను విరమించేటట్లు చూడాలని హోం మంత్రిగారిని

11.10 కోరుతున్నాను. దీనికి సమాధానం చెప్పించండి. చెప్పమనండి. అధ్యక్షా, ట్రాఫిక్ నిబంధలను ఉల్లంఘించి కమీషనరుగారు యీరకంగా చేస్తే ఎట్లా? .....

మిస్టర్ స్పీకర్:- నోట్ చేసుకున్నారు.....

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- నోటుచేసుకున్నా. తమరు చూడలేదు. కాని నేను మాత్రం నోట్ చేసుకున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- స్కూటర్లకు, మోపెడ్‌లకు చాలా ఇబ్బందిగా ఉన్నదండి?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట):- దీ. 17-9-91న ఒక ఊరులో, అక్కడ గణేష్ ప్రొసెషన్ వచ్చేటప్పుడు, ఒక మాస్కు దగ్గర ప్రొసెషన్ ఆపి లొల్లిచేసి, పెల్టింగ్ స్టోన్స్ చేసి, జగడా చేసి, ఒక మనిషి చనిపోయారు. ఇద్దరు సీరియస్ ఉన్నారు. ఐదుగురు కూడా ఇంజూరియస్ ఉన్నారు. ఇప్పటివరకు అరెస్టు చేయలేదు. 20-20 పర్సన్స్‌ను అరెస్టు చేశారు అని పేపర్లో వచ్చింది. అదర్‌సైడ్‌కు ఏమీ నష్టం కాలేదు. కాని మైనారిటీస్‌కు నష్టం జరిగింది. కల్‌ప్రిట్స్‌ను అరెస్టు చేయలేదు. దాని గురించి ఇక్కడ వచ్చి ఉస్మానియాలో చనిపోయాడు. సిటీలో కూడా అది ఫ్లేర్ అప్ అవుతుంది. వెంటనే ఏక్షన్ తీసుకుని, కల్‌ప్రిట్స్‌ను పట్టుకుని, గణేష్‌లు ఏమైనా కాలిపోతే, ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, చనిపోయినవారికి, ఇక్కడే, యిప్పుడే ఎనౌన్స్ చేస్తే మంచిదిగా ఉంటుందని మీద్వారా నేను హోంమినిస్టరుగారికి రిక్వెస్టు చేస్తున్నాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- నోట్ చేసుకున్నాను అధ్యక్షా ...

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- నోట్ చేసుకునే అవసరం లేదు. చనిపోయారు - ఎక్స్‌గ్రేషియా ఇప్పుడు ఇస్తారు? లేదా? ... టు సైడ్స్ నుంచి 20 - 20 మందిని అరెస్టు చేశారు. అది చెప్పండి? .....

మిస్టర్ స్పీకర్:- నోట్ చేసుకున్నారు. వెంటనే జవాబు ఇవ్వరు.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- ఇప్పుడు చెప్పాలి. ఉస్మానియా హాస్పిటల్‌కు షిఫ్టు చేసిన తరువాత చనిపోయారు. సిటీలో మార్నింగు టాపిక్ అయిపోయింది. పబ్లిటూరిలో ముస్లింస్ ...

మిస్టర్ స్పీకర్:- హివిల్ టేక్ ఇమ్మీడియేట్ ఏక్షన్. ఇప్పుడు ఏమి చేయమంటారు? అక్కడికి పోయి చూసిరమ్మంటారా?

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- ముస్లింలను అరెస్టు చేశారు... టు స్కేడ్స్ ... వన్‌స్కేడ్ అరెస్టు ఎందుకు? కల్‌ప్రిట్స్ వుంటె, అరెస్టు చేయండి? జవాబు రావాలి.

మిస్టర్ స్పీకర్:- నొ అన్సర్ ... నోట్ చేసుకుని వారు ఏక్షన్ తీసుకుంటారు. అన్సర్ ఇమ్మీడియేట్‌గా రాదు. హివిల్ టేక్ ఇమ్మీడియేట్ ఏక్షన్.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- పెద్దలు చాలా సంవత్సరాల నుంచి శాసనసభ్యులుగా ఉన్నారు. జీరో అవర్‌లో ఒక సమస్యను సభాపతి దృష్టికి తీసుకువస్తారు. తరువాత ఆ విషయాన్ని నోట్ చేసుకుని దాని మీద తగిన చర్య తప్పకుండా తీసుకుంటారు. ఏ చర్య తీసుకోవాలో ఆ చర్య తీసుకుంటారు. జీరో అవర్‌లో సమాధానం చెప్పేది ఎక్కడా లేదు.

మిస్టర్ స్పీకర్:- ఆలస్యం చేయకుండా, ఇవాళ అయినా పూర్తి చేయండి? ...

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, యీ శాసనసభలో అనేకసార్లు ప్రస్తావించడం జరిగింది. సుమారు 12 కోట్లు ఖర్చు చేసినటువంటి బుద్ధ విగ్రహం హుసేన్ సాగర్‌లో మునిగిపోయి వుంది. ఖజానాకు 12 కోట్లు నష్టం అయింది. అయినా రాష్ట్ర ప్రజలు చూసే భాగ్యం అయినాసరె ప్రభుత్వం కల్పించాలి. ఎందుకంటె, చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒక నెలలో చర్యలు తీసుకుంటామని అన్నారు. జనార్ధన్‌రెడ్డిగారు కూడా చెప్పారు. ప్రభుత్వం ఎప్పటిలోగా పునరుద్ధరిస్తారో చెప్పాలని కోరుతున్నాను. ఎందుకంటె, 12 కోట్ల రూపాయలు నీటిలో మునిగిపోయాయి. అందుకని, దాన్ని పునరుద్ధరించాలని మీద్వారా ప్రభుత్వానికి తెలియ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ నోట్‌ది పాయింటు ...

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- కరీంనగర్, సిరిసిల్ల నియోజకవర్గం, వేములవాడలో 9-9-91 నుంచి అక్కడ రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. పట్టణాభివృద్ధి అనే కమిటీతో 11 రోజుల నుంచి రిలే నిరాహార దీక్ష చేస్తున్నారు. ఆ నిరాహారదీక్ష చేయడానికి కారణం ఏమిటంటె, వేములవాడ దేవాలయం అక్కడ చాలా పెద్దది. 10 లక్షల మంది ప్రతి సంవత్సరం యాత్రికులు వచ్చిపోతారు. అక్కడ ఆర్‌టిసి ఫుల్ ఫ్లెడ్జ్ డిపో కట్టాలని, హాస్పిటల్ కట్టాలని, అదేరకంగా, వేములవాడ దేవాలయం ప్రక్కనే వున్న గుడి చెరువులో మల్లారం నుంచి కాలువ వస్తుంది. ఆ కాలువ పూడుకు పోయింది. ఆ నీరు అక్కడ వుంటె తప్ప బావులలో నీరు వుండదు. గుడికి అవసరం నీరు అందుకని యీ మూడు సమస్యల మీద 11 రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తున్నారు. కరీంనగర్ జిల్లాకు చెందిన వారు ప్రధాన మంత్రి, స్పీకర్, కరీంనగర్‌జిల్లా, మంత్రి కరీంనగర్ జిల్లా, వెంకటస్వామి కరీంనగర్‌జిల్లా, ఆర్‌టిసి ఛైర్మన్ కరీంనగర్‌జిల్లా అయి - ఎంత మంది వున్నప్పటికీ కూడా కరీంనగర్ జిల్లా ఎంత వెనుకబడి వుందో బాగా తెలుసు. 11 రోజుల నుంచి అక్కడ నిరాహారదీక్ష

చేస్తున్నారు. ఎవ్వరూ, ఒక మంత్రిగాని, వారిని పట్టించుకునేది లేదు. నేను యిప్పుడు మంత్రిగారు, రాజంగారితో మాట్లాడాను. కాలువ వెంటనే శాంక్షన్ చేశారన్నారు కాని వెంటనే కనీసం ఎవరైనా ఒకరు వెళ్ళాలి. 11 రోజుల నుంచి ముఖ్యమైన విషయాల గురించి ఆందోళన చేస్తున్నారు. ఇది చాలా చిన్న విషయాలు. ఆర్టిసి చిన్న విషయం. హాస్పిటల్‌కూడా చిన్న విషయం; 1985లో శాంక్షన్ చేశారన్నారు. ఈనాటికి దానికి దిక్కులేదు. అయినా, అక్కడ ప్రైవేట్ బిల్డింగ్స్ వున్నాయి. వాటిలో హాస్పిటల్ ఏర్పాటు చేయాలి మరియు కాలువ కూడా ఏర్పాటు చేయాలి.

శ్రీ పి. నర్సింహారెడ్డి:- నేను జీరో అవర్‌లో రేజ్ చేయవలసినవి రెండు పాయింట్సు వున్నాయి. సభా గౌరవం గురించి, అధ్యక్ష స్థానం గురించి, అందరి సభ్యుల గౌరవం గురించి రెండవది – రెవిన్యూ మినిష్టరుకు సంబంధించింది. ఫస్టు పాయింటు, యీ సభలో ప్రతిపక్ష నాయకులు, ఏది అయితే స్టేట్‌మెంటు యిచ్చారో ఆ రోజు అందరిని అగౌరవపరచకుండా నోటీసు, ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాము; సెకండున కూడా ఒక నోటీసు ఇచ్చారు. మీ స్థానంలో వున్న డిప్యూటీ స్పీకర్‌గారు స్పష్టంగా ఏమీ చెప్పారంటె, అడ్మిట్ చేస్తున్నాను. అప్పుడు డిస్కస్ చేసుకోవచ్చునని చెప్పారు. ఆ తరువాత కూడా నోటీసు ద్వారా సభా గౌరవాన్ని – వారు మళ్ళీ ఒక స్టేటుమెంటు ఇచ్చారు. ఇది డిస్పివిలా చేస్తున్నారు. ఒక నోటీసు వచ్చింది. ప్రతిపక్షనాయకులు సభలో క్షమాపణ చెప్పుకోవాలి.

Mr. Speaker:- That is not a privilege motion. You cannot raise like that.

(Interruptions)

You must hear me if you want answer from the Chair.

(Several Hon'ble Members both from the Opposition benches and the Treasury Benches were on their legs and started speaking loudly.)

Mr. Speaker:- You have to leave the habit of standing and speaking in this way. You have to learn how to behave in the House. Otherwise, how, every one of you try to teach that there should be respect in the House? No. This is not the way. Resume your seats. For the privilege notice which you have given I sent it for comments. If it is not satisfactory to us we disallow it. If anything is there, in accordance with the rules, you tell me. Before admitting a privilege motion we have to get satisfied ourselves. With regard to the privilege motion in question, we have sent it for comments and it has come. We have satisfied and it has been disallowed and it is sent to you. During the Zero-Hour I have given one chance. But you go on taking chances. How can your Chief Whip allow you to speak like this? There cannot be any supplementary during Zero-Hour. First of all, you have to learn the basic principle of Zero Hour.

శ్రీ పి. నరసింహారెడ్డి:- ప్రతిపక్ష నాయకులు ఇక్కడ క్షమాపణ చెప్పుకోవాలి. 11.20 ఉ.

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. పిటిషన్ అయితే చెప్పండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నరసింహారెడ్డి:- అధ్యక్షా, తమరు రూలింగ్ ఇచ్చారు. సరే. రెవెన్యూ మంత్రిగారి దృష్టికి ఒక విషయం తెస్తాను. మెదక్ జిల్లాలో అన్ని ప్రాంతాలలో కూడా పంటలు ఎండిపోయాయి. వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. పంటలు లేవు. మెదక్ ప్రజలు మొత్తం రాష్ట్ర రాజధానికి మంజీరా ద్వారా నీరు సప్లయి చేస్తున్నారు. కానీ దీని ద్వారా మెదక్‌కు నీరు వాడుకునే స్కీము లేదు. అండర్ గ్రౌండ్ వాటర్ యుటిలైజేషన్ కోసం పర్కులేషన్ ట్యాంకులు నిర్మాణం చెయ్యాలి. వరల్డ్ బ్యాంక్ ద్వారా ప్రత్యేకంగా ఫండ్స్ కేటాయించాలి. స్పెషల్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉంది. దీనికి సంబంధించి పిటిషన్ మీకు పంపుతున్నాను.

(గౌరవ సభాపతికి పిటిషన్ అందజేశారు.)

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (సుజాతనగర్):- రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్యసమరయోధులకు 13 సంవత్సరాల నుంచీ ఇప్పటి వరకూ చరిత్రలో ఎప్పుడూ వైద్య సౌకర్యాలు కానీ, ఉచిత ప్రయాణ సౌకర్యాలు కానీ ఇవ్వకపోయినా రు. 200 మాత్రం వారికి పెన్షన్ ఇస్తున్నారు. దీనిని పెంచాలని ఎన్నో సార్లు అసెంబ్లీలో అడిగాము. అప్పటి రెవెన్యూ మంత్రి సమరసింహారెడ్డిగారు రు. 200 నుంచీ రు. 250 చేస్తామన్నారు. తరువాత అప్పుడు ముఖ్యమంత్రి అయిన చెన్నారెడ్డిగారు ఉచిత వైద్య సౌకర్యం, బస్ పాస్ ఇస్తామని అంగీకరించారు. రెండు కోరికలను ఇంత వరకూ తీర్చలేదు. వీటిని పరిష్కరించడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను. పిటిషన్ మీకు పంపుతున్నాను.

(గౌరవ సభపతికి పిటిషన్ అందజేసారు.)

డా. టి. రాజేశ్వరరావు:- అధ్యక్షా, సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కొందరు టీచర్లు పని చేస్తున్నారు. వారి సర్వీసులు రెగ్యులరైజ్ చెయ్యాలి. పిటిషన్ పంపుతున్నాను.

(గౌరవ సభాపతికి అందజేశారు.)

శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి):- మా పశ్చిమగోదావరి జిల్లాలో వెంకటరత్నం అనే వ్యక్తి కూతురు నారేమణి అనే ఆమెను 14.8.91న కట్నం తేలేదని హత్య చేశారు. ఇంతవరకూ ఎటువంటి చర్యా తీసుకోలేదు. పిటిషన్ తమ ద్వారా హోం శాఖామంత్రిగారికి పంపుతున్నాను.

(గౌరవ సభాపతికి అందజేశారు.)

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము :
జక్కంపూడి రామమోహనరావుపై చేసిన అభియోగాన్ని ఉపసంహరించుకొనుటను గూర్చి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, 304 నిబంధన క్రింద ఇచ్చిన అంశం తోటి శాసన సభ్యుడు రామమోహనరావుగారి మీద ఉంది.

శ్రీ జె. రామమోహనరావు (కడియం):- అధ్యక్షా, సబ్జెక్టు నాది కనుక ఒక మాట వినండి.

మిస్టర్ స్పీకర్:- నో. ఇదేం పద్ధతి? మీకు అవకాశం వచ్చినప్పుడు చెప్పండి.

శ్రీ జె. రామమోహారావు:- చర్చ ప్రారంభం అయ్యే ముందు సంబంధిత సభ్యుడికి కనుక ఒక్క నిమిషం నేను చెప్పేది వినండి.

(ఇంటరప్షన్స్)

డిస్ట్రిక్టు కోర్టులో ఈ విషయం నడుస్తోంది. ఈ రోజో, రేపో నిర్ణయం తీసుకునేట్లుగా ఉంది. కనుక హౌస్‌లో చర్చ జరగడం ఎంతవరకూ సమంజసం? సబ్‌జ్యుడిస్ అవుతుంది. సమస్య రేకెత్తే ప్రమాదం ఉంది.

Mr. Speaker:- Without understanding your view-point what can I say? What exactly you want to tell? Tell me. You will be given chance and at that time you can represent the matter. Not. now. 304 is started. I have not followed your point. I think that nobody might have followed it.

(Interruptions)

You want to say that the matter is subjudice? Merits of the matter which is subjudice of the Court of law cannot be discussed. With regard to the remaining part, if anybody wants to discuss, he can discuss. That is the ruling already given by me.

(Mr. Deputy Speaker in the Chair.)

Sri Ch. Vidyasagara Rao:- We have already discussed it. It aso appeared in the Press.

Sri P. Sudhir Kumar:- Sir, give him an opportunity.

Mr. Deputy Speaker:- Please resuem your seat.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- తోటి శాసనసభ్యుడు శ్రీ రామ్మోహనరావుగారు చెప్పినట్లు కోర్టులో ఉన్న అంశం గురించి మేము మాట్లాడదలుచుకోలేదు· కోర్టులో ఉంది· అంతే కాదు· 11·30 ఉ·

(అంతరాయం)

తోటి శాసనసభ్యులు శ్రీ రాంమెహనరావుగారు చెప్పినట్లు వారి మీద నమోదయిన ఈ హత్యా నేరాన్ని రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించుకోవడం రాజ్యాంగబద్ధం కాదని, అంతే కాకుండా అది రాజ్యాంగ బద్ధంగా ఉపసంహరించుకోవడానికి జి·ఓ· ఇస్యూ చేసారు· సుధీర్‌కుమార్‌గారు ఏ విధంగా అర్థం చేసుకుంటారో నాకు తెలియదు కానీ ఉపసంహరించుకోబడలేదు కానీ ఉపసంహరించుకోవడానికి జి·ఓ· ఇస్యూ చేసారన్నారు·

Sri P. Sudheer Kumar (Malakpet):- Sir, we have already discussed.

(Interruptions)

Mr. Deputy Speaker:- Please resume your seat.

Sri Ch. Vidyasagara Rao:- Sir, let me complete.

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారిని చెప్పనివ్వండి· వారు చెప్పే దానిలో ఇర్రెగ్యులారిటీస్ ఉంటే నేను చూస్తాను·

శ్రీ పి· సుధీర్‌కుమార్:- అది కాదు సర్ ···

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మీరు కూర్చోండి నేను చెబుతాను· రాంమోహన్‌రావుగారు గురించి మాకు కూడా బాధ కలుగుతోంది· తోటి శాసనసభ్యుడు హత్యానేరంలో ఉన్నారని పోలీసులు అప్పటి ప్రభుత్వం కానీ ఎవరయినా కానీ ·····

శ్రీ పి· సుధీర్ కుమార్:- అప్పుడు ఇరికించారు·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో కామెంట్స్ ప్లీజ్· వారిని చెప్పనివ్వండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- వారు అన్నట్లు కేసులో ఇరికించవచ్చు· కానీ కోర్టు ముందు మాత్రం ఈనాడు తోటి శాసనసభ్యుడు దోషిగా 5వ ముద్దాయిగా అందులో ఉన్నారు· ఉంటే మాకేమీ సంతోషం లేదు· ఇదివరకే కోర్టులో కేసు ఉంది· కాబట్టి తప్పకుండా అతనికి బాధ ఉంటుంది· మా బాధను కూడా వ్యక్తం చేస్తున్నాము· ఆ కోర్టు కేసు రుజువు అయ్యేంతవరకూ మా తోటి శాసనసభ్యుడు నిర్దోషని మనవిచేస్తున్నాను· దోషిగా చిత్రీకరించడం లేదు· సభలో వచ్చిన చర్చ వల్ల తోటి శాసన సభ్యునికి కోర్టులో అన్యాయం జరగాలనే ఆలోచన కూడా నాకు లేదు· చట్ట

ప్రకారంగా ఖచ్చితంగా రామ్మోహనరావు కేసు రుజువు అయ్యే వరకూ నిర్దోషే. అతను నిర్దోషిగా బయటకు రావాలనే ఆశ కూడా నాకు ఉంది. రామ్మోహనరావుగారికి ఉన్న బాధను వ్యక్తిగతంగానూ, బాధను గానే తప్పకుండా పంచుకుంటాము. కోర్టులో జరుగుతున్న కేసు గురించి చర్చించడంలేదు. ఈనాడు ఈ రాష్ట్రప్రభుత్వం రామ్మోహనరావుగారిని మోసం చేసిందని మీతో మనవిచేస్తున్నాను. శాసన సభ్యుడు తన కేసును తను వాదించుకోవడంలో రాష్ట్రప్రభుత్వం దీనిలో పాలుపంచుకుని ఇంటర్‌ఫియర్ అయ్యే అధికార్లు, ఈ రాష్ట్రంలోనే ఈ జి.ఓ. ఇష్యూ చేసి అతని కేసును ఉప సంహరించుకోవడం - మొదలు జి.ఓ. ఇవ్వడం ఆ జి.ఓ. ఇచ్చేముందు కలక్టరుతో సంప్రదించి దాని తరువాత జి.ఓ. అమలు చేయమని కలక్టరు మీద వత్తిడి తేసుకురావడం - దీని వల్ల రాజ్యాంగబద్ధంగా ఈ రాష్ట్రప్రభుత్వం పరిపాలించే హక్కును కోల్పోయింది రాజ్యాంగబద్ధంగాలేదు కాబట్టి రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నది కాబట్టి ఈ రాష్ట్రప్రభుత్వం .....

Mr. Deputy Speaker:- You have got perfect knowledge of Law. The Law perfectly empowered the Government to withdraw a criminal case. If they exercise this power in an unjudicial manner or unjust manner, then you can question it. The Government has got the power.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు కన్విన్స్ అయ్యే ప్రయత్నం చేస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కేసు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఇది కన్విక్షన్ అయిన తరువాత రెమిట్ చేయవచ్చు కూడా.

Sri Ch. Vidyasagara Rao:- You cannot interpret .....

(Interruptions)

Sri J. Ramamohan Rao:- Sir, .....

Mr. Deputy Speaker:- No interruption please.

శ్రీ జె. రామ్మోహనరావు:- పాయింటాఫ్ ఆర్డర్. ఒక్క నిముషం ఇవ్వండి సర్. నేను దీనిలో ఎఫెక్టయ్యాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో, యు కాన్ట్ ఇంటర్‌ఫియర్? మీరు ఎఫెక్టయితే మీకు ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకునే అవకాశం వివరలో ఇస్తాను.

Sri Ch. Vidyasagara Rao:- In an indecent hurry, this Government, to see that his M.L.A. is out of danger, a case which has been foistered is withdrawn .....అనేటటువంటి దానిలో ఇన్‌డీసెంట్ హర్రీ ఉన్నదో ఈ ఇన్‌డీసెంట్ హర్రీ is sufficient under Art. 356 of the Constitution and it is left to the President of India.....

(Interruptions)

జస్టు ఈ 304 లో మ్యాటర్ మెన్షన్ చేస్తున్నాము. ఇవ్వడానికి దానిలో వేరియస్ గ్రౌండ్సు ఇస్తున్నాము. తోటి శాసనసభ్యుని మీద కేసు నమోదు అయిన అంశం మీకు తెలుసు. అభియోగాలు చాలా దారుణంగా ఉన్నాయి. రాజమండ్రిలో చాకలి సుందరరావు అన్న హరిజనుడు, 1988 లో అతను హత్య కావించబడ్డాడు. ఈ హత్యకు సంబంధించిన కేసు క్రైం నెం. 92/88 రిజిస్టర్డ్ ఎగ్నెన్ట్సు దిస్ మర్డర్. ఇందులో 10 మంది ముద్దాయిలున్నారు. అందులో మా తోటి శాసన సభ్యుడు 5వ ముద్దాయిగా ఇతనిని అందులో చిత్రీకరించడం జరిగింది. అంతేకాకుండా ఈ కేసులో ఎవరయితే హత్యకు గురయ్యారో - దానికి ప్రత్యక్ష సాక్షి అతని భార్యే. దీనిలో ఈ జి.ఓ.లు కానీ, కేసు కానీ చాలా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. అందుకే మీరు కన్విన్స్ కావాలని మనవి చేస్తున్నాను. 321 సి.ఆర్.పి.సి. ప్రకారం చాలా పవర్స్ ఉన్నాయి. అది కూడా చాలా స్పష్టంగా అందరికీ తెలుసు. ఒక హరిజనుడు హత్యకావించబడ్డాడు. అందులో ప్రత్యక్ష సాక్షి అతని భార్య. అంతే కాకుండా ఈ హత్యకు మొదలు వివిధ ప్రజా సదస్సులు జరిగినప్పుడు హత్యకావించబడిననట్లు.

Mr. Deputy Speaker:- Are we going into the merits of the case?

Dr. M.V. Mysoora Reddy:- Sir, it pertains to withdrawal of the G.O.

Sri Ch. Vidyasagara Rao:- Gravity of the case and contents of the charge sheet is there. It is a public document. I am not going to influence the Court.

Dr. M.V. Mysoora Reddy:- The case is in the Court and under trial. Can we prosecute it here? He can talk about the withdrawal of the G.O.

Sri Ch. Vidyasagara Rao:- Under 321 Cr.P.C., I have to clarify all this. I am going to convince the Hon'ble Deputy Speaker. I feel that he should come out of the case; and I want to congratulate him.

(Interruptions)

The case is not withdrawn by the Hon'ble Member. It is by the Government.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను చెప్పడం ఎందుకు? మీరు అన్నారు కాబట్టి చెబుతున్నాను. Under 321 Cr.P.C., we have to examine all these things. అందుకోసం మీరు ఇచ్చిన మెమోలు కానీ, జీ.ఓ.లు కానీ తప్పని మేము చెబుతున్నాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సి.ఆర్.పి.సి.లో గ్రావిటీ ఉంటేనే పవర్ లేదనీ గ్రీవ్‌నెస్ లేకపోతే పవర్ ఉందనీ ఎక్కడయినా ఉందా? సిఆర్‌పిసి లో కానీ ఎక్కడయినా కానీ ఉందా?

Sri Ch. Vidyasagara Rao:- I am going to convince the Hon'ble Deputy Speaker, Sir. 321లో విత్‌డ్రా చేసుకోబడ్డ కేసు విత్‌డ్రాయల్ గురించి మాట్లాడు తున్నాను. ఈ కేసులో జడ్జిగారు వారికి శిక్ష ఇవ్వవచ్చా, లేదా అన్నది ఆ అంశం గురించి నేను మాట్లాడడం లేదు. As I told earlier, I feel that he should come out of the case and I want to congratulate him. ఆయన వ్యక్తిగతంలోకి పోవడంలేదు. ఆయన విడుదల కావాలని ఆశిస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సెల్ఫ్ కాంట్రాడిక్టరీగా ఉంది మీరు చెబుతున్నది. ఆయన ఇన్నోసెంటా, ఇన్‌క్లూడ్ చేసినట్లా?

Sri Ch. Vidyasagara Rao:- Sir, the case is not withdrawn by the Hon'ble Member. It is withdrawn by the Government.

(Interruptions)

Sri K. Prabhakara Rao (Amalapuram):- Where is the necessity of caste and other things .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్. ప్రభాకరరావుగారూ కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- క్యాస్ట్, తండ్రి పేరు ఏజ్ అవన్నీ ఉంటాయి. ఎందుకు హెజిటేట్ చేస్తున్నారు.

Sri Ch. Vidyasagara Rao:- Under 321 Cr.P.C. We have to examine all these things.

Mr. Speaker:- Is it for subjective satisfaction or objective satisfaction?

40 శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇందులో ఈ కేసు నమోదు అయిన తరువాత ఈ కేసులో ఇన్వెస్టిగేషన్ అయిపోవడం, ఛార్జిషీట్ ఫైల్ చేయడం, కమిట్ కావడం రాజమండ్రి ఫస్ట్ అడిషన్ సెషన్ జడ్జి ముందు ఈ కేసు వుండడం జరిగింది. 1989వ సంవత్సరంలో కేసు విచారణ పూర్తి అయింది. The trial was concluded and the witnesses were examined. దాని తరువాత 23-3-90 నాడు హోమ్ కార్యదర్శి నుంచి కేసు ఉపసంహరించుకోవలసినదిగా మెమోరాండం పంపడం జరిగింది. దానిపైన కలెక్టర్ వివరణ కోరారు. ఈ కేసు కోర్టు ట్రయల్ అవుతున్నప్పుడు పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన స్వంత నిర్ణయం తీసుకోవాలి. ఇందులో ఎవరి పలుకుబడి వుండకూడదు. కేసు విత్‌డ్రా చేసుకోవడం కోసం ఆయన రేపు పిటీషన్ ఫైల్ చేయవలసి వున్నా పూర్తి అధికారం ఆయనకే వున్నది. ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేదు. కానీ ఈ కేసు

విషయంలో 26-10-89 నాడు డిఫెన్స్ విట్‌నెస్ ఎగ్జామిన్ చేయబడ్డారు. తరువాత ఈ కేసు ఎన్నో సార్లు అడ్జర్న్‌మెంట్ అయిన తరువాత 28-11-89 నాడు పిటీషన్ ఫైల్ చేసి అడ్జర్న్‌మెంట్ చేసుకున్నారు. తరువాత 17-12-89 నాడు మరల వాయిదా తీసుకోబడింది. ఏదో పిటీషన్ పెట్టి ఇంకొక అడ్వకేట్ హైదరాబాద్ నుంచి వస్తున్నారని చెప్పి మరల 8-1-90కి అడ్జర్న్ అయి 9-1-90కి మరల వాయిదా పడింది. తమరికి తెలుసు అధ్యక్షా, ఒక జడ్జి ట్రియల్ కన్‌క్లూడ్ అయిన తరువాత దీనికి మెమో వున్నది. మెమోలో రిఫరెన్స్ వున్నది .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కోర్టులో ముద్దాయి మీద ఏమి జరిగినది ఇక్కడ మనకు అనవసరము.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమీ లేదు. దయచేసి కూర్చోండి ఏదయినా ఇన్‌కరెక్ట్‌గా వుంటే నేను కరెక్ట్ చేస్తాను.

Sri Ch. Vidyasagara Rao:- Sir, on 21st, the Public Prosecutor has filed a petition for adjournment of the case.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- వారు ఇంకా మాట్లాడడానికి తమరు అవకాశం యిస్తున్నారు. రూలింగ్ ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దానికి రూలింగ్ ఏమీ అక్కరలేదు. మెరిట్స్‌లోకి వెళ్ళకుండా మాట్లాడాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- గవర్నమెంట్ ఇచ్చిన మెమోలో ఈ అంశం వున్నది కాబట్టి నేను చదివివినిపిస్తున్నాను. నేను కేసు గురించి మాట్లాడడం లేదు. ఫైనల్‌గా 21-2-90 నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడ్జర్న్‌మెంట్ తీసుకున్నారు గవర్నమెంట్ ఇంటర్‌ఫియర్ వలన తీసుకున్నారు. సేషన్స్ కోర్టులో విత్‌డ్రావల్ ఆఫ్ ఎస్.ఎ. నెంబర్ 6 ఆఫ్ 89 ఒక్క నయాపైసా కానీ ఏ కోర్టులో, ఎక్కడా లాంగ్ అడ్జర్న్‌మెంట్ తీసుకోమని కలెక్టర్‌గారు ప్రాసిక్యూటర్‌ను కోరడం తమరు చూసి వుండరనుకుంటాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నా సంగతి ఎందుకు? తీసుకున్నారో, లేదో. ఆక్షేపణలు వుంటే చెప్పండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- తమరు కన్‌విన్స్ కావాలని చెబుతున్నాను. I wanted to convince you. I am not going into the merits of the case. "Withdrawal of the casc .... Obtaining of long Adjournment .... Regarding." అని కలెక్టర్‌గారు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గారికి లెటర్ వ్రాసారు. ఈ ఆఫీసు నెంబర్లు

చెప్పి తమరిని విసిగించదలుచుకోలేదు. తరువాత ఇదే కలెక్టర్‌గారు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గారికి 20-2-90న వుత్తరం వ్రాసారు. దాని రిఫరెన్స్ ఏమిటంటే ... I will give the references.

50 They have issued a G.O.Ms.No. 241, dated: 23.3.1990. The G.O. is like this:

"Prosecutions--East Godavari District, Kadiyam (Cr.No. 92/88 of II Town P.S., Rajahmundry) in S.C. No. 6/89 on the file of the Ist Additional District and Sessions Judge, Rajahmundry--Withdrawal--Orders--Issued.

HOME (COURTS-B), DEPARTMENT.

G.O.Ms.No. 241 Dated: 23.3.1990

1. Sri Jakkampudi Ramamohan Rao, M.L.A., Kadiyam, Letter dt: 12.2.1990

2. From the Director General and Inspector General of Police, Hyderabad, Lr. Rc. No. 9/CI/CID/90, dt. 2.3.90.

ORDER:

The Government have decided that the prosecution launched against Sri J. Ramamohan Rao, M.L.A. and others in S.C.No. 6/89 pending trial in the Court of the Ist Additional District and Sessions Judge, Rajahmundry (Cr.No. 92/88 of III Town P.S., Rajahmundry) be withdrawn.

2. The Collector and District Magistrate, East Godavari District is requested to instruct the law officer attached to the Court in which the above case is pending Trial to take action under (Centrâl Act 2 of 1974.)"

After the issue of the G.O., the Public Prosecutor has not filed the petition. He has not moved the Court. He has written to the Collector that unless the details, grounds are furnished for withdrawal of prosecution, it is not proper. The Collector in turn requested the Government to furnish the grounds. Then, the Government, issued the following Memo.

Memo No. 835/COURTS.B/90-3, HOME (COURTS.B) DEPT. Dated: 5-9-1991.

నేమేదో పిచ్చిగా యిస్తున్నామని మీ రీజన్స్ అన్నీ ఎందుకు? This is the Memo.

"The attention of the Collector and District Magistrate, East Godavari District is invited to his letters cited and he is informed that the Government after careful consideration, are of the view that there is no need to give reasons for withdrawal of the prosecution ordere in G.O. cited. The Collector and Dt. Magistrate, East Godavari District, is therefore, requested to implement the orders of the Government issued in the G.O. 1st cited to withdraw the prosecution in S.C. No. 6/89, on the file of the Ist Additional District and Sessions Judge, Rajahmundry, immediately." ఈవిధంగా

విషయము : జక్కంపూడి రామమోహనరావుప్కై చేసిన
అభియోగాన్ని ఉపసంహరించుకొనుటను గూర్చి.

జి.వో. యివ్వడం పబ్లిక్ ప్రాసిక్యూటర్ మీద, కలెక్టర్ మీద వత్తిడి తేసుకురావడం ఎంతవరకు సమంజసం అని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, మీకు తెలుసు, గతంలో ఎన్నో నిర్ణయాలు ఈ భారతదేశంలోనే కాదు. మొత్తం జుడీషియల్ నుండి మన రాజ్యాంగం, ముఖ్యంగా బ్రిటిష్ తదితర రాజ్యాంగాల నుండి తీసుకొని అధికరణలకు అనుగుణంగా అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగం తీసుకొని భారతదేశంలో 2 కాన్స్టిట్యూట్స్ స్వేయింగ్ చేశారని ప్రభుత్వం కూలిపోయిన సందర్భం తెలుసు. తమిళనాడు కానీ మిగిలిన కొన్ని ప్రభుత్వాలు కానీ ఎలా కూలిపోయాయో మీకు తెలుసు. అందుకోసం 356 క్రింద ఈ ప్రభుత్వం ఉండడానికి వీలులేదని చెబుతున్నాను. అందుకోసం దీనిని తమ ముందుకు తీసుకువచ్చాను. బ్రిటిష్ క్యాంప్‌బెల్ కేసు మీకు తెలుసు. The first Labour Government was thrown out for interference in prosecution. You know very well Sir, that in campbell case in British Government, for executive instructions to the Public Prosecutor, for interference, the Govt. was thrown out. ఆ గవర్నమెంట్ పోయింది. జస్ట్ ఇంటర్‌ఫియరెన్సుతో.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది ఇంటర్‌ఫియరెన్స్ కాదు. విత్‌డ్రా ఇంటర్‌ఫియరెన్స్ ఎందుకు అంటారు? The Government has got the powers to withdraw.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మొదలే ఇంటర్‌ఫియరెన్స్. విత్‌డ్రా కాదంటారు మీరు.

(నవ్వులు)

ఎప్పుడయితే రాజమండ్రి కలక్టర్‌గారిని అయ్యా, మీరు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గారిని అడిగి కేసు వాయిదా చేయించు అన్నప్పుడే ఈ రాష్ట్రప్రభుత్వం కూలిపోవలసి వచ్చింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జడ్జిగారికి చెబితే ఇంటర్‌ఫియరెన్స్ కానీ, కేసు ఎత్తేసుకుంటున్నాం. అంటే ....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అయితే ఈ బ్రిటన్‌లో జరిగిన క్యాంప్‌బెల్ కేసులో ఎంతో తీవ్రంగా ప్రభుత్వం కూలిపోతే, అంతే తొందరగా మీరు కూడా కూలిపోతారనే భావన మాకు లేదు. ఆ ఆచార సంప్రదాయాలు మనకు లేవు కానీ, మన సంప్రదాయంలో కూడా ఇటువంటి కేసు విత్‌డ్రా అయింది. ఈ భారతదేశంలో ఇలా జరిగిందా? చెప్పండి. మాకిచ్చిన జవాబులో

(అంతరాయం)

"The Government after careful examination of the issue decided to withdraw the prosecution in public interest (S.C.No.6/89) pending trial and accordingly orders were issued in G.O.Ms.No. 241, Home, dated: 23.3.1990. Since the Collector, East Godavari District sought for a clarification on the said orders, instructions were

issued in Memo No. 835/Courts.B/90-3, dated: 5/9/91." జడ్జికి చెప్పాలి, ప్రజలకు చెప్పాలి. పబ్లిక్ నుండి ఏమిటో చెప్పాలి కదా సర్. ఒక పబ్లిక్ రిప్రజెంటేషన్ హరిజనుడి హత్యతో ఉంటే, పబ్లిక్ ఇంటరెస్ట్‌తో విత్‌డ్రా చేశామంటే, పబ్లిక్ ఇంటరెస్ట్ అంటే ఏమిటో స్పష్టంగా చెప్పాలి కాబట్టి, ఈ కేసులో ఇంటర్‌ఫియరెన్స్ కావద్దని మనవిచేస్తున్నాను. It is the bounden duty of the Government to furnish the details and the reasons for such withdrawal. అయితే మీ సమయాన్ని వృధాచేయకుండా 2 సంఘటనలు చెప్పి ముగిస్తాను. సెక్షన్ 321లో మీరన్న ప్రకారం ఇందులో వివిధ ప్రాంతాలలో ఉపసంహరించుకోవడంతో, గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో వున్నప్పుడు ఉపసంహరించుకోవడానికి మేము అబ్జెక్ట్ చేశాము. అవి చార్జిషీటు ఫైల్ అయినాయి కానీ దారుణమయిన హత్యలు కాదు. చిన్న చిన్న నేరాలు ప్రజాప్రతినిధుల వల్ల జరిగినా, మంత్రుల వల్ల జరిగిగా, విత్‌డ్రా చేయడానికి వీలులేనిది అబ్జక్ట్ చేశాము. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ పద్ధతి మొదలయింది. అసలు ఏ చెన్నారెడ్డిగారి ప్రభుత్వందో అంశం ఉండవచ్చు. ఈ కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్స్‌కు సంబంధం ఉందో లేదో నాకు తెలియదు కానీ, ఇందులో స్పష్టంగా చెబుతున్నాను. ఈ 321 క్రింద ప్రాసిక్యూషన్ ఇంటర్‌ఫియరెన్స్ కావలసినంత ఉంది. The Section merely authorises the Public Prosecutor to withdraw from the prosecution and does not enable him to withdraw the case itself. దీని ఇంటర్‌ప్రెటేషన్ వేరే ఎవరిదో ఉంటే ఉండవచ్చు. He cannot withdraw the case. He can withdraw from the prosecution. Only to that extent, they can take use of the Section.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నంబర్ ఆఫ్ జుడీషియల్ డెసిషన్స్ ఉన్నాయనుకోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను సబ్‌స్టాన్షియల్‌గా 4,5, విషయాలు చెప్పి ముగిస్తాను. "The Legislature has not defined the circumstances under which a withdrawal under this section should be made and it is not possible to lay down any hard and fast rule circumscribing the limits within which a withdrawal can be made. The section has been expressed in very general terms, and it is not intended to limit the materials on which action may be taken." దీనిని వారు నిశితంగా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉంది. సెక్షన్ 321 సి.ఆర్. పి.సి. ప్రకారం, there is possibility of indiscriminate use by the officers. దీనిని ఇన్‌డిస్‌క్రిమినేట్‌గా అధికారులు దుర్వినియోగం చేసి ఈ సెక్షన్ ఉపయోగించుకునే అవకాశం ఉంది కాబట్టి దీనిని ఎమెండ్ చేయాలని కోరుతున్నాను. This deserves to be amended. పొలిటికల్ ఇన్‌ఫ్లుయెన్స్ కానీ, ఎటువంటి ఫేవర్ కానీ చేయడానికి వీలులేదని స్పష్టంగా ఉంది. కానీ ఇందులో ఇవన్నీ జరిగాయని మనవి
12.00 ము. చేస్తున్నాను. అందువల్ల నేను చెప్పేది ఏమిటంటె పబ్లిక్ ప్రాసిక్యూటర్ యీ కేసులో ఇంటర్‌ఫియర్ కావడానికి వీలులేదు; అది చెప్పడానికి నేను మీ కేసుకు సంబంధించి మెరిట్స్ డీ మెరిట్స్ విషయంలో చదువుతాను. అంతేకాకుండా దీనిమీద గ్రౌండ్స్ ఏమిటో కూడా మంత్రిగారు ఫర్నిష్ చేయలేదు. వాటిన్నైనా మంత్రిగారు ఫర్నిష్ చేయాలని కోరుతున్నాను. అందులో యీ సీక్రసీని మైన్‌టైన్ చేయాలని, అలా చేయకపోతే యీ ప్రమాదం ఉందనేది కూడా చెప్పలేదు. ఇప్పుడు హత్యకు

గురిఅయిన వారికి చేసినట్లు యీ క్యాజులవల్ల అనిపిస్తుంది. యీ విధంగా యీ రాష్ట్రప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తున్నదని చెప్పడానికి ఆస్కారం కనిపిస్తున్నది. ఇప్పుడు నేను చెప్పేది ఏమిటంటే యీ విధంగా చరిత్రలో యిదివరకు జి.వో. లు యిష్యూచేసినది ఏ రాష్ట్రప్రభుత్వం కాని, కేంద్ర ప్రభుత్వం కాని లేదు. కాబట్టి మంత్రిగారిని యీ జి.ఓ. లన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ నేను కొన్ని క్యాజెస్ దీనికి సంబంధించి చదువుతాను.

"The sole consideration for the Public Prosecutor when he decides to withdraw from the prosecution is a larger factor of the administration of public justice. The interest of public justice should be the paramount consideration."

"Withdrawal of case is entirely within the discretion of Public Prosecutor. Political favours, party pressures and other like factors are no considerations for the Public Prosecutor for withdrawing from prosecution.

It is the ends of justice which must always be kept in mind while considering a case of withdrawal of prosecution."

"The section contemplates action undercircumstances, such as inexpediency of a prosecution for reasons of State necessity to drop the case on grounds of pubic policy, credible information having reached the Government as to the falsity of the prosecution evidence and other matters of such description. (Public Prosecutor merely saying that it is not expedient to proceed with the prosecution - Held not sufficient)."

Therefore, this Public Prosecutor refused to file the Petition and asked the Government to furnish the grounds.

"A withdrawal from prosecution must be formally made. The Public Prosecutor should state that he does not want to prosecute the accused for certain alleged acts or omissions. Such a statement although it may be expressy made or implied from the circumstances, must clearly show the intention not to prosecute the case against the accused.

(Application for withdrawal of case on ground of defects in initiation of proceedings - Defects in the initiation must be stated in the application). (Memo filed in Court that charge-sheet was filed under mistaken view of law as to jurisdiction that only a different Court has jurisdiction does not amount to withdrawal.)"

You are not supposed to interfere. There should not be any interference.

"In applying for withdrawal the Public Prosecutor should merely state his grounds for the withdrawal and should not attempt to influence the judgment of the Court and prevent it from following its independent opinion."

"(Application for withdrawal from prosecution on ground that Government has passed order for withdrawal--No reasons assigned for

such order--Court giving consent mechanically without application of mind--Order not sustainable.)(The Prosecutor cannot be permitted deliberately to withhold the grounds that prompted him to withdraw from prosecution because unless the grounds are mentioned it is not possible for the Court to decide whether they are extraneous to the interests of justice.")

"Ordinarily the Public Prosecutor is bound to give reasons but sometimes reasons of State may be of very confidential nature, and it may not be possible for the Public Prosecutor to disclose those reasons. In such cases, it is the duty of the Public Prosecutor to give an affidavit of some responsible officer of the State to the effect that the reasons are of a confidential nature, and it would not be in the public interests to disclose them."

శ్రీ జి· ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, నేను చెప్పేది ఏమిటంటే యీ రామమోహనరావు రాజమండ్రి జైలునుంచి విడుదల కావడానికి వీలుగా కేసును విత్‌డ్రా చేసుకున్నారు· కాని ఆ పవర్ ప్రభుత్వమునకు గాని యీ డిపార్టుమెంటుకు సంబంధించినవారికి ఎవరికీ లేదు· కేవలం ప్రొసీజరు ప్రకారం పెళ్లి పబ్లిక్ ప్రాసిక్యూటర్ రీజన్స్ ఉంటే కేసును విత్‌డ్రా చేసుకుంటున్నట్లు జడ్జిముందు పెడతాడు· అంతేగాని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను కేసును విత్‌డ్రా చేసుకొనమని ఆర్డర్సు యిచ్చే అధికారం యీ ప్రభుత్వానికి లేదు· ఇప్పుడు సి·ఆర్·పి·సి· 321 క్రింద విత్‌డ్రా చేసుకున్నట్లు మంత్రిగారు చెపుతున్నారు· కలక్టరు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు వ్రాయాలి· 28-4-1991న వ్రాసిన లేఖలో కలక్టరుగారు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను యీ కేసు విత్‌డ్రా చేసుకొమని ఆర్డర్సు వేసారు· దానికి కారణాలు ఏమీ చెప్పలేదు· దీనికి గాను గవర్నమెంటు యీ కేసును విత్‌డ్రా చేసుకోవడంలో బాధ్యతగా వ్యవహరించలేదనిపిస్తుంది· మంత్రిగారు మేము కన్విన్స్ అయ్యేవరకూ చెప్పే బాధ్యత ఉందని మనవిచేస్తున్నారు· అసలు ఎందుకు ఆయన విడుదలకావడానికి వీలుగా కేసు విత్‌డ్రా చేసుకుంటున్నారో చెప్పాలి కదా?

The Section 321 reads like this:-

"321-Withdrawal from prosecution:- The Public Prosecutor or Assistant Public Prosecutor in charge of a case may, with the consent of the Court, at any time, before the judgment is pronounced, withdraw from the prosecution of any person either generally or in respect of any one or more of the offences for which he is tried; ..." కనీసం ఫలానా రీజన్సువల్ల దీనిని విత్‌డ్రా చేసుకొంటున్నామని చెప్పి మీరు చేసే పని అయినా జస్టిఫై చేసుకోవాలి కదా· ఏమీ లేకుండా, మేము ఏమీ చెప్పవలసిన అవసరం లేదు, మేము ప్రభుత్వంలో ఉన్నాము కనుక మీరు విత్‌డ్రా చేయండని అంటే ఈ గవర్నమెంటు ఆర్డర్సు అన్నీ పొలిటికల్‌గా పోతాయన్న మాట· హోం మినిస్టరుగా, చీఫ్ మినిస్టరుగా ఎవరు ఉంటే వారు ఇచ్చే ఆర్డర్సు ఇవి· అఫీషియల్‌గా ఇచ్చే ఆర్డర్సు కాదు· ఇది సెక్రటరీ ఇచ్చింది కాదు· కొంతమంది సభ్యులు చెప్పారు· మమ్మలను ఫాల్సుగా ఇంప్లికేట్ చేసారు కనుక మేము చేసామని చెప్పారు· నేను అడుగుతున్నాను· ఈ రోజు మా పార్టీవారిని, మా పార్టీ శాసనసభ్యులు చాలా మంది మీద కేసులు పెట్టారు· నేను వారి పేరు చెబుతాను· శ్రీ శివారెడ్డిగారి మీద పెట్టారు, శ్రీ బలరామకృష్ణారెడ్డిగారి మీద పెట్టారు, శ్రీ పి· ఇంద్రారెడ్డిగారి మీద పెట్టారు; శ్రీ రామకృష్ణారెడ్డిగారి మీద పెట్టారు· ఏమీ చేయకపోయినా పెట్టారు· ఇదే శాసనసభలోని ఐదారుగురు శాసనసభ్యుల మీద కేసులు పెట్టారు· మీరు అవన్నీ విత్‌డ్రా చేస్తారా? ఇక్కడ మీరు రీజన్సు ఏమీ

చెప్పకుండా చేసారు కదా. మీ పార్టీ శాసనసభ్యుడు చాలా హుందాగా బిహేవ్ చేసాడు. మీ శాసన సభ్యుడు కనుక గౌరవించుకున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది ఒక్కటే రిలవెంటు; మిగిలినవన్నీ ఇర్రిలవెంటే.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మా శాసనసభ్యులను కూడా ఫాల్సుగా ఇంప్లికేట్ చేసారు. శ్రీ శివారెడ్డిగారిని కాని లింగారెడ్డిగారిని కాని ఇంద్రారెడ్డిగారిని కాని రామకృష్ణారెడ్డిగారిని కాని గోపాలకృష్ణారెడ్డిగారిని కాని - ఈ విధంగా చాలామందిని ఇంప్లికేట్ చేసారు. మీరు ఇదే న్యాయం అందరికీ వర్తింపజేస్తారా? కొంతమంది సభ్యులు చెప్పారు. 1988లో తెలుగుదేశం ప్రభుత్వం ఉంది కనుక శ్రీ జక్కంపూడి రామమోహన రావుగారిని ఫాల్సు ఇంప్లికేటు చేసారని చెప్పారు. అందువల్ల విత్‌డ్రా చేసుకున్నామని చెప్పి వారి నుంచి వచ్చింది. ఈ రోజున మేము చెబుతున్నాము. మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మా శాసనసభ్యులమీద తప్పుడు కేసులు పెట్టడం జరిగింది. ఫాల్సు ఇంప్లికేట్ చేసారు. వారు హాస్పిటల్సులో ఉంటే కూడా వారి పేర్లు ఇన్‌క్లూడ్ చేసారు మీరు. వారు ఇక్కడ హాస్పిటల్సులో ఉన్నారు. ఎక్కడో మర్డర్సు జరిగాయి. వాటికి మీరు ఇంప్లికేట్ చేసారు. ఆ చేసిన వారిని వదలిపెట్టి శాసనసభ్యులమీద పెట్టారు. మేము అధికారంలోకి వచ్చాము కనుక మా వాళ్ళు ఏమీ తప్పు చేసినా కూడా మేము వదలిపెట్టుకుంటామని మీరు చెబుతారా? శాసనసభ్యులు ఆ సమయంలో స్పాట్‌లోకి పోయినా కూడా వదలి పెట్టుకుంటామని చెబుతారా? అందరికీ ఒకే న్యాయం వర్తింప చేస్తాము అని ప్రజలకు తెలియాలి. మేము అధికారంలో ఉన్నాము కనుక మీమీద కేసులు పెడతాము, మీరు ఏమీ చేయకపోయినా కేసులు పెడతాము, మా వాళ్ళు తప్పులు చేసినా తీసివేస్తాము అనే పద్ధతి మీద అవలంభిస్తే ఇది ప్రజాస్వామ్యం కాదని నేను తెలియజేస్తున్నాను.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, ప్రభుత్వం ఎవరిమీద కేసులు బనాయించలేదు. కంప్లయింట్సు ఇచ్చారు. వాటిలో దావాదారులు ఉన్నారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ప్రభుత్వం కాదు చెప్పింది, ఫాల్సుగా ఇంప్లికేటు చేసారని కొంతమంది సభ్యులు చెప్పారు. అప్పుడు కూడా ప్రభుత్వం పెట్టలేదు, కేసులు పోలీసు వాళ్ళు పెట్టారు.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- ఆ పాయింటు జి.ఓ.లో ఎక్కడా మెన్షను చేయలేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఒక హరిజన హత్యకు సంబంధించింది. ఆ రోజు కూడా వైఫ్ పెట్టింది. అది గవర్నమెంటు పెట్టలేదు. శ్రీ ఎన్.టి. రామారావుగారు కాని హోం మినిస్టరు గారు కాని చెప్పింది కాదు, అక్కడున్నటువంటి పోలీసులు పెట్టిన కేసు అది. ఈ రోజున కూడా అదే మాట చెబుతున్నాము. ఈనాడు హోం మినిస్టరు శ్రీ మైసూరారెడ్డిగారు పెట్టారని చెప్పడం లేదు. పోలీసు యంత్రాంగం మీ క్రింద పని చేస్తున్నది.

Dr. M.V. Mysoora Reddy:- Government has not given any reasons. ప్రభుత్వం ఫాల్సుగా ఇంప్లికేట్ చేసిందని చెప్పలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- యూనియన్ టెరిటరీలో అంటారు. ఆ ప్రభుత్వ టైములో ఆ ప్రభుత్వం వేయించిందని అంటారు తప్ప ఎప్పుడు ఛార్జిషీటు లోకల్ ఎస్.ఐ. పెడతాడు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఎవరైనా పెడతారు, ఎప్పుడైనా ఎస్.ఐ. కేసు పెట్టారు. నేను అదే చెబుతున్నాను. ఇప్పుడు మైసూరారెడ్డిగారు పెట్టారని నేను చెప్పడం లేదు. అలాగే అప్పుడు హోం మినిస్టరుగా ఉన్నటువంటి శ్రీ ఎ. మాధవరెడ్డిగారు పెట్టారని నేను చెప్పడం లేదు. ఎవరు ఉన్నా కూడా ఎస్.ఐ. పెడతాడు కంప్లయింటు మీద. వీరికి లేని అధికారాలు సంక్రమింపజేసుకొని ఇప్పుడు నేను కేసు యొక్క డిటెయిల్సులోకి పోవడం లేదు. హరిజనుడిని హత్య చేసారని వైఫ్ చెప్పింది. ఛార్జిషీటు వేసాడు, ట్రయల్ జరుగుతున్నది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కాని కలెక్టరు కాని విత్ డ్రా చేయాలని కోరలేదు. అయినా ప్రభుత్వం ఇచ్చింది. ఇదే అసెంబ్లీలో చర్చ కూడా జరిగింది. దాని తరువాత కలెక్టరు రెండు లెటర్సు వ్రాసారు. మీరు రీజన్సు చెప్పాలని చెప్పాడు. మీకు ఏమైనా గ్రౌండ్సు ఉంటే చెప్పండి మేము విత్‌డ్రా చేసుకొడానికి అని చెప్పాడు. కేసు కూడా లాంగ్ ఎడ్జర్నమెంటు తీసుకున్నారు. కలెక్టరు పబ్లిక్ ప్రాసిక్యూటరు మీద ఒత్తిడి చేసి ప్రభుత్వం నుంచి నాకు ఒక మెమో వస్తున్నది లాంగ్ ఎడ్జర్నమెంటు తీసుకోమని చెప్పి అన్నారు. ఈ రోజున మీరు ఒక పాలసీ పెట్టండి. ఈనాడు రాష్ట్రంలో లా అండ్ ఆర్డరు లేకుండాపోతున్నది. ఈవిధంగా మీ శాసనసభ్యులు కాని, మీ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు కాని - ఎవరైనా సరే తప్పులు చేస్తున్నారని అంటే మేము వారిని వదలి పెట్టుకుంటూపోతామని అని అంటే అది మంచిది కాదు. ఒక పద్ధతి అవలంభించండి. చట్టం ముందు అందరూ సమానం. సిఆర్‌పిసి కాని ఐపిసి కాని రూల్సు ఉన్నాయి, రాజ్యాంగం ఉంది. రాజ్యాంగబద్ధంగా చేయాలి. కాని ఈ విధంగా ఎబ్రప్టు ఆర్డర్సు వేసి మాకు అధికారం ఉందని కలెక్టరు అడిగిన దానికి కూడా మేము ఏమీ రీజన్సు చెప్ప వలసిన అవసరం లేదు, నీవు విత్‌డ్రా చేసుకో అని చెప్పి చెప్పడం రాజ్యాంగ విరుద్ధం. రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ ప్రభుత్వం పనిచేస్తున్నది. కనుక ఈ ప్రభుత్వానికి పరిపాలన చేసే నైతిక హక్కు లేదని ఈ సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి ఏమాత్రం నైతిక హక్కు ఉన్నా కూడా కలెక్టరు అడిగినప్పుడు, పబ్లిక్ ప్రాసిక్యూటరు అడిగినప్పుడు సరైన సమాధానం చెప్పకుండా, వారు చేసిన దానిని సమర్థించుకోలేకుండా బ్లాంకెట్‌గా మేము నీకు ఏమీ చెప్పవలసిన అవసరం లేదని అంటే ఏమిటి సార్. ఆయన కూడా డిస్ట్రిక్టు మేజిస్ట్రేట్.

1. He is part and parcel of the Government.
2. He is empowered with magestrial powers.
3. He is asking the Government to show some reasons.

దానికి కూడా మేము ఏమీ చేయము, మేము మా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాము అనేవిధంగా హోం మినిస్టరుగారు ఆర్డర్సు ఇవ్వడమనేది ఇల్లీగల్ అని మనవిచేస్తున్నాను. ఇది న్యాయం కాదు. పరిపాలన చేసేవారికి ఒక న్యాయం, బీదవారికి ఒక న్యాయం అంటే మాత్రం అది మంచిది కాదు. ఎప్పుడూ మేము హరిజనులకోసం ఉన్నామని చెప్పే కాంగ్రెస్ పార్టీ ఈవిధంగా హరిజనుడి హత్య కేసులో ప్రవర్తించడం మంచిది కాదు. న్యాయాన్యాయాలు తేలనీయండి. ఏమైనా ఉంటే కోర్టులో తేలుతుంది. తప్పు చేస్తే శిక్షిస్తారు, తప్పు చేయకపోతే వదలిపెడతారు. ఎవరైనా సరే - నేను అయినా సరే - ముఖ్యమంత్రి అయినా సరే, ప్రధానమంత్రి అయినా సరే - తప్పు చేస్తే

శిక్షింపబడవలసిందే. ఎవరినీ వదలిపెట్టే ప్రశ్న జరగకూడదు. రాజ్యాంగంలో అది ఉంది, ఎవరూ కోర్టుకు అతీతంకాదు; న్యాయానికి అతీతం కాదు. తప్పు చేస్తే ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా అందరూ శిక్షకు అర్హులే. కనుక శాసనసభ్యులకు ఒక చట్టం, మామూలు ప్రజలకు ఒక చట్టం అనేది మాత్రం మంచిది కాదు. ప్రభుత్వానికి మంచి పేరు రాదు. మీరు తప్పకుండా ఈ జి.ఓ.లు విత్‌డ్రా చేసుకోవాలి. ప్రభుత్వానికి ఏమాత్రం నైతిక బాధ్యత ఉన్నా హోం మినిస్టరు కాని ముఖ్యమంత్రి కాని వారి పదవులకు వెంటనే రాజీనామా చేయాలని నేను డిమాండు చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, నేను కూడా సిగ్నేటరీని. నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎవరైనా సరే పార్టీకి ఒక్కరే.

శ్రీ కె. ప్రభాకరరావు:- నిన్న ఒక్కొక్క పార్టీకి ఇద్దరు, ముగ్గురు చొప్పున మాట్లాడారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎప్పుడైనా ఎక్సెప్షన్ను చేసామని ఇక రోజూ ఎక్సెప్షనల్‌గా పోతే ఎలాగ? మీకు నేను చెప్పనక్కర లేదు. ఈ ప్రొసీజరు మీకు తెలుసు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇది రూల్సుకు వయలేషన్ అవుతుంది. నిన్న శ్రీ రఘుమా రెడ్డిగారు ఒక్కరే మాట్లాడారు.

Sri K. Prabhakara Rao:- I will touch only the pertinent points. I have from the East Godavari District.

శ్రీ ఎ. రాంబాబు (రేపల్లె):- అధ్యక్షా, నిన్న 304లో చాలామందిని ఎలౌ చేసారు. ఇప్పుడు దీనిలో మేమందరం సంతకాలు పెట్టాము. అందువల్ల మేమందరం మాట్లాడడానికి ఎలౌ చేయాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నోటీసు మీద సైన్ చేసినవారందరికీ ఇవ్వడమనేది 304లో సాంప్రదాయం కాదు. పార్టీకి ఒకరికి ఇవ్వడమే సాంప్రదాయం. ఎప్పుడైనా అరుదుగా, సాంప్రదాయానికి భిన్నంగా అందరి అనుమతితో వ్యవహరిస్తే అది సాంప్రదాయంగా తీసుకోకూడదు. మనం అరుదుగా చేసేటటువంటి ఆ డీవియేషనును సాంప్రదాయంగా తీసుకోకూడదు.

శ్రీ కె. ప్రభాకరరావు:- కొంచెము రిలాక్స్ చేయండి. నేను ఇచ్చాను అలాగ.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు:- ఈ మాటరులో ఎక్కువ మంది మాట్లాడవలసింది ఏమీ లేదు.

శ్రీ కె. ప్రభాకరరావు:- నేను ఎక్కువ టైము తీసుకోను. బేర్ పాయింట్సునే నేను టచ్ చేస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శ్రీ రాంబాబుగారు ఒరిజినల్‌గా నోటీసు ఇచ్చారు. మీరు లేటుగా నోటీసు ఇచ్చారు. అందుచేత ముందు ఆయనకు అవకాశం ఇచ్చిన తరువాత చూద్దాము.

శ్రీ ఎ. రాంబాబు:- అధ్యక్షా, శ్రీ జక్కంపూడి రామమోహనరావుగారు అనే ఒక అధికార శాసనసభ్యుడు మీద పెట్టినటువంటి ఐపిసి 302 మర్డరు కేసును ఉపసంహరిస్తూ ప్రస్తుత ప్రభుత్వం 22-3-1990వ తేదీన విడుదల చేసిన జి.ఓ.ను విత్‌డ్రా చేసుకోవలసిందిగా కొంతమంది సభ్యులు 304లో మాట్లాడడం జరిగింది. శ్రీ జక్కంపూడి రామమోహనరావుగారిమీద ఈ మర్డరు కేసును పెట్టినప్పుడు మిత్రులు శ్రీ జక్కంపూడి రామమోహనరావుగారు శాసనసభ్యుడు కాదు. ఒక సామాన్య పౌరుడుగా ఉన్నపుడు, ఈ ప్రభుత్వం అధికారంలో లేనప్పుడు, ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షమైనటువంటి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు శ్రీ జక్కంపూడి రామమోహనరావు అనే
20 వ్యక్తి మీద ఒక మర్డరు కేసు పెట్టడం జరిగింది. ఆయన మీద ఈ మర్డరు కేసు పెట్టిన తరువాత ఆయన కడియం నియోజకవర్గం నుండి ఎన్నికై ఈ శాసనసభలో కడియం ప్రజల తరఫున శాసన సభ్యులుగా ఉన్నారు. శాసనసభలో అందరికి తెలుసు. ఈ తెలుగుదేశంపార్టీ ఓడిపోయి ఈనాడు ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నటువంటి ఈ తెలుగుదేశం పార్టీ దుష్టపరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన అనేక వ్యక్తుల మీద తప్పుడు కేసులు బనాయించి మానసికంగాను శారీరకంగాను చిత్రవధలు చేసినటువంటి సంఘటనలు వారి గత సంవత్సరాల పాలనలో కోకొల్లలుగా చరిత్రలో ఉన్నాయి. శ్రీ జక్కంపూడి రామమోహనరావుగారి మీద తెలుగుదేశం పార్టీ అధినేతలు కుట్రపన్ని అమాయకులు అయిన వారి మీద కేసు పెట్టి నడి బజారులో సంకెళ్లు వేసి వారిని చిత్రవధలు చేసిన సంఘటన ఆంధ్ర ప్రజలు మరచిపోరు.

(Shame Shame అని ట్రెజరీ బెంచెస్ వైపు నుంచి కేకలు)

మిత్రులు విద్యాసాగరరావుగారు ఇందాక మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వము వ్యవహరించింది కాబట్టి తక్షణమే రాజీనామా చేయాలని కోరుతున్నాను అన్నారు. నేను ఒక శాసన సభ్యునిగా చెబుతున్నాను. నిజంగా ప్రస్తుత ప్రభుత్వము జి.ఓ.ను రాజ్యాంగానికి వ్యతిరేకంగా విడుదల చేస్తే నిజంగా తక్షణమే రాజీనామా చేయవలసి ఉందని కోరతాను. సిఆర్‌పిసి రాజ్యాంగానికి అనుగుణంగా ఉందో లేదో ఒకసారి విద్యాసాగరరావుగారిని చెప్పమనండి. సిఆర్‌పిసి 321 అధికరణ క్రింద రాష్ట్రప్రభుత్వంనకు పబ్లిక్ ఇంటరెస్ట్ దృష్ట్యా ఎవరి మీద కేసుగాని అభియోగం చేస్తే ఆయన మీద జడ్జిమెంటుకు ముందు విత్‌డ్రా చేసుకునే అధికారం 321 క్రింద రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నదా, లేదా అని అడుగుతున్నాను. ఈవాళ చాలెంజ్ చేస్తున్నాను. విద్యాసాగరరావుగారు చెప్పారు. పార్లమెంటులో కనుక 321 ను రద్దు చేసినట్లయితే - ఈ జి.ఒ.ను రద్దు చేసే దానికి ఈ ప్రభుత్వము సిద్ధంగా ఉందని మనవిచేస్తున్నాను. వారు చెప్పారు ఇందాక .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు మార్చమని అడుగుతున్నారు. 321 ని మార్చమని అడుగుతున్నారు.

శ్రీ ఎ. రాంబాబు:- విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ - చలిచీమను కౄరమృగంగా చిత్రీకరించడానికి విపరీతమైన యిబ్బందులు పడినారు. భూతఅద్దంలో చూపించడానికి అయా పుస్తకాలు చదివి వినిపించారు ఈ ప్రభుత్వానికి ఆ అధికరణ క్రింద లేదని. 1977 సంవత్సరంలో జనతా ప్రభుత్వము ఉన్నప్పుడు శ్రీ జార్జిఫెర్నాండెజ్ మీద బరోడా డైనమేట్‌కు సంబంధించి ఒక కేసు ఉంటే 121 ఎ - 120 - బి క్రింద కేసు నమోదు చేస్తే కాంగ్రెసు ప్రభుత్వము అధికారం

కోల్పోయి జనతా ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పుడు బరోడా డైనమేట్ కేసు విషయంలో యిట్లాంటి జి. ఒ. తోనే రద్దు చేసిన మాట వాస్తవం కాదా?

(అధికారపక్షం వైపు నుంచి చప్పట్లు)

అప్పుడు ఆ ప్రభుత్వములో అద్వానీగారు, వాజ్‌పేయిగారు మంత్రులుగా ఉన్నారు ... సెంట్రలు మినిష్టరుగా ఉన్నారు ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అద్వానీగారు లేరు. వాజ్‌పేయిగారే మంత్రిగా ఉన్నారు.

శ్రీ ఎ. రాంబాబు:- ఆ విషయం విద్యాసాగరరావుగారికి తెలియనిది కాదు. తెలిసినా కూడా ఎందుకు ఈ రకంగా ఆర్గ్యుమెంటు చేసినారు? అంతేకాదు యం.పి.లో తహాశిల్దారుసింగు అనే బందిపోటుసింగు ఉంటే ఆయన మీద కేసులు ఉపసంహరించుకుని యం.పి.గా ఆయన బి.జె.పి. తరఫున గెలిపించిన ఘనత మీ బి.జె.పి.కే దక్కింది. నిజంగా ఆ సాంప్రదాయం -వారు క్షమించాలి.

(షేమ్, షేమ్ అని ట్రెజరీ బెంచెస్ వైపు నుంచి)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ... అభ్యంతరం లేదు. వారికి నేనే చెప్పాను. సెక్షను 321 లో లూప్‌హోల్స్ ఉన్నాయనే విషయాలు నేనే వారికి చెప్పాను. శ్రీ జార్జిఫెర్నాండెజ్ మీద పబ్లిక్ ఇంటరెస్ట్‌తో ప్రభుత్వం మారిన తరువాత In the longer interest of the public అది విత్‌డ్రా చేయకపోతే ఏజిటేషను వస్తుందని చేశారు. నేనే చెప్పాను. మధ్యప్రదేశ్‌లో అతను కేసులో లేడు. అతను ఎక్విట్ అయినాడు. కోర్టుకు వెళ్లినది కేసు. రీజన్సు మేము చెప్పలేదు. వ్యక్తిగతానికి సంబంధించినది. వ్యక్తిగతముగా చనిపోయాడని ...

శ్రీ ఎ. రాంబాబు:- పబ్లిక్ ఇంటరెస్టు గురించి మాట్లాడుతున్నారు సభ్యులు. ఒక వ్యక్తిని మర్డరుకేసులో దోషిగా చిత్రించిన తరువాత ఆయనను శాసనసభ్యునిగా ఆ నియోజకవర్గము ప్రజలు పంపించిన శ్రీ జక్కంపూడి రామమోహనరావుగారి మీద కేసు విత్‌డ్రా చేశారంటే కడియం నియోజక వర్గం ప్రజల ఇంటరెస్టు గురించి కాదా అని నేను అడుగుతున్నాను. వారి మీద కేసులు పెట్టిన తరువాతనే ఆయనను కడియం నియోజకవర్గం ప్రజలు ఎన్నుకున్నారు. ఇందాక ముద్దుకృష్ణమ నాయుడు మాట్లాడుతూ మా మీద కేసులు పెట్టారు, అవన్నీ విత్‌డ్రా చేస్తారా అని అడిగారు. 321 అధికరణం క్రింద అధికారం ఉంది. మీరు కూడా అప్లికేషన్సు పెట్టుకోండి. ప్రభుత్వం పరిశీలిస్తుంది. మీరు మాట్లాడుతూ చెప్పారు. మీ ప్రభుత్వం ఏడు సంవత్సరాలు అధికారం చేసింది. చాలా సంతోషం. మీరు XXX శాసనసభ్యుడు మీద ఎన్ని కేసులు విత్‌డ్రా చేసుకున్నారో మీకు గుర్తుందా? **Under Section 147, 148 and 324 of IPC.**

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు సర్టిఫికెట్లు యివ్వవద్దు. విత్‌డ్రా చేసుకునే సాంప్రదాయాలు ఉన్నాయని చెప్పండి. గత ప్రభుత్వములో నిదర్శనాలు ఉన్నాయని చెప్పండి.

---

XXX Expunged as ordered by the Chair.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ...

శ్రీ ఎ. రాంబాబు:– ఈ విధంగా వారి మీద నాలుగు కేసులు ఉన్నాయి. మధ్యలో ఇంటరు ఫియరు చేయవద్దు. మధ్యలో లేస్తే నేను కన్‌ఫ్యూజ్ అవుతాను. నేను క్రొత్తవాడిని. వారికి అవకాశం తరువాత యివ్వండి. వారు సీనియరు మెంబరు.

(ఇంటరప్షన్స్)

(అధికారపక్షం వైపు నుండి చాలామంది గౌరవ సభ్యులు మాట్లాడడానికి ఒకేసారి లేచారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ముందు సభను ఆర్డరులోనికి తీసుకుని రావాలి. అంతమంది మాట్లాడడానికి ప్రయత్నం చేస్తే ఎట్లాగు? సుధీర్‌కుమార్ మీరు మీ సీటులో కూర్చోండి. హౌస్ ముందు ఆర్డరులోనికి రావాలి. I cannot allow everybody to speak. Please allow the House to come to order.

(శ్రీమతి ఎన్. రాజకుమారిగారు లేచి గట్టిగా మాట్లాడడానికి ప్రయత్నం చేశారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి యిది తీవ్రమైన విషయం. హౌస్ ఆర్డరులో ఉంటే చర్చించి విషయాలు తెలుసుకోవాలే తప్ప డిస్ఆర్డరులో హౌస్‌ను పెట్టి షౌట్స్ చేసినంత మాత్రాన న్యాయం జరిగిందని అనుకోవడం – షౌట్స్ చేయలేకపోతే వారికి అన్యాయం జరిగిందని అనుకోవడం– ప్రజలు మాత్రము అట్లాగ అనుకోరు. సభ అనుకోదు. Please resume your seat.
.30 చాలా సందర్భాలలో మీరు ఒకేమారు లేస్తున్నారు. ఎవరూ అట్లా లేవకూడదు. రాంబాబుగారు చెప్పిన దానిలో పస లేకపోతే తోసివేద్దాం. భయం ఏమీ లేనప్పుడు ఆయనను పాయింటాఫ్ ఆర్డర్ చెప్పనీయండి. దానిలో విషయం వుంటే ఆలోచన చేద్దాం. అది సభాసాంప్రదాయం. నేను అవకాశం ఇస్తున్నాను. వింటాం. దయచేసి కూర్చోండి. రాంబాబుగారు మీకు మరల అవకాశమిస్తాను. దయచేసి కూర్చోండి. విద్యాధరరావుగారూ, చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు:– చీఫ్ విప్‌గారికి రూల్సు తెలియకపోతే, మంత్రిగారు చిత్తరంజన్ దాస్‌గారికి రూల్స్ తెలియకపోతే అడ్డుపడడం న్యాయం కాదు. గౌరవశాసనసభ్యుడు అయినప్పుడు, నోటీసు లేకుండా వారి పేరు ప్రస్తావించినప్పుడు, వారి పేరును తమరు ఎక్స్‌పంజ్ చేశారో లేదో క్లియర్‌గా చెప్పలేదు. XXX గారి పేరును ఎత్తిన సందర్భంగా మీరు చెప్పాలి. సభ్యులు చెప్పేటప్పుడు 147, 148, 324 ఐ.పి.సి. సెక్షన్స్ ఏమిటి? 308 సెక్షన్ ఏమిటి? వీటి తేడా తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది ...

(ఇంటరప్షన్స్)

When XXX is not here, when he is a Member of this House, without the notice, his name cannot be raised. What was expressed that should be removed from the records.

---

XXX Expunged as ordered by the Chair.

శ్రీమతి ఎన్. రాజకుమారి (వినుకొండ):– క్షమించండి సార్. నేను తొందరపడడం గాని, లేకపోతే నా బాధ్యతను మరిచిపోవడం గానీ కాదు. అన్యాయం జరుగుతున్నప్పుడు సభలో, నేను దాన్ని ఎదుర్కొనకపోతే, నా పదవికయినా నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నాను కానీ, అన్యాయం జరుగుతూ వుంటే చూస్తూ వూరకుండే పరిస్థితిలో లేను సార్.

(ఇంటరప్షన్)

మీరెవరు మా మధ్యలో మాట్లాడటానికి ...

(ఇంటరప్షన్స్)

విద్యాసాగరరావుగారు అంతకు ముందు మాట్లాడారు. ఇక్కడ నుండి ఎవరూ లేవలేదు. పాయింటాఫ్ ఆర్డర్ తేసుకొని రాలేదు. అంతరాయం కలిగించలేదు. ముద్దుకృష్ణమనాయుడుగారు మాట్లాడినప్పుడు, ఎవరూ అంతరాయం కలిగించలేదు. ఆ అబ్బాయి బాగా మాట్లాడుతున్నాడు కాబట్టి, వాస్తవాలు బాగా బయటపడుతున్నాయి మధ్యలో అంతరాయం కలిగించాలనే వారి దురుద్దేశాన్ని గురించి ఆ పాయింట్‌నే నేను చెబుతున్నాను తప్ప, రూల్సుకు విరుద్ధంగా మాట్లాడడంలేదు. నిన్న ఒక విషయంలో రెవిన్యూ విషయంలో మాట్లాడినప్పుడు, మొత్తం మంత్రులు, ముఖ్యమంత్రిగార్ల పేర్లు రిపీట్ చేశారు. ఎం.ఎల్.ఏ.ల పేర్లు రిపీట్ అయ్యాయి. ఎందుకు మీరు ఆ పేర్లను రికార్డ్సు నుండి తొలగించలేదండి? ఈవాళ ఒక న్యాయం, అక్కడ ఒక న్యాయం ఇదేమిటి సార్? అందువల్లనే నేను నోరు ఎత్తవలసి వచ్చింది. ఈ సభలో అధికార పార్టీ సభ్యులు 178 మంది వుండికూడా ఎంతో అన్యాయానికి గురవుతున్నారు, వారు మాట్లాడటానికి నోరు ఎత్తడానికి కూడా అవకాశం లేకుండా పోతున్నది. వారికి అన్యాయం జరుగుమన్నదని చెబుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– కూర్చోండి. రామచంద్రరావుగారూ, మీ పాయింటాఫ్ ఆర్డర్ ఏమిటో చెప్పండి.

Shri K. Ramachandra Rao:- Sir, this is his maiden speech. I request you kindly not to come in his way. I also request all the Hon'ble Members, through you not to come in his way.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రాజకుమారిగారూ, ఎంతో ఆవేదనతో అన్యాయం జరుగుమన్నప్పుడు లేవకపోతే ఎట్లా అని అన్నది. అన్యాయం జరుగుమన్నప్పుడు లేవవచ్చు గానీ చీఫ్ విప్ అన్నప్పుడు, మంత్రులు అన్నప్పుడు, కొంచెము రెస్ట్రిక్షన్ వుంటుంది. ఇతర మెంబర్లను వారు సర్దాలి గానీ, వారే లేస్తే మా పని ఇరకాటంలో పడుతుంది. ఆ ఉద్దేశం తప్ప, వేరే అన్యాయం జరుగుతూ వుంటే చూస్తూ వుండాలనేది కాదు. ఆయనను నిరోధించడానికి మేము ఇక్కడ వుండే, ప్రయత్నము చేస్తూ వుంటాము. విద్యాధరరావుగారు చెప్పిన దానిలో పర్సనల్ దీనిలో కొన్ని నేమ్స్ వుండడం సాంప్రదాయం కానేకాదని ...

(ఇంటరప్షన్స్)

విద్యాధరరావుగారి పాయింటాఫ్ ఆర్డరులో రెండు పాయింట్స్ రెయిజ్ చేశారు. పెద్ద కేసులు సెక్షన్స్ కాదు – చిన్న కేసులు ఏ సెక్షన్ అనేది సెక్షన్ బట్టి చూస్తే అది పాయింటాఫ్ ఆర్డరు కానేకాదు. శాసనసభ్యుల పేర్లు ప్రస్తావనకు వచ్చాయని అన్నారు. వాస్తవమే. కొన్ని సందర్భాలలో తప్పదు కాని, సాధ్యమైనంతవరకు రాకుండా చూడాలి. వచ్చినప్పుడు, వారి ఫీలింగ్స్ హుండ్ అయితే, ఎఫెక్ట్ అయితే – వారు సభలో కూడా ఈ రోజు లేరు.

(ఇంటరప్షన్స్)

డిసిప్లిన్ నేర్చుకోండి. మనము సభా సాంప్రదాయాలను మెయింటెయిన్ చేయాలి. ఎమోషన్స్‌కు తావు ఇవ్వకుండా, ప్రొవోకేషన్ రానీయకుండా, మంచి భాషతో సభ నడిచేట్లుగా వుండాలి. సలహా ఇచ్చేది ఏమంటే, ఏదయినా శాసనసభ్యుల మీద రిఫర్ చేయవలసి వచ్చినప్పుడు, 'ఫలాని నియోజకవర్గ శాసనసభ్యుడు' అని చెప్పాలితప్ప, ఇండైరెక్ట్‌గా చెప్పాలి తప్ప, డైరెక్ట్‌గా పేరు తీస్తే, ఆయనకు మరల అవకాశం ఇవ్వవలసి వస్తుంది. అంతవరకు రానీయకూడదు. ఆవిధంగా ఫాలో కావాలని రాంబాబుగారిని కోరుతున్నాను. ఆ పేరు ఎక్స్‌పంజ్ చేసి, నర్సంపేట శాసనసభ్యుడు అని మెన్షన్ చేయండి.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:– ఆ పేరును ఎక్స్‌పంజ్ చేశారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– పేరును ఎక్స్‌పంజ్ చేశాను.

శ్రీ ఎ. రాంబాబు:– తమరు రూలింగ్‌ని ఇచ్చిన దరిమిలా నేను పేరును మెన్షన్ చేయదలచు కోలేదు. నాకు వారు మధ్యలో అడ్డువస్తే ఎట్లా? నేను కొత్త వాణ్ణి. సీనియర్ మెంబర్స్ నాకు సహకారము చేయాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– పాయింటాఫ్ క్లారిఫికేషన్. మీరు సహకారము చేయాలి. పేర్లను ఎక్స్‌పంజ్ చేస్తున్నారు. సరే. ఎవరి పేర్లయితే తీసుకొన్నారో వారు మన రాష్ట్రములో లేరు. వారు సమాధానము కూడా ఇచ్చుకొనే పరిస్థితిలోలేని ఫర్నాండెజ్, అద్వానీ వీళ్ళందరి పేర్లు కూడా ఐ

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మెంబర్ ఆఫ్ ది హౌస్ అని వుండాలి. రూల్సులో అలాగే వుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఏ. రాంబాబు:– ఒక వాస్తవాన్ని మీరు గమనించాలి. ఎవరివయినా కొత్తగా పేర్లు తీసి, అభియోగం చేస్తున్న విషయాలు కావు. ముందు జి.ఓ.లను కోట్ చేస్తున్నాను. దానికి తమరు అబ్జెక్షన్ చేస్తున్నారు. దానికి నేను విత్‌డ్రా చేసుకొంటున్నాను. ఒక శాసనసభ్యుడు ఒక విషయాన్ని తమరి దృష్టికి తెచ్చారు. ఐ.పి.ఎస్. పోలీసు ఆఫీసరు ఏ.ఎస్.పి.గా వుండగా ఆయన ఒక రిపోర్టు ఇచ్చారు. లా అండ్ ఆర్డరు కాపాడవలసిన పోలీసు ఆఫీసరుగారు, ఒక శాసన సభ్యుడు నా మీద ఎసాల్ట్ చేశారని కేసు ఇస్తే, ఆ శాసనసభ్యుని పార్టీ అధికారంలో వున్నప్పుడు ఆ రోజుల్లో ఆయన కేసు ఇస్తే, ఆ కేసు మీద విచారణ జరిపి, ఇన్వెస్టిగేషన్ చేసి చార్జిషీట్‌ఫ్లైయిల్ చేశారు చార్జిషీటు

2.40 p.m. ఫ్లైలు చేశాడు అధ్యక్షా. చార్జిషీటు ఫ్లైలు చేస్తే తరువాత, అప్పటి ప్రభుత్వం అనగా ఇప్పుడు

ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వారు అప్పుడు ఏమి చేసింది ఆ కేసుని ఒక కలముపోటుతో ఒక జి.ఓ.తో రద్దు చేసింది. అదే గవర్నమెంటు మొత్తం ఒక కేసు కాదు అధ్యక్షా, రెండు కేసులు కాదు అధ్యక్షా, మూడు కేసులు కాదు అధ్యక్షా, 4,5 కేసులు విత్‌డ్రా చేసుకుంది. చేసుకుంటే చేసుకుంది, విత్‌డ్రా చేసుకుని సి.ఆర్.పి.సి. 321 ని ఉపయోగించుకుని కేసులు విత్‌డ్రా చేసి ఐ.పి.ఎస్. ఆఫీసరుని కొట్టిన ఆ శాసనసభ్యుడిని తీసుకువచ్చి ఈ రాష్ట్రానికి హోం మినిస్టరుని చేసినటువంటి ఘనత ప్రభుత్వానికి దక్కింది. అలాంటి పరిపాలన చేసినటువంటి తెలుగుదేశం సభ్యులు అలాంటి వారిని హోం మినిస్టరుగా చేసినటువంటి తెలుగుదేశం సభ్యులు ఈ వేళ జక్కంపూడి రామమోహనరావుగారి మీద ఒక కేసుని విత్‌డ్రా చేసుకుంటే చేస్తున్నారు అధ్యక్షా, కాకిగోల. అది అంతా కూడ ఆంధ్రరాష్ట్రప్రజలు మరిచిపోలేదు. 304లో ఎంతో గందరగోలము చేయాలని ప్రయత్నం చేస్తూ ఉన్నారు. ఈ గందరగోళాన్ని మీరు చేసినటువంటి గతములో జి.ఓ.లను ఇక్కడ రాష్ట్ర ప్రజలు మరచిపోలేదని; మీ భాషలో చెప్పాలంటే ఆరు కోట్ల ఆంధ్రప్రజలు ఇంకా గమనిస్తూనే ఉన్నారని చెప్పి ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

(నవ్వులు)

అధ్యక్షా, ఇంకొక వాస్తవాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. గత ప్రభుత్వం అంటే ఓడిపోయిన ప్రభుత్వం పెట్టినటువంటి కేసును గెలిచినటువంటి ప్రభుత్వం చేసినటువంటి జి.ఓ. పెట్టి కేసును రద్దు చేసింది. నా ఉద్దేశం ఏమిటంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు శాసన సభ్యుడి మీద కేసులు ఎత్తివేసినటువంటి కేసులు ఉన్నాయి. అవి అన్నీ కూడ వాళ్ళ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పోలీసు యంత్రాంగం వారి చేతిలో ఉన్నప్పుడు పెట్టిన కేసులే ఆ ప్రభుత్వం ఎత్తివేసినటువంటి దౌర్భాగ్యమైనటువంటి పరిస్థితి వారు పెట్టుకుని ఈవేళ వారు మమ్ములను విమర్శించే స్థాయికి వారు మాట్లాడుతూ ఉన్నారు అంటే ఇంతకన్న అన్యాయం ఏమి కావాలి అని చెప్పి అడుగుతున్నాను. అధ్యక్షా, ఇందాక విద్యాధరరావుగారు చెప్పారు. అయ్యా జక్కంపూడి రామమోహనరావుగారి కేసులో ఎవరైతే మరణించారో వారి భార్యకి అన్యాయం జరుగుతూ ఉన్నది జక్కంపూడి రామమోహనరావుగారి కేసు విత్‌డ్రా చేయడంవల్ల అని చెప్పి వారు చెబుతూ ఉన్నారు. ఒక ఐ.పి.ఎస్. ఆఫీసరు రిపోర్టు చేస్తే ప్రభుత్వం కేసు ఉంటే ఆ కేస్‌ని రద్దు చేసినప్పుడు ఆ ఐ.పి.ఎస్. ఆఫీసరుకే కాదు ఆ దేశంలో పోలీసు ఎడ్మినిస్ట్రేషన్‌కి దెబ్బ తగిలిన వాస్తవాన్ని మీరు ఆ రోజులలో మీరు గుర్తించారా, దానిని రద్దు చేసే వరకు మీరు పోరాడారా? ఈ విధంగా ఏదో మసి పూసి మారేడు కాయ చేసి అధ్యక్షా, నేను అడుగుతూ ఉన్నాను. 22-3-1990న జి.ఓ. ఇష్యూ చేస్తే ఈ రోజున 304 పెట్టవలసిన అవసరం ఏమీ ఉన్నది అని అడుగుతూ ఉన్నాను. ఎప్పుడో సంవత్సరం క్రితం జి.ఓ. ఇష్యూ చేస్తే, అధ్యక్షా, అది ఈ రోజున కన్‌సర్న్డ్ జడ్జిగారి టేబులుమీద ఉంది ఫర్ కన్సిడరేషన్. ఆయన ఈపాటికి తీసుకుని ఉండవచ్చు, లేక రేపు తీసుకోవచ్చు, లేదా నిన్న తీసుకుని ఉండవచ్చు. ఆయన కన్సిడరేషన్‌కి జి.ఓ. టేబల్‌మీదకి పోతూ ఉన్న దశలో 304 పెట్టి అక్కడ జడ్జిమెంటు ప్రిజుడిస్ అయ్యే విధంగా ఇక్కడ చర్చ జరగాలి అనే దురుద్దేశముతో ఈ తెలుగుదేశం వారు, ఈ బి.జె.పి. వారు ఈ చర్చలు తీసుకురావడం అనేది అన్యాయం అని చెప్పి నేను భావిస్తున్నాను. అది సబ్-జుడీస్ అయ్యేటటువంటి ప్రమాదం ఉన్నప్పటికి కూడ స్పీకరుగారు దీన్ని ఎలా చేయడం వల్ల డిస్కషన్ లోనికి వచ్చింది. పోనీ ఈ చర్చ అది ఎలా వేయడమో వేయకపోవడమో లేక కేసు ఎత్తివేయడమో, ఎత్తి వేయకపోవడమో, జి.ఓ. ఇంప్లిమెంటు కావడమో కాకపోవడమో జరిగిన తరువాత చర్చ చేస్తే చాల బాగుంటుంది. లేదా జి.ఓ. ఇష్యూ

అయిన తరువాత సంవత్సరకాలము కామ్‌గా ఉండి ఈవాళ జడ్జిగారి ముందుకి టేబల్‌మీదకి వెళ్ళేప్పుడే ఈ డిస్కషన్ తీసుకురావాలి అనేటటువంటి ఉద్దేశం వారు కావాలని తెలుగుదేశం వారు జక్కంపూడి రామమోహనరావుగారిని శాసనసభ్యుడిని ఇంకా అధికారంలో లేకపోయినా చిత్రహింసకు గురి చేయాలి అనేటటువంటి దుర్బుద్ధితో మీరు చేస్తూ ఉన్నారు. అయితే మీరు నడిచిన విధంగా మీ ప్రభుత్వము చేసిన విధంగా ఈ వేళ మా ప్రభుత్వం కూడ చేయాలి అని అంటే ఈ కేసు ఎత్తి వేసి ఆయనకు హోం మంత్రి లేక ఇంకో మంత్రి ఇవ్వవలసి ఉంటుంది. అయితే మాప్రభుత్వం అలా చేయడానికి సిద్ధముగా లేదు అని మనవిచేస్తున్నాను. మీరు ఎవరైతే క్రిమినల్సుగా ఉన్నారో ఎవరైతే కేసులు పెట్టుకుని రౌడీలుగా తిరిగారో వారందరిని కూడ మంత్రులు చేసే ఘనత మీ ప్రభుత్వానికి దక్కింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇప్పుడు వారికి ఈ కేసు ఉంది కాబట్టి దానిని ఉప సంహరించుకుని వారికి హోం మంత్రి పదవి ఇవ్వాలి అన్నారు. అంటే వారి మంత్రిపదవిని వారు ఆ విధంగానే అట్టిపెట్టుకోవడం కోసం మైసూరారెడ్డిగారు రేపటినుంచి మర్డర్సు చేస్తూ పోవాలా ఇక?

శ్రీ ఎ. రాంబాబు:- అది తెలుగుదేశం వారి భాషలో చెప్పాను. మేము దానికి సిద్ధముగా లేము అని కూడ చెప్పాము. అధ్యక్షా, నేను మంచి విచిత్రమైన కేసు మీ దృష్టికి తీసుకురాదలచు కున్నాను. అది తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రద్దు చేసినటువంటి కేసు. అది ఒక శాసనసభ్యుడు కోర్టు సాక్ష్యం చెప్పడానికి వెళ్ళాడు అధ్యక్షా. అది తెలుగుదేశం వారి శాసన సభ్యుడు. ఆయన సాక్ష్యం చెప్పిన తరువాత జడ్జిగారు ఏమి అన్నాడు అంటే ఆయన తప్పుడు సాక్ష్యము చెప్పాడు అని డైరెక్షన్స్ పాస్ చేసి పోలీసు వారికి ఒక డైరెక్షన్ ఇచ్చాడు, ఇదుగో ఆయన తప్పుడు సాక్ష్యం చెప్పాడు కాబట్టి, జడ్జిమెంటులో వ్రాశాడు. కేసు రిజిస్టరు చేయమని చెప్పేసి శాసనసభ్యుడి మీద పోలీసు వారికి డైరెక్షన్ ఇచ్చాడు. కృష్ణాజిల్లాకి చెందిన శాసనసభ్యుడు. ఆ కేసు కోర్టువారి డైరెక్షన్ దరిమిలా కోర్టువారి జడ్జిమెంటు దరిమిలా ఆ కేసుని పోలీసు వారు ఫైలు చేస్తే వీరి ప్రభుత్వం వచ్చి ఆ కేసుని ఒక జి.ఓ.తో ఒక కలముపోటుతో ఆ శాసనసభ్యుడి మీద రద్దు చేసింది అధ్యక్షా. అలా రద్దు చేసినటువంటి వారు జక్కంపూడి రామమోహనరావుగారి మీద జి.ఓ.ను విత్‌డ్రా చేసుకున్నారు అని అనే నైతిక హక్కు వారికి ఉందా? అని నేను అడుగుతున్నాను.

అంతేగాదు, ఇంకా కొంతమంది శాసనసభ్యులను ఆయనని ఒక రాయిటింగు కేసులో వారి ప్రభుత్వం ఉండగానే పెడితే 307 కేసు పెట్టి రిజిష్టరు చేసి ఇన్‌వెస్టిగేషన్ దరిమిలా చార్జిషీటు ఫైలు చేసిన తరువాత 307 పెట్టినప్పుడు ఆ ఇన్‌జర్డ్ పర్సన్ చనిపోలేదు; ఆ తరువాత ఇన్‌జర్డ్ పెర్సన్ కూడ చనిపోయాడు. ఆ తెలుగుదేశం శాసనసభ్యుని మీద కేసుని కూడ ఒక కలముపోటు, ఒక జి.ఓ.తో రద్దు చేసి ఆయనని క్యాబినెట్‌లోనికి తీసుకున్నారు అధ్యక్షా. ఇన్ని దుష్టాంతరాలు దౌర్భాగ్యాలు మీ వెనుకపెట్టుకుని గాలి ముద్దుకృష్ణమనాయుడుగారు, చంద్రబాబానాయుడుగారు మా జక్కంపూడి రామమోహనరావుగారి మీద పడడం ఏమిటి న్యాయం, అన్యాయం కాదా? అని నేను అడుగుతూ ఉన్నాను. ఏం, ఆనాడు హోం మినిష్టరు మీ పార్టీ వాడు అనా, లేక మీ వాడు అనా, మా వాడి మీద ఎందుకుపడతారు అని నేను అడుగుతూ ఉన్నాను. ఇన్ని దౌర్భాగ్యాలకు, 321 సిఆర్‌పిని అక్రమంగా దుర్వినియోగం చేసి, వారి శాసన సభ్యుల మీద కేసులు రద్దు చేసి

క్యాబినెట్‌లో పెట్టుకుని మీ తెలుగుదేశం ప్రభుత్వం మీ తెలుగుదేశం పార్టీ మమ్మలను విమర్శించే నైతిక హక్కు లేదు అనే విషయాన్ని ఈ రోజుకి అయినా మీరు గమనించాలి అని మనవిచేస్తూ, అంతేకాదు, అధ్యక్షా, ఇందాక గాలీ ముద్దుకృష్ణమనాయుడుగారు మాట్లాడుతూ అన్నారు. మా శాసనసభ్యుని మీద కూడ కేసులు పెట్టారు అవి అన్ని విత్‌డ్రా చేసుకుంటారా అని. ఏమండి, గాలి ముద్దు కృష్ణమనాయుడుగారు, గౌరవ శాసనసభ్యులు మీరు ఇదివరకు చేసుకున్న జి.ఓ.లు అన్ని రద్దు చేసుకుని మళ్లీ ఆ శాసనసభ్యుని మీద కేసులు పెట్టడానికి మీరు సిద్ధముగా ఉన్నారా అని అడుగుతున్నాను. ఆ రోజున మీరు 321 సిఆర్.పి.సి.ని ఉపయోగించుకుని ఈవేళ తగుదునమ్మా అని సలహాలు ఇచ్చేటటువంటి పరిస్థితికి మీరు రావడం అనేది దురదృష్టకరంగా నేను భావిస్తూ ఉన్నాను. అంతేకాదు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అనేకమైన అక్రమాలకు, అనేకమైన ఘోరాలకు పాలుపడినటువంటి శాసనసభ్యులు ఉన్నారు. వాళ్లందరిమీద కేసులు పెట్టి వారి మీద శిక్షలు విధించవలసిన తరుణంలో కేసులు అన్నీ విత్‌డ్రా చేసుకుని ఈవేళ జక్కంపూడి రామమోహనరావుగారి గురించి మాట్లాడం అనేది సరి అయినటువంటి పద్ధతికి మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే మీరు నిజంగా చిత్త శుద్ధితో మాట్లాడదలుచుకుంటే మాట్లాడండి దానికి మేము సిద్ధముగా ఉన్నాము. ఇందాక విద్యాసాగరరావుగారు శలవు ఇచ్చారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ప్రస్తుత ప్రభుత్వం ప్రవర్తించింది, అందువల్ల రాజీనామా చేయాలి అన్నారు. ఏమండి మీరు కేసు రద్దు చేసినప్పుడు రాజ్యాంగానికి అనుకూలం. అలాగే అనేకమంది శాసనసభ్యుల మీద కేసులు విత్‌డ్రా చేసినప్పుడు మాత్రం అది రాజ్యాంగానికి అనుకూలం, మా జక్కంపూడి రామమోహనరావు గారి మీద మాత్రం కేసు విత్‌డ్రా చేస్తే రాజ్యాంగానికి విరుద్ధం ఎలా అవుతుంది నాకు అర్థము కావడం లేదు. విద్యాసాగరరావు దీనిని గురించి ఆలోచించాలని కోరుతూ ఉన్నాను. అంతేకాదు, అనేకమైనటువంటి ఇలాంటి వాటి మీద మాట్లాడవలసినటువంటి నైతిక హక్కు వారికి లేదని ఈ జి.ఓ. రాజ్యాంగబద్ధముగా సిఆర్.పి.సి. 321 అధికరణ క్రింద తూ.చా తప్పకుండా న్యాయ బద్ధముగా జక్కంపూడి రామమోహనరావుగారు పెట్టుకున్న అప్లికేషన్ విచారించి ప్రభుత్వం విత్‌డ్రా చేసింది కాబట్టి దానిని అమలు చేయవలసిందిగా చేసే విధంగా స్పీకరుగారు కూడ చూసి ఒక అభాగ్యుడైన శాసనసభ్యుడికి న్యాయం కల్పించవలసిందిగా ఈ సభాముఖంగా మిమ్మల్ని వేడుకుంటూ మీ దగ్గర శలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, యీనాడు రాష్ట్రంలో ఉన్న జిల్లాపరిషత్తు ఛైర్మన్, 12.50
మండల్‌ప్రజాపరిషత్తు ఛైర్‌మెన్‌గా ఎన్నుకోబడినవారికి యీ ప్రభుత్వం వారి అధికారాలను హరించివే. వేస్తూ ఉంది. స్థానిక సంస్థల అధికారాలు పెంచాలని అధికారపార్టీ కాంగ్రెసువారు ఒక ప్రక్క చెబుతూనే మరొకప్రక్క స్థానిక సంస్థలు అధికారాలు జి.ఓ.ల ద్వారా ప్రజలచేత ఎన్నుకోబడిన వారిని తీసివేసి కేవలం మండల్ డెవలప్‌మెంటు ఆఫీసరు చేసిన నిర్ణయానికి విలువ యివ్వాలి అని చేస్తే మనం ఎక్కడికి వెడుతున్నామో తెలియని పరిస్థితి ఉంది. ఇప్పుడు 12,15 లక్షల మంది వోటర్లతో వచ్చిన జిల్లాపరిషత్ ఛైర్మన్ - లార్జీ చార్జీ చేసి అరెస్టు చేసారంటే ప్రజాస్వామ్యముమీద ఏమి విశ్వాసము ఉంటుంది. కేంద్రప్రభుత్వమువారు ప్రజాస్వామ్య విలువలను ఎక్కువ చేయాలని చెబుతూ ఉంటే యిక్కడ రాష్ట్రప్రభుత్వం వాటిని హరించాలని చూస్తున్నారు. అది న్యాయమా? The Home Minister should give statement regarding this issue. Before getting up, the Home Minister should give reply.

శ్రీ పి· నాగేశ్వరరావు:- సాయంత్రంలోపల మంత్రిగారి డెసిషన్ ఏమిటో చెప్పమనండి· సభ ప్రొసీడింగ్సుకు ఏమీ యిబ్బంది లేకుండా ఉంటుంది·

డా· ఎం·వి· మైసూరారెడ్డి:- ఇప్పుడు యీ 304 మీద చర్చ జరిగిన తరువాత పెడితే బాగుంటుంది·

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, యీ హౌస్‌లో అధికారపార్టీ సభ్యులు సంతోషంగా ఐక్యంగా యీ విషయం మీద అయినా మాట్లాడారు· ఎందుకంటే కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ మీటింగులో ఏమి జరిగిందో విన్నాము· అయినా మాకు సంతోషంగా ఉంది అంటే మేము ఏమీ చెప్పలేము· బయట ఏదో బిల్లులు గుద్దుకున్నారు కాని యిక్కడ సంతోషంగా ఉంటే మేము ఏమీ చెప్పలేము· అధ్యక్షా మిత్రులు రాంబాబుగారు మిత్రుడు రామమోహనరావుగారి యాక్టింగ్‌ను యిక్కడ చూసాము· వారు హ్యూమరస్‌గా మాట్లాడింది విన్నాము· మేము చాలా కమిటీలలో సభ్యులుగా ఉన్నాము· టి·డి·పి· గవర్నమెంటు ఉన్నప్పుడు రాంబాబుగారు చాలా కేసులు స్పెసిఫిక్‌గా చెప్పి మాట్లాడారు సెక్షను 304, 324, 321 కేసులు విత్‌డ్రా చేసారన్నారు· మాకు అధికారం ఉంది కదా అని ఆ విధంగా ఎమెండుమెంటులు వేసారు· మేము వాటి జోలికి పోవడములేదు· పోదలచుకోలేదు· ప్రజలు వాటిమీద వర్‌డిక్ట్ యిస్తారు· యిచ్చినారు· కాని మీరు మాకు యిచ్చిన పవర్ మిస్‌యూజ్ చేస్తున్నారు? వారు అంటే టి·డి·పి· వారు మిస్‌యూజ్ చేసారు కాబట్టి మేముకూడా మిస్‌యూజ్ చేస్తాము అంటే ఎట్లాగు? ఇప్పుడు మిత్రులు రామమోహనరావుగారిని గాయపరచాలని నా అభిప్రాయం కాదు· నేను చెప్పేది ఏమిటంటే యీ జి·ఓ·ల ద్వారా ప్రభుత్వం తమ అధికారాలను దుర్వినియోగము చేసింది· కాని అటువంటివి ప్రిసిడెంటుగా ఉండకూడదు· అటువంటివాటిమీద పీపుల్ విల్ గివ్ దెయిర్ వర్‌డిక్ట్· కాని యీనాడు వారు అలా చేసారని మీరు కూడా పవర్‌ను మిస్‌యూజ్ చేయకూడదు· పొలిటికల్ పవర్‌ను వారు మిస్‌యూజ్ చేసారు· అది కాదంటే ఎట్లాగు? మిత్రులు రామమోహనరావుగారిని కూడా గాయపరచాలని మా ఉద్దేశ్యము కాదు· ప్రభుత్వం జి·ఓ·లు యిష్యూ చేసినదా లేదా? వాటి మెరిట్స్, డీమెరిట్స్ అటుంచండి· వాటిమీద పబ్లిక్ ఏమి అనుకొంటున్నారు అనేది నేను మాట్లాడుతున్నాను· నా ఫస్టు పాయింటు ఏమిటంటే మీకిచ్చిన అధికారాలను యీ జి·ఓ·ల ద్వారా దుర్వినియోగం చేయడానికి ప్రయత్నం చేసారు· అది మంచి ప్రిసిడెంటు కాదు· బాడ్ ప్రిసిడెంటు· గతములో వారు చేసారు· మీ ప్రభుత్వంలో అయినా యిటువంటి బాడ్ ప్రిసిడెంట్సు క్రియేట్ చేయవద్దు· మీకు యిచ్చిన పవర్‌ను మిస్‌యూజ్ చేసారు· అది కాదంటే ఎట్లాగు? ఇప్పుడు కోర్టులో యీ కేసు ఉంది కాబట్టి మీరు జడ్జిగారి నిర్ణయానికి వదిలివేయండి· ఎందుకంటే యీ కేసులో డిఫెన్సు విట్‌నెసెస్ కూడా అయినాయి· కాబట్టి జడ్జిగారి వారి జడ్జిమెంటు యిచ్చే సమయంలో ఇన్‌వెస్టిగేషన్ కొరకు ఎఫ్·సి·ఆర్·, సి·బి·సి·ఐ· ద్వారా ఫైల్ చేసినప్పుడు ఆ ఎంక్వయిరీని జరగనివ్వండి· ఆ ఎంక్వయిరీ ఎక్విట్ చేస్తామంటే ఎట్లాగు? ఇప్పుడు యీ కేసును ప్రభుత్వంవారు విత్‌డ్రా చేసుకోవచ్చును· కాని యీ కేసు చాలా ప్రోసీడ్ అయింది· డిఫెన్స్ విట్‌నెసెస్ కూడా సాక్ష్యము యిచ్చిన తరువాత యీ కేసు విత్‌డ్రా చేసుకుంటే ఎట్లాగు? గతములో టి·డి·పి· వారు కూడా కేసులు విత్‌డ్రా చేసుకున్నారు కదా అంటున్నారు· 35 సంవత్సరాల పొలిటికల్ అనుభవంతో నేను చెబుతున్నది ఏమిటంటే కాంగ్రెసు పరిపాలనలో యిటువంటి కేసు చాలా దూరంపోయి విచారణ జరుగుతున్నప్పుడు విత్‌డ్రా చేసుకున్నారనే అపఖ్యాతి మీకువద్దు· ఇప్పుడు రామమోహనరావుగారు జడ్జిగారి తీర్పుద్వారా ఆయన బయటకు వస్తే

సంతోషపడేవారిలో నేను మొదటివాడిని. కాని యిప్పుడు 40 రోజులలో ఏమీ మిరాకిల్స్ జరుగవు. ఈ కేసు విత్‌డ్రా చేసుకోవడంలో జరిగింది ఏమిటంటే దాదాపు మర్డర్ జరిగిన అది ఫాల్స్ ఇంప్లికేషన్ అయినా దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు తరువాత పిటిషన్ ముందుగా పెట్టకుండా, అట్లాగ ముందుగా వారు పిటిషనను విత్‌డ్రాయల్‌కు పెట్టుకుంటే నాకు అభ్యంతరంలేదు. అటువంటి పిటిషన్ ఏమీ ముందుగా లేకుండా అది కూడా ఆలోచించి చేయవచ్చును, ఎలాంటివారికి యీ కేసును విత్‌డ్రా చేసుకోవాలి అనేది ప్రభుత్వం ఆలోచన చేసి చేయవచ్చును. కాని మర్డర్ జరిగింది. 12-2-1991 నాడు. డి.జి.పి.గారి లెటర్ మార్చి 2వ తేదీన వచ్చింది. 20 రోజులలో డి.జి.పి. లెటర్ వచ్చిన తరువాత 20 రోజుల తరువాత అంటే 40 రోజులలో యీ కేసు విత్‌డ్రాయల్ ప్రొసీజర్ అంతా ముగిసింది. మీరు కూడా చెప్పాలి నాకు అయితే రాదు, ఇంక ఎవరికి అధికారములో లేని వారికి రాదు, పేద ప్రజలకు అసలే రాదు. అంటే పెట్టినటువంటిది 12వ తారీఖు, 2వ తారీఖు అంటే 20 రోజులలో డి.జి.పి.గారి లెటర్ కూడా వచ్చేసింది. అది వచ్చిన 20 రోజులలో జి.వో. వచ్చేసింది. అంటే 40 రోజులలో ఒక కేసులో ఇంప్లికేట్ కాబడినటువంటి though it is false or something else. ఒక అప్లికేషన్ మీద ఒక ఆఫీసరు - డి.జి.పి. గారి అభిప్రాయం, గవర్నమెంట్ ఆర్డర్ ఇది అంతా 40 రోజులలో వచ్చేసింది. ఈ పద్ధతి ఈ స్పీడ్ చూస్తే నాకు భయం వేస్తోంది. 40 రోజులలో అప్లికేషన్ పెట్టడం, కేసు విత్‌డ్రా చేయడం జి.వో. తయారైనటువంటి పద్ధతి - దీని కోసం మీకు ప్రజలు అధికారం ఇచ్చారని నేను అనుకోవడం లేదు. మీకు అధికారం ఇచ్చింది బాగా పరిపాలించమని, ప్రజల బాగోగులు చూడమని, రాష్ట్రం యొక్క సర్వతోముఖాభివృద్ధి చూడమని, ప్రజల సమస్యలు పరిష్కరించమని, దివాళా తీసిన ఆర్థిక వ్యవస్థ ఏమైనా ఉంటే బాగుచేయమని మీకు అధికారం ఇచ్చారని నేను భావించాను. ఇట్లా మర్డర్ కేసులలో ఉన్నటువంటి వారిని, ఆ స్పీడ్ వరకు ఉన్నటువంటి దానిని తరువాత విత్‌డ్రా చేస్తారని, అట్లా మీరు చేయడం వల్ల లాభం వస్తుందని నేను ఆశించలేదు. అందుకని ఇది చాలా త్వరపడి చేశారని నేను భావిస్తున్నాను. సార్, మీరు జి.వో. పాస్ చేసిన తరువాత సంవత్సరంన్నర కాలం అయిపోయిన తరువాత మళ్లీ ఇప్పుడు ఈ గవర్నమెంట్ మెమో పోయింది. జి.వో. పాస్ అయింది 23-3-90న. ఇప్పుడు మళ్లీ మెమో ఇచ్చింది 5-9-91న. అప్పుడు ఒక ముఖ్యమంత్రిగారు ఉన్నారు, ఇప్పుడు ఒక ముఖ్యమంత్రిగారు మారిపోయారు. సరే, నేను వాటి జోలికి వెళ్లడం లేదు. వారిని గాయపరచాలనే అభిప్రాయం నాకు లేదు. మీ గవర్నమెంటు జి.వో. ఇచ్చిన తరువాత మీ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మీరు జి.వో. ఇచ్చిన తరువాత ఒకటిన్నర సంవత్సర కాలం పాటు జి.వో. ఇంప్లిమెంట్ చేయలేదు. For what reasons - there must be some reason. తరువాత కలక్టర్‌గారు వివరణ కోరుతూ రీజన్స్ ఏమైనా ఉంటే మంచిదని లెటర్ వ్రాశారు. రీజన్స్ చెప్పవలసిన అవసరం లేదని కూడా మెమోలో చెప్పారు. ఇది నాకు ఇంకా ప్రమాదకరంగా కనిపిస్తూ ఉంది. ఫాల్స్ ఇంప్లికేషన్ ఏదో ఉండవచ్చు. ఎట్ లీస్ట్ రీజన్స్ చెప్పండి. బలమైన రీజన్స్ ఉండవచ్చు కూడా చెప్పవలసిన అవసరం లేదు ముందు నేవు ఇనస్ట్రక్ట్ చేయి ఆఫీసర్‌ను ఆ కేసు విత్‌డ్రా చేయమని చెప్పేటటువంటి పద్ధతి - కేవలం పద్ధతి మీదనే నాకు - కేసు విత్‌డ్రా చేయనివ్వండి అనేకమంది స్కాట్‌ఫ్రీగా వెళ్లిపోతున్నారు ఒక ఎమ్.ఎల్.ఏ. కేసు నుంచి బయటపడితే నేను ఏమీ అసంతోషముగా ఉండను. పద్ధతి ప్రకారం బయటపడాలని నా కోర్కె అని చెపుతున్నాను. అందుకని మీరు ఆర్గ్యుమెంట్స్, కేసు మెరిట్స్ ఇవి నాకేమీ కొత్త కాదు. మీ దగ్గర వాదించవలసిన అవసరం లేదు. It is a political decision. పొలిటికల్ డెసిషన్ ఏ మేరకు ప్రజల ముందు నిలబడుతుందనే అంశం మనము పరిశీలన చేయాలి. రామమోహనరావుగారు నాకు స్నేహితుడే. సిన్స్ కేసు ఉన్న తరువాత కూడా

గెలిచాడు కాబట్టి ప్రజల తీర్పు ఇచ్చారు అనేది ఏ కోర్టులో నిలవదు నాకు తెలిసినంతవరకు. ప్రజలు తీర్పు ఇవ్వవచ్చు. ప్రజలు అనేక రకాలుగా తీర్పులు ఇస్తూ ఉంటారు. Even then there is a Judiciary. Judiciary is independent. కేసులు ప్రజా కోర్టుల ద్వారా - అప్పుడప్పుడు రామారావుగారు అంటూ ఉంటారు. I did not agree with Ramaraogaru though he is Opposition Leader. ప్రజల ద్వారా తేల్చుకోవాలి అని ఎవరు అన్నా కూడా, ప్రజల ద్వారా కొన్ని తేలుతాయి కొన్ని తేలవు. ప్రజలకు కొన్ని సందర్భాలలో తీర్పు ఇచ్చేటటు వంటిది, ఓటు హక్కు వచ్చినప్పుడు తీర్పు ఇస్తారు తప్ప ప్రతి అంశం కూడా కోర్టు ద్వారా తేలినప్పుడు, ప్రజల ద్వారా తేలాలని వారు అన్నప్పుడు కూడా మేము విమర్శించాము, నా పార్టీ విమర్శించింది, నేను కూడా విమర్శించాను. అట్లాగే మిమ్ములను కూడా నేను అడుగుతున్నాను. ప్రజల తీర్పులు అనేక సందర్భాలలో ఘటనాఘటన పరంపరలో ఒక చారిత్రక పరిస్థితులలో మీకు తీర్పు ఇచ్చి అప్పచెప్పారు ఏడేళ్ళ తరువాత. దానిని మీరు దుర్వినియోగం చేసుకొనే విధంగా, మిస్ యూజ్ చేసి పొలిటికల్ పవర్‌ని మళ్ళీ ఇప్పుడు రాజీవ్‌గాంధీగారి ప్రాణత్యాగం ద్వారా నేను విత్ డ్యూ రెస్పెక్ట్ - ఆంధ్రదేశములో కొంత ఫేవర్‌గా డెసిషన్ వచ్చింది, పొలిటికల్ పవర్ మళ్ళీ మీరు నిలబడడం కోసం ప్రజలు తీర్పు ఇవ్వడం కోసం అవకాశం వచ్చింది. లేకపోతే వేరే రకమైన తీర్పు వచ్చేది. అందుకని వాటి జోలికి మనము పోవద్దు. ప్రజలు తీర్పు అనేక సందర్భాలలో అనేక రకాలుగా ఇస్తూ ఉంటారు. మా మీద కోపం వచ్చినప్పుడు మీకు రావచ్చు. మీ మీద కోపం వచ్చినప్పుడు మరొకరికి రావచ్చు. అందుకని తీర్పును బట్టి కేసులు స్కాట్‌ఫ్రీ అంటే రేపు మళ్ళీ పొరపాటున వారు అధికారంలోకి వస్తారు అనుకుంటే - ఇప్పుడు కూడా వారి ద్వారా మర్డరు కేసులు ఉన్నాయి. ఇవన్నీ లైసెన్స్, వారికి కూడా లైసెన్స్ ఇవ్వడానికి వీలులేదు. అది నా అభిప్రాయం. అట్లాగే మీకు కూడా లైసెన్స్ లేదు. ఆ విత్‌డ్రా చేసేసినటువంటి పరిస్థితులలో, ఆ అంశముతో ఆధారపడి మీ ద్వారా రిక్వెస్టు చేసేది ఈ లాంగ్ అడజరన్‌మెంట్ అని, వారు కన్‌ఫిషకేషన్ అన్న పద్ధతిలో ఆ లెటర్స్ బాగా లేవు నాకు. బేడ్ టేస్టు - గుడ్ టేస్టులో అంటే ఇంత ఆవేదన చెంద వలసిన అవసరం లేదు. Any how through you, Sir ఇప్పటికైనా ఈ ప్రభుత్వం విజ్ఞత ప్రదర్శించి ఒక జి.వో. హరీబరీగా తీసుకువచ్చి ఆ కోర్టు మీద ఇన్‌ఫ్లూయన్స్ చేసి రద్దు అనే దానికంటె కోర్టు ద్వారా వారు బయటికి ఎక్విటల్ అయ్యే దానికి మీరు ప్రయత్నం చేయండి, ప్రభుత్వం మీ చేతిలో ఉంది, అనేక మార్గాలు ఉంటాయి. నాకు తెలుసు - I know it pretty well ఇంత నగ్నంగా డెమోక్రసీని ఖూనీ చేస్తూ మీరు ఇచ్చినటువంటి జి.వో.ని నేను నిరసిస్తున్నాను. అట్లాగే ఈ జి.వో.ను ఇప్పటికైనా విత్‌డ్రా చేసుకొని త్రూ కోర్టు మిత్రులు రామమోహనరావుగారు ఎక్విటల్ అయ్యే దానికి కాంగ్రెస్ పార్టీ, అధికార పార్టీ ప్రయత్నం చేస్తే సవ్యంగా ఉంటుంది తప్ప మరొక రకమైన పద్ధతిలో పోతే ప్రజలు అనేది అనేక మార్గాలుగా అంటూ ఉన్నారు. ఇప్పుడు మొన్న కోపరేటివ్ ఎన్నికలు వాయిదా పడ్డాయి. రేపు మండల ఎన్నికలు వాయిదా పడబోతున్నాయి మాకు తెలిసినంతవరకు చట్టం ఏదో మారుస్తారని. అందుకని మా భయము మాకు ఉంది. అందుకని ప్రతిదానికి ప్రజల తీర్పు అనే అంశం కాకుండా నేను మిమ్ములను కోరుతున్నాను. ఒక ప్రతిపక్షపార్టీకి లీడర్‌గా, మీకు ఇటువంటి చెడు పేరు రావడం నాకు ఇష్టం లేదనేటటువంటి అభిప్రాయముతో కోరుతున్నాను. ఈ జి.వో.ను విత్‌డ్రా చేసి కోర్టు పద్ధతి ప్రకారంగా ట్రయల్ నడిపించేదానికి ప్రయత్నం చేయమని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నా ముందు మాట్లాడినటువంటి గౌరవనీయ సభ్యులు విద్యాసాగరరావుగారు, నాగేశ్వరరావుగారు, ముద్దుకృష్ణమనాయుడుగారు చాలా వివరాలు చెప్పారు. ఆ తరువాత రాంబాబుగారు మాట్లాడారు. నేను తమ ద్వారా ప్రభుత్వానికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే సాంప్రదాయాలకు, న్యాయసూత్రాలకు, చట్టాలకు, రాజ్యాంగానికి అత్యంత విలువ ఉన్నది ఈ దేశములో అని చెప్పుకుంటూ ఉన్నాము మనము. ఇందులో ఏ ఒక్క దానికి కూడా విలువలేనటువంటి పరిస్థితి కల్పించవద్దనేటటువంటిది నేను మనవిచేయదలుచుకొన్నాను. ఒక కేసులో ఎఫ్.ఐ.ఆర్‌లో ఉన్నటువంటి వ్యక్తిని డిలేట్ చేయమంటే దీనిని అపార్థం చేసుకొనే పరిస్థితి ఉంది. పోలీసు పార్షియల్‌గా వ్యవహరిస్తోంది అనేటటువంటి పరిస్థితి వస్తోంది కాబట్టి ఆ ఎఫ్.ఐ.ఆర్‌లో కాపోతే కేసు పోతుంది. మేము ఎఫ్.ఐ.ఆర్‌లో ఉన్నటువంటి వ్యక్తిని డిలేట్ చేయమని చెప్పి మీరు ఛార్జిషీట్ పెట్టేటప్పుడు అయినా చేయవచ్చు కదా అంటే అనేక కేసులు ఉదాహరణగా నేను చెపుతాను. చాలా పెద్ద పెద్ద మనుష్యులు ఉన్నటువంటి కేసులలో కూడా ఎఫ్.ఐ.ఆర్‌లో ఉన్న దాని మీదనే మీరు ఆధారపడవద్దు దయచేసి సిబిసిఐడి ఎంక్వయిరీ చేయండి. అనేక ఎంక్వయిరీలు చేసి తీసి వేయండి అంటే రెఫ్యూజ్ చేస్తున్నారు. తీసివేయలేదని అనేక ఉదాహరణలు నేను చెపుతాను. తలాంటి కేసులలో నేను ఒకడిని ఉన్నాను. ఈ స్థితిలో ట్రయిల్ మొత్తం ఎఫ్.ఐ.ఆర్ అయిపోయింది, పిటిషన్ ఎప్పుడు పెట్టారో చెప్పారు. నేను దాని జోలికి కూడా పోను. ఎందుకంటే ఆ ఆర్గ్యుమెంటులకు నేను లాయర్‌ని కాను, పైగా కొన్ని వాస్తవ విషయాలు చెప్పారు. అందుకని, నేను ఆ విషయాల్లోకి 1.10 మ. పోను. ఎఫ్.ఐ.ఆర్. అయింది, కేసు విచారణ జరిగింది, ఆర్గ్యుమెంట్స్ జరిగాయి, డిఫెన్స్ విట్‌నెస్ ఎగ్జామినేషన్ కూడా అయిపోయింది, అంతా అయిపోయి చివరకు జడ్జిమెంట్ ఇచ్చే దశలో ఆయనను కేసునుంచి తప్పించారు. సాంప్రదాయాలకైనా విలువవుండాలి. తమరు ఏమీ అనుకోక పోతే నేను ఒక విషయం చెపుతాను, సభాపతి అయిన తమరు సభలోకి రాగానే సభ్యులందరంలేచి మర్యాదపూర్వకంగా నమస్కరిస్తాం, అది సాంప్రదాయం, అది ఏ చట్టంలోనూ వ్రాయబడిలేదు, అది సాంప్రదాయం, అంతే. అదేవిధంగా జస్టిస్ విషయంలోకూడా కొన్ని సాంప్రదాయాలు వున్నాయి, ఇక్కడ చాలామంది పేరుపొందిన న్యాయవాదులు ఉన్నారు. వాదోపవాదాలు పూర్తయి ఫలానారోజున జడ్జిమెంట్‌కూడా ఇవ్వబడుతుందని వ్రాస్తే ఏ కారణాలవల్ల అయినా ఆనాడు జడ్జిమెంట్ ఇవ్వకపోతే మరోనాడు ఇవ్వవలసిందే. అపోహలు వస్తాయన్న ఉద్దేశంతో అలా ఇస్తారని నేను విన్నాను. ఎలాంటి సాంప్రదాయాలకుకూడా విలువలేని పద్ధతిలో మీరు ఈ రకమైన నిర్ణయాలు తీసుకోవడం సమంజసంకాదు. గౌరవసభ్యుడు రాంమోహన్‌గారిమీద నాకు ఏమీ లేదు, ఆయన నిర్దోషి అనే తీర్పుచెప్పాలని కోరుకొంటున్నాను. కాని చనిపోయిన వ్యక్తి యొక్క భార్య ఐ విట్‌నెస్, ఆమె ఫలానా వ్యక్తి అని చెప్పింది. ఆ తరువాత కేసు అంతా అయిపోయాక జడ్జిమెంట్ చెప్పబోయే దశలో ఆయన ఆ కేసులోలేడన్న పేరుతో ఆమెకు మీరు ఏరకంగా న్యాయం చేయగలుగుతారు? కొత్త కేసు పెట్టబోతున్నారా?

శ్రీ కె. ప్రభాకరరావు:- ఆయనకు ఇద్దరు భార్యలు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- కావచ్చు, కాని వారికి ఏరకంగా న్యాయం జరుగుతుంది? అందువల్ల నేను మనవిచేసేది సాంప్రదాయాలకు విలువలేదా? రాజ్యాంగానికి విలువలేదా? కనీసం చట్టాలకు విలువలేదా? దేనికీ విలువలేని పద్ధతిలో మీరు రకరకాల నిర్ణయాలు తీసుకోవడం మంచిదికాదు. మీకు ఏమైనా సాంప్రదాయాలమీద, న్యాయసూత్రాలమీద, చట్టంమీద, సామాజిక

విలువలమీద నమ్మకంవుంటే దీనిని విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఇంతకంటే వివరణ అవసరంలేదని మనవిచేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నేను మెయిన్ పాయింట్స్ మాత్రం చెపుతాను. మొట్టమొదటగా నేను ఈ సభ దృష్టికి తేదలచుకొన్నది ఏమిటంటే అనాడు రాంమోహన్‌రావుగారు యం.ఎల్.ఏ. కాదు, ఒక సామాన్య పార్టీ కార్యకర్త.

Sri K. Vidyadhara Rao:- This is the second instance wherein you have given opportunity to another Member.

Mr. Deputy Speaker:- This is not precedent. I slightly deviated. As a matter of fact, I allowed Mr. B. Venkateswara Rao even though his name is not there.

Sri K. Vidyadhara Rao:- I have no objection for him. I am a signatory. Yesterday, he had an opportunity also. Is it a convention?

Mr. Deputy Speaker:- It is not a precedent.

శ్రీ కె. విద్యాధరరావు:- దయచేసి రికార్డు చూడండి.

శ్రీ కె. ప్రభాకరరావు:- అనాడు ఆయన సామాన్య పార్టీ కార్యకర్త, ఆనాడు ప్రభుత్వంలో ఉన్న రాజకీయపార్టీ జిల్లాలో ఎన్నికల సమయంలో చేస్తున్న రిప్రెసివ్ మెజర్స్‌ను వ్యతిరేకిస్తూ అనేక ఉద్యమాలలో పాల్గొన్న ఒక రాజకీయపార్టీ కార్యకర్త అయిన, ఆనాడు ఆయన ఎం.ఎల్.ఏ కాదు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో లేదు. రాంమోహన్‌గారిని ఒక మర్డర్ కేసులో ఇంప్లికేట్ చేశారన్న విషయం అందరికీ తెలుసు. ఫాక్ట్స్ జడ్జిమెంట్‌లో తేలవచ్చు. ముఖ్యంగా ఈవేళ మాట్లాడిన కొందరు ప్రభుత్వం ఒక చెడు సాంప్రదాయాన్ని సృష్టిస్తోందని అన్నారు. విద్యాసాగర్‌రావుగారు, వెంకటేశ్వరరావుగారు, నాగేశ్వరరావుగారు, ముద్దుకృష్ణమనాయుడుగారు మొదలైనవారు ఇది తప్పని అన్నారు. They issued instructions just in one line. 'Government is pleased to withdraw the case.' అని మనవిచేస్తున్నాను. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఈవేళ కాయిన్‌చేసిన ప్రొజియాలజీ కాదని మనవిచేస్తున్నాను. గతంలో కూడా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో వున్నప్పుడు 1498/79, 70/85, 74/85, 93/85, నరసారావు పేట క్రిమినల్ కేస్ నెం. 7/86, ఇవన్నీకూడా కృష్ణాజిల్లాలో ఒక కేసు, గుంటూరుజిల్లాలో మూడు కేసులు, కడపజిల్లాలో ఒక కేసు – వీటిని కేవలం 1,2 లైన్ల కమ్యూనికేషన్ కలెక్టర్స్‌కు పంపించి విత్‌డ్రా చేయడం జరిగింది. ఇది విచిత్రంగా వుందని బోడేపూడి వెంకటేశ్వరరావుగారు అన్నారు. రాకెట్ స్పీడ్‌లో కేవలం 40 రోజులలో ఈ కేసును డిస్పోజల్ చేయడం జరిగింది, ఇది ఆశ్చర్యంగా

వుండి, రాజమండ్రి మునిసిపాలిటిపై ఒక హౌసుకమిటిని వేయడం జరిగింది. తమరుకూడా సభ్యులుగా వున్నారు. నేను కూడా సభ్యునిగా వున్నాను. How the extra-constitutional authorities prevailed upon the then Government? చెప్పడానికి ఒక ఇన్సిడెంటు చెప్పుతాను. ఆనాడు ఒక హౌసు కమిటిలో సభ్యునిగావుండి, ఒక రిపోర్టు - డ్రాఫ్టు ఫైనలైజ్ చేస్కేదాన్ని సెక్ర్బు మార్నింగు హౌసులోకి వచ్చేటప్పటికి ప్యారాగ్రాఫ్స్ మారిపోయాయి. మరొక విధంగా చేసినటువంటి ఎక్స్ట్రా కాన్స్టిట్యూషనల్ అథారిటీ ...

(అధికారపక్షం వైపునుండి - 'షేమ్' - 'షేమ్')

(ఇంటరప్షన్)

హౌసు కమిటీ రిపోర్టు ప్యారాకు ప్యారా తీసేశారు, ఎక్స్ట్రా కాన్స్టిట్యూషనల్ అథారిటీ రిమూవ్ చేశారని చెప్పారు. Has it been brought to the notice of the Speaker or in the House because this is a very bad precedent? ఎప్పుడు అయితే డెసిషన్ ఇచ్చారో - The Senior Member knows the rules and regulations governed by the House Committee. రిమూవ్ చేశారన్నారు. రిమూవ్‌చేస్తే తదుపరి ... If it has not been mentioned in the report of the House Committee, has it been brought before the notice of the Speaker then? Has it been removed from the record by the Speaker? Did he bring it before the notice of the then Speaker that the para, mentioned in the House Committee report when it was finalised, has been removed when it was tabled in the House? That is the main point. ఇవాళ తీసేశారంటే అది ఏరకంగా సమయమూ కాదు, సందర్భమూ కాదు.

Mr. Deputy Speaker:- Prabhakara Rao garu, it is not concerned with the subject.

Sri K. Prabhakara Rao:- I do not like to say anything on this, Sir.

Sri K. Vidyadhara Rao:- Sir, I am on a point of order. శ్రీ కుడిపూడి ప్రభాకరరావు సీనియర్ సభ్యులు. సబ్జెక్టు డివియేట్ అయ్యారు - తమరు కూడా మెన్షన్ చేశారు.

Sri K. Prabhakara Rao:- I do not like that. అప్పుడు ఉపయోగం లేదు. ఆనాడు మీరు హౌసు కమిటీలో లేరు. వారు హౌసు కమిటీలో వున్నారు. వారికి తెలుసు. ఏమి చేసేది ... నేను చెప్పాను ... దానిలో ఔనా కాదా అనే విషయాన్ని మనవిచేశాను. I do not like to take much of your valuable time. Finally, the thing is, Government is always at liberty to take a decision on this point. So,

decision has been taken. It is ultimately, upto the Court to accept it or not. Let us leave it there. Thank you very much, Sir.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఛార్జి గవర్నమెంటు మీదే కాని జక్కంపూడి రామ్‌మోహన్‌రావు మీద కాదు. అందుకు వారు సెల్ఫ్ ఎక్స్‌ప్లనేషన్ చెప్పవలసిన అవసరం లేదు. ప్రభుత్వం పద్ధతులు తప్పింది అని తప్ప ... ఎవరు కూడా ఆయన మీద ఆరోపించలేదు.

శ్రీ జె. రామ్‌మోహన్‌రావు:- అధ్యక్షా, గతంలో కూడా రెండు సార్లు శాసనసభలో యిది ప్రస్తావనకు రావడం, అప్పుడు నా పేరు ఎత్తినందుకు ఆనాటి సభాధ్యక్షులు నాకు అవకాశం కూడా యివ్వడం జరిగింది. సభలో తోటి శాసనసభ్యులు ఎవరి మీద అయినా వారికి సంబంధించిన అభియోగం వచ్చినప్పుడు వారికి అవకాశం యిస్తూ వచ్చిన సంప్రదాయం నాకు తెలుసు. రెండు సంవత్సరాల అనుభవంలో చూస్తున్నాను. దయచేసి, నాకు అవకాశం ఇప్పించండి? అధ్యక్షా, యీ రోజున ప్రతిపక్షపార్టీలకు చెందిన కొంతమంది మిత్రులు ఏది అయితే నా మీద మోపబడిన కేసును రద్దు చేసిందని, ఆ రద్దునకు వారు ప్రతిఘటిస్తూ? యీ రోజు శాసనసభలో ప్రవేశపెట్టిన 304లో అందరూ, అది ఒక తోటి శాసనసభ్యుడిగా యీ కేసు నుండి అంటె నేను బయటపడాలని కోరుకుంటూ యీ కేసు నుంచి బయటపడితే ప్రధానంగా సంతోషించేవారము మేము అని అన్నందుకు ముఖ్యంగా నేను వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. దయచేసి, ఒకసారి కేసు విషయంలో లోతుగా వెళ్లకపోయినప్పటికీ కొన్ని సందర్భాల్లో, విద్యాసాగరరావుగారు చనిపోయిన వ్యక్తికి చెందిన భార్య గురించి వారి కుటుంబం గురించి మరి చాలా ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడారు కాబట్టి, కొంచెం మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలి. ప్రతిపక్ష సభ్యులందరికి మీ తోటి సభ్యునిగా కూడా మీరు చూపిన సానుభూతిని దృష్టిలో పెట్టుకుని నాకు కూడా కొంచెం అవకాశం యిప్పించవలసిందిగా కోరుతూ, మధ్యలో ఇబ్బంది పెట్టకుండా, కోపరేట్ చేయాల్సిందిగా కోరుతున్నాను. ఏది అయితే యీ కేసు నమోదు చేయబడిందో, మార్చి 12, 1988వ సంవత్సరం ...

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- వారు అనుభవం లేకుండా మాట్లాడుతున్నారు. వారికి మంచిది కాదు ... మెరిట్స్ ఆఫ్‌ది కేసు ...

శ్రీ జె. రామ్‌మోహన్‌రావు:- అది ఎంతవరకు వెళ్లాలో అంతవరకే వెళతాము. డీప్‌గా వెళ్లనని ముందే చెప్పుతున్నాను. నేను అధ్యక్షా, మెరిట్స్‌లోకి వెళ్లదలచుకోలేదు. వారు ఎంతవరకు ఏ విషయాలు ఎత్తారో - భార్య, భార్య అని చెప్పి చనిపోయిన వారి భార్యను గురించి, ఒక హరిజనుడు, కార్మికుడు ఆయన గురించి తెలియచేసిన విషయం గురించి నాకు తెలిసివున్నంత, చేతన్నైనంత చెప్పుకునే అవకాశం ఇవ్వండి. తోటి సభ్యుడు చెప్పడానికి అబ్జెక్టు చేస్తే ఎలా? చెప్పినంత మాత్రాన జడ్జిమెంటు జరిగిపోయేది కాదు. చెప్పినదాంట్లో ప్రమాదకరమైన నష్టాలు లేవని తెలుసు. అటువంటి సమయంలో తోటి సభ్యునికి మాట్లాడడానికి అవకాశం యివ్వాలి. లాస్టుకు సభ ఏ నిర్ణయం చేసినా కట్టుబడి వుంటాను కాని మాట్లాడడానికి అవకాశం ఇప్పించండి. ఆ రోజున 12వ తేదీన మార్చి, 1988 తారీఖున ఒక బహిరంగ హత్య జరిగింది. అంతకు ముందు

రోజు 11వ తేదీన రాజమండ్రి సుబ్రహ్మణ్య మైదానంలో బహిరంగ సభలో మాట్లాడుతూ, గత ప్రభుత్వాన్ని తీవ్రంగా దూషించడం జరిగింది. ఆనాటి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ఆ శాసనసభ్యుల చేతులలో చిక్కుకుపోయిన ఒకరిద్దరు పోలీసు అధికారులను నిశితంగా విమర్శించడం జరిగింది. అది దృష్టిలో పెట్టుకుని, ఆ రోజు అంటే హత్య జరగడానికి ముందు రోజు రాత్రి, నా మీద ఎఫ్.ఐ.ఆర్. రిజిస్టర్ అయింది. పోలీసు ఉన్నతాధికారులను విమర్శించడాన్ని వారు పరువు నష్టం వచ్చినట్లుగా మాట్లాడారనిచెప్పి, భారత రాజ్యాంగంలో కానీ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో కానీ ఎక్కడా లేని విధంగా సెక్షన్ 500, 501 క్రింద ఫలానా వ్యక్తి పోలీసు అధికారుల గురించి ఇట్లా మాట్లాడారని కనుక వారి పరువుకు నష్టం వచ్చింది కనుక రామమోహనరావు మీద కేసు పెడుతున్నట్లుగా కానిస్టేబుల్ చేత పోలీసు స్టేషన్లో కంప్లయింట్ ఇచ్చారు. జనరల్‌గా పరువు నష్టం దావాలు ప్రయివేటుగా వేస్తారు. ప్రభుత్వం వేసినా, దానికి పద్ధతి అది కాదు అని రీసెంట్‌గా మేజిస్ట్రేటు కోర్టులో కొట్టివేయడం జరిగింది. 'ఎవరయ్యా ఈ కేసు పెట్టింది? బుర్ర ఉందా వాళ్లకు' అని మేజిస్ట్రేటు విమర్శించడం కూడా జరిగింది. నా మీద కక్ష కట్టింది అనడానికి కారణం మర్డర్ జరగడానికి 24 గంటల ముందు జరిగిన ఇన్సిడెంట్‌లో నా మీద పెట్టిన కేసు, బహిరంగసభలో ఆ ప్రభుత్వాన్ని దించేయాలనే దురుద్దేశంతో ఇతను మాట్లాడారు కనుక కేసు రిజిస్టర్ చేయడం జరిగిందన్నారు. ఆ మరునాడే దురదృష్టవశాత్తు పేపర్ మిల్లు దగ్గర కడియం నియోజకవర్గ పరిధిలోనే ఈ హత్య జరిగింది. లోకల్ ఫ్యాక్షన్స్ వల్ల జరిగిన ఈ హత్యలో నన్ను నిందితుడిగా ఇరికించడానికి చేసిన ప్రయత్నం అంతా ఇంతా కాదు. హత్య జరిగిన వెంటనే మేమందరం వెళ్లాము. చనిపోయింది ఎవరయినా సరే పేపర్ మిల్లు కార్మికుడు అనే ఉద్దేశంతో చాలామందిమి పరామర్శకు వెళ్లాము. పోలీసు అధికారులు, ఆ ప్రాంత ప్రజలు వేల మంది అక్కడకు వెళ్లి రావడం జరిగింది. అయితే ఆ క్షణంలో ఎవరికీ ఆలోచన రాలేదు. ఉద్దేశం లేదు. చనిపోయిన తరువాత శవాన్ని హాస్పటల్‌కు తరలించిన తరువాత ... 1.30 మ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డీటెయిల్స్ వద్దు.

శ్రీ జె. రామమోహనరావు:- శవాన్ని హాస్పటల్‌కు తరలించిన తర్వాత ఆనాటి ప్రభుత్వానికి చెందిన శాసనసభ్యులు కొందరు అక్కడకు వచ్చి, చనిపోయిన వ్యక్తికి సంబంధించిన ఉంపుడుగత్తెగా గల ఆమెను ఎక్కడో దూరంగా ఉంటే, కారు పంపించి, తెప్పించి, ఆమెతో ఒక కంప్లయింట్ ఇప్పించి, కేసు రిజిస్టర్ చేయించారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, 'ఉంపుడుకత్తె' అంటున్నారు. ఎక్స్‌పంజ్ చేయ్యాలి.

శ్రీ జె. రామమోహనరావు:- 'భార్య, భార్య' అని పదిసార్లు అన్నారు కాబట్టి చెబుతున్నాను. రియల్‌గా, తాళి కట్టించుకున్న భార్య పత్రికల వారిని పిలిచి 'నా భర్తకు అన్యాయం జరిగింది. ఫలానా వారు చంపడం మేము కళ్లారా చూశాము' అని చెప్పినా, స్వంత తండ్రి, భార్యా చెప్పినా, పదే పదే మొత్తుకున్నా, వారిద్దరినీ ప్రక్కకు గెంటేసి ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నో నో.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె. రామమోహనరావు:– భార్య అని పదే పదే చెప్పారు కనుక చెబుతున్నాను. భార్య ఎంత మొత్తుకున్నా, భార్యగా గుర్తించి ఆమెకు పేపర్ మిల్లు వారు ఇచ్చిన కాంపెన్సేషన్, ఆనాటి ప్రభుత్వంలో ఉన్న ఎం.ఆర్.ఓ. లీగల్ హెయిర్ సర్టిఫికేట్ ఇచ్చినా కూడా ఆమెకు న్యాయం చెయ్యలేదు. 7 సంవత్సరాలకు ముందున్న రోజులలో ఏ కుటుంబానికి చెందిన క్రిమినల్ కేసులున్నాయంటే, ఆ కుటుంబంలో పిల్లనో, పిల్లవాడినో ఇవ్వడానికి జడిసే రోజులు అవి. క్రిమినల్ కేసు అంటే మచ్చ వచ్చే రోజులవి. కేసులకి విలువ లేకుండా, ఒక్కొక్క కుటుంబం మీదా, ఒక్కొక్క కార్యకర్త మీదా వందలాది కేసులు పెట్టారు. కేసు నిలబడుతుందా, ఫలితాలు వస్తాయా, నిజమైన దోషులు దొరుకుతారా, లేదా అనేది ఆలోచించకుండా ....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వివరాలకు వెళ్ళకూడదు.

శ్రీ జె. రామమోహనరావు:– వారు భుజాలు తడుముకుంటున్నారెందుకో? నేను ముందు ముందు ఏం చెబుతానో అని అనుకుంటున్నారు. కంగారు పడుతున్నారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– భార్య అని ప్రస్తావించారు కనుక వివరించారు. అంతవరకే.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఏమయినా చెప్పమనండి. ఎవరికేమీ భయం లేదు.

శ్రీ జె. రామమోహనరావు:– అధ్యక్షా, మీరు చెప్పినట్లే వింటాను. ఎక్కడ శవం దొరికితే ఆ రోజులలో అక్కడ శవం మీద పచ్చగుడ్డ పరిచి ఊరేగింపు తీసి, ఫలితాలు పొందాలని చూసే పరిస్థితులలో, ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేకున్నా, శవం మీద పచ్చగుడ్డ పరిచేసి, ఊరేగింపు చేసి, ఆయన తెలుగుదేశం పార్టీ కార్యకర్త అనే, కాంగ్రెస్ పార్టీ వారు హత్య చేసినట్లు ఆనాటి నాయకులు ప్రకటించినప్పటికీ, ఎఫ్.ఐ.ఆర్.లో మాత్రం టి.ఎన్.టి.యు.సి.కి సంబంధించిన, కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన కార్యకర్తలు అనేక మంది మీద ...

(తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు గౌరవసభ్యులు తమ స్థానాలలో లేచి నిలబడి, తీవ్ర అభ్యంతరం తెలుపసాగారు.)

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్, మీరు ఇదంతా చెబుతుంటే ఎందుకు ఎలవ్ చేస్తున్నారు? నో.

శ్రీ జె. రామమోహనరావు:– వారి పార్టీలోనే గ్రూపులున్న వారిని, వైరం ఉన్న వారిని ఈ కేసులో ఇరికించారు. సురేష్‌కుమార్ అనే నాయకుడిని, ఆదినారాయణ అనే పేపర్‌మిల్లు రికగ్నయిజ్డ్ యూనియన్ నాయకుడిని, నన్ను ఇన్వాల్వ్ చేశారు. అమాయకులను ఇన్వాల్వ్ చేశారు.

(తెలుగుదేశంపార్టీ వైపు నుండి పలువురు గౌరవసభ్యులు నో, నో అంటూ తీవ్రంగా అభ్యంతరం తెలుపసాగారు.)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రాంమోహనరావుగారూ, మీ మీద వారు వ్యక్తిగతంగా ఆరోపణలు చెయ్యలేదు. గవర్నమెంట్ జి.వో. అనే కానీ ...

(ఇంటరప్షన్స్)

(తెలుగుదేశంపార్టీకి చెందిన గౌరవసభ్యులందరూ కూడా లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు.)

శ్రీ టి. సీతారాం:- జి.వో. వరకే వారికి కన్ఫెషన్ కమ్మని చెప్పండి. ఇదంతా ఏమిటి? ఎట్లా ఎలవ్ చేస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రామమోహనరావుగారూ వ్యక్తిగతంగా వారెవరూ మిమ్మల్ని ఆరోపించలేదు. మీరు నేరం చేశారని అనలేదు. గవర్నమెంట్ జి.వో.కు సంబంధించే మాట్లాడారు కానీ మిమ్మల్ని వ్యక్తిగతంగా ఆరోపించలేదు. చెప్పవలసింది చెప్పారు. భార్య అన్నారు కనుక వివరించారు. అంతవరకే.

శ్రీ జె. రామమోహరావు:- సీనియర్ నాయకులు నాగేశ్వరరావుగారూ, వెంకటేశ్వర రావుగారూ ఉన్నారు. భారతదేశంలో ఒకనాడు ప్రధాన ప్రతిపక్షకంగా ఉండి, పేరు పొందిన నాయకత్వంలో ఉన్నవారు. వారికి నా మొర కొంత ఆలకింపచేయాలని నా ఉద్దేశము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- అవసరం లేదు. మీ మీద పర్సనల్ ఎలిగేషన్స్ ఎవరూ చెయ్యలేదు.

శ్రీ జె. రామమోహనరావు:- సరేనండీ. సాధారణంగా ఈ కేసులలో పోలీసులు అరెస్టు చేయ్యడం ఒక పద్ధతి. సరెండర్ కావడం ఒక పద్ధతి. కోర్టుకి వెళ్ళి కానీ, పోలీసు స్టేషన్‌కు వెళ్ళి కానీ సరెండర్ కావచ్చు. ఈ కేసుని నామీద మోపడం జరిగిందని మిత్రుల ద్వారా వారం రోజుల తరువాత విని, నేను ఆ రాత్రి నాకు నేనుగా కోర్టుకి వెళ్ళి, సరెండర్ అయ్యాను. మేజిస్ట్రేటు కోర్టులో సరెండర్ అయ్యాను. అప్పుడు అక్కడ నుంచి రాజమండ్రి సెంట్రల్ జైలు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంటే చేతులకి బేడీలు వేసి, నడిపించుకుని వెళ్ళారు. రిమాండుకు మెజిస్టీరియల్ ఆర్డర్ ద్వారా పంపబడ్డాను. మోటారు స్కైకిల్ యాక్సిడెంటులో కాలు విరగగొట్టుకొని సంవత్సరంన్నర ఉస్మానియా హాస్పిటల్స్, వేరే హాస్పటల్స్‌లో ఉండి అప్పుడప్పుడే కుంటుతూ నడుస్తున్న నన్ను నాలుగు కిలో మీటర్లు చేతులకు బేడీలు వేసి ఈడ్చుకుంటూ తీసుకువెళ్ళిన ఘనత ఆ ప్రభుత్వానికే దక్కుతుంది. సినిమాలలో ఇటువంటివి చూస్తాము.

(ఇంటరప్షన్స్)

కోర్టు నుంచి సెంట్రల్ జైలుకు బయలుదేరినప్పుడు నాతో పదిమందో, ఇరవై మందో ఉంటే, నాలుగు కిలోమీటర్లు నడిచేసరికి అయిదారువేల మంది వచ్చారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఏమిటండీ ఇదంతా? ఎట్లా ఎలవ్ చేస్తున్నారు మీరు? నో.. వీల్లేదు. ఇదంతా చెప్పడం ఏమిటి? మీరు పార్షియల్‌గా ఉన్నారు.

(తెలుగుదేశంపార్టీకి చెందిన గౌరవసభ్యులు లేచి నిలబడి అభ్యంతరం తెలుపసాగారు.)

శ్రీ జె. రామమోహనరావు:- అసలు రహస్యాలు బయటకు వస్తాయని భుజాలు తడుము కుంటున్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ...

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి. ఈ పద్ధతి బాగాలేదు.

శ్రీ జె. రామమోహనరావు:- చంద్రబాబునాయుడుగారికి అంత ఆవేశం ఎందుకు? ఆయన గొడవేమీ ఎత్తను. ఆవేశపడరాదని చెప్పండి.

(ఈ దశలో అధికార పక్షానికి చెందిన కొందరు గౌరవసభ్యుల నుండీ, తెలుగుదేశంపార్టీకి చెందిన గౌరవసభ్యుల నుండీ తీవ్ర అభ్యంతరాలు తెలుపడం జరిగింది.)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- (లేచి నిలబడి) ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్. రామమోహన రావుగారూ, మిమ్మల్ని ఆ రోజులలో తెలుగుదేశంపార్టీ వారు అవస్థలు పెట్టారని ఇప్పుడు ఇక్కడ చెప్పడం సమంజసంకాదు. సమయం కాదు. చెప్పవలసిన అవసరంలేదు. ఈ కేసుకి సంబంధించి పెట్టిన అవస్థల గురించి కూడా ఇక్కడ చెప్పనవసరం లేదు. అనవసరంగా గల్లంతులోకి వ్యవహారాన్ని దించకండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవసభ్యులు శ్రీమతి వి. రత్నకుమారి, శ్రీ పి. సుధీర్‌కుమార్, శ్రీ ఎ. రాంబాబు తదితరులు తమ స్థానాలలో లేచి నిలబడ్డారు.)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాధరరావుగారూ, ఆ రోజులలో వారిని టార్చర్ చేసారని చెప్పారే అనుకోండి, ఇంతలో ఆకాశం మీద పడినట్లుగా ఎందుకు అందరూ ఒకేసారి లేచి గొడవ చేయ్యడం?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు ఛైర్‌ని మిస్‌యూజ్ చేస్తున్నారు? ఎట్లా ఎలవ్ చేశారు? ఇది పద్ధతి కాదు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రాపర్‌గా బిహేవ్ చెయ్యండి· సభలో డిస్‌ఆర్డర్ క్రియేట్ చెయ్యకండి· ఇది పద్ధతి కాదు·

(ఇంటరప్షన్స్)

Sri N. Chandrababu Naidu:- You are misusing the Chair. 1·40 మ·

(Interruptions)

శ్రీ పి· జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ప్రతిసారి మిమ్ములను బెదిరించి మాట్లాడుతున్నారు·

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:- మీరు పావులాగా వాడుకోండి·

(అంతరాయం)

మీరు పావులాగా వాడుకోండి· మేము చూస్తూ ఊరుకుంటాము·

(అంతరాయం)

శ్రీ టి· సీతారాం (ఆముదాలవలస):- అధ్యక్షా, అధ్యక్షా,

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మిస్టర్ సీతారాం, చంద్రబాబునాయుడూ మీరు రెజిలింగ్‌కు వచ్చినట్లు మాట్లాడుతున్నారేమిటి? రెజిలింగ్‌కు వచ్చారా? చర్చించడానికి వచ్చారా? బిహేవ ప్రాపర్లీ·

Sri A. Rambabu:- Point of order, Sir ...

(అంతరాయం)

Mr. Deputy Speaker:- No point of order and no speech by Mr. Ramamohana Rao. I request the Hon'ble Minister to give his reply.

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- I want to speak ...

(Shoutings) (Interruptions)

Mr. Deputy Speaker:- Will you feel that this sort of shouting is good? Learn to behave as M.L.A.s here? Behave in a manner derogatory to the House .....

(Interruptions)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ప్రతిసారి ఛైర్‌ని బెదిరించి మాట్లాడడం మంచిది కాదు. వారికి వార్నింగ్ ఇవ్వండి.

(Interruptions)

Mr. Deputy Speaker:- Behave properly.

(Interruptions)

Sri K. Vidyadhara Rao:- It is not good ...

(Interruptions) (Shouts from Opposition Benches)

Mr. Deputy Speaker:- If you make allegations against the Chair, it would be contempt of the House. You have to face the consequences. You have to face the music. The Chair will take care of itself.

Sri A. Rambabu:- Sir, point of order ...

Sri K. Vidyadhara Rao:- Sir, let me say ...

Mr. Deputy Speaker:- Let him say. What is the point of order? పాయింటాఫ్ ఆర్డర్ అయిన తరువాత చూద్దాం. అవసరం ఉంటే చూస్తాను.

(అంతరాయం)

మీరు కూర్చోండి. పాయింటాఫ్ ఆర్డరయిన తరువాత చూద్దాం. పాయింటాఫ్ ఆర్డర్ వినినివ్వండి. తరువాత చూద్దాం. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

పాయింటాఫ్ ఆర్డర్ అయిన తరువాత అవసరం అనుకుంటే ఆలోచిద్దాం. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్. He has got a right to raise a point of order. If there is no point of order, I will reject it.

(Interruptions)

Let him complete first.

(Interruptions) (Shouts from Opposition Benches)

Do not behave in an indecent manner. It is not good. What is that howling?

(Interruptions)

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, నిన్న తమరు ఇదే క్వశ్చన్‌లో ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చేటప్పుడు డైరెక్టు ఎలిగేషన్ ఒక సభ్యుడి మీద వస్తే, ఆ డైరెక్టు ఎలిగేషన్ ఎందుకు వచ్చిందీ అని చెప్పి ఎక్స్‌ప్లనేషన్ ఇస్తుంటే, you gave a different interpretation. You have not given the opportunity. 'No explanation' అని తమరు రూలింగు ఇచ్చారు· ఇవాళ 304 వచ్చినప్పుడు, here there is particular ambit of 304. We want to know whether the Government is within its right to issue a G.O. to withdraw a case. కేసు గురించి చర్చ జరిగింది· కేసు గురించి చర్చ జరుగుతున్నప్పుడు ···

(అంతరాయం)

Mr. Deputy Speaker:- Let him complete.

శ్రీ కె· విద్యాధరరావు:- సర్ ఇవ్వాల గౌరవ సభ్యుడు ఆయన ఎక్స్‌ప్లనేషన్‌లో ···· Nobody has made any allegation against the Hon'ble Member. Only we questioned the authority of the Government in withdrawing the case. Inspite of that, you have been hearing him. You have given an opportunity to explain. He has got outside the ambit of the 304. he was telling about the imprisonment, hand-cuffing and all those things. I request, in the interest of the proper norms of the House, please expunge the matters outside the subject. దయచేసి ఎక్స్‌పంజ్ చేయండి· లేకపోతే మీరు నిన్న ఒక రకమయిన రూలింగు ఇచ్చారు· డైరెక్టుగా ఎలిగేషన్ ఎగెనెస్టు మెంబర్ వస్తే ఆ ఎలిగేషన్ వచ్చినప్పుడు ఆ ఎలిగేషన్ ఎందుకు వచ్చిందని చెప్పుకోవడానికి కూడా తమరు అవకాశం ఇవ్వలేదు·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పూర్తిగా ఇచ్చాను·

శ్రీ కె· విద్యాధరరావు:- ఇవ్వాళ ఎలిగేషన్ రాకపోయినా చేసారు· దయచేసి క్లియర్ కట్‌గా, please tell whether you are permitting the matters outside the ambit of 304 or are you expunging it?

Mr. Deputy Speaker:- Matter pertaining to 304 only, I am allowing.

శ్రీ కె· విద్యాధరరావు:- ఔట్‌సైడ్ దట్ ఎక్స్‌పంజ్ చేసినట్లు రూలింగు ఇస్తున్నారా, లేదా? ఉంపుడుగత్తె - ఏమిటి సార్ ఇది·

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు విద్యాధరరావుగారు మాట్లాడినప్పుడు మీకు తోచలేదా? వారి భార్య పాపం హరిజన్, సఫర్ అవుతోంది అంటే - ఆయన భార్య కాదండి, అసలు భార్య వేరే ఉందని చెప్పి చెప్పుకునే అవకాశం లేదా?

శ్రీ కె. విద్యాధరరావు:- ఉంపుడుగత్తెకు, భార్యకు డిఫరెన్సు తెలియలేదా? మీరు స్త్రీని ఆ విధంగా ఈ హౌసులో అవమానపరుస్తారా?

Mr. Deputy Speaker:- If there is anything contrary to the dignity of the House or contrary to the subject here or if it is irrelevant to the subject, I will certainly expunge. So far as, this matter is concerned, there is no material which is irrelevant here. Now, I request the Hon'ble Minister to give his reply. Home Minister will give his reply.

శ్రీ ఏ. రాంబాబు:- పాయింటాఫ్ ఆర్డర్ సర్

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు పాయింటూ లేదు, ఆర్డరూ లేదు. Let the Hon'ble Minister reply.

శ్రీ జె. రాంమోహనరావు:- నేను చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వరా,

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రాంమోహనరావుగారూ మీరు ఇంక చెప్పవలసింది ఏమీ లేదు. ఏమయినా ఉంటే మినిస్టరుగారి రిప్లయి అయిన తరువాత ఇస్తాను.

(శ్రీ పి. సుధీర్‌కుమార్, శ్రీ కె. ఈశ్వర్‌కుమార్, శ్రీ ఏ. రాంబాబు)
శ్రీ జె. రామ్‌మోహనరావుగార్లు అందరూ ఒకేసారి లేచి నిలబడి ఒకేసారి మాట్లాడసాగారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- తరువాత ఇస్తాను. మినిస్టరుగారి రిప్లయి అయిన తరువాత చూద్దాం. క్లారిఫికేషన్స్‌లో చూద్దాం.

(అంతరాయం)

మినిష్టరుగారి రిప్లయి అయిన తరువాతే. రాంబాబుగారూ ప్లీజ్ కోఆపరేట్.

శ్రీ జె. రాంమోహనరావు:- నా మీద అభియోగం మోపబడింది. నా పేరు మెన్షన్ చేసారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పేరు మెన్షన్ చేస్తే మీరు చెప్పవలసింది చెప్పారు. ఇంకా ఏమయినా ఉంటే రిప్లయి కానివ్వండి. మిమ్ములను పెట్టిన బాధలు కానీ, ఫాల్స్ కేసుని కానీ అవన్నీ ఇక్కడ రిలవెంటు కాదు.

శ్రీ జె. రాంమోహనరావు:- రిప్లయి అయిన తరువాత ఏముంటుంది? భలేవారే. విషయం నాది. దయచేసి వినండి. నా మనసులో ఉన్నది నన్ను చెప్పుకోనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీ మనసులో ఉన్నది చెప్పేసారు. దీనికి సంబంధించి ఇంకేమయినా ఉంటే తరువాత నేను ఇస్తాను.

శ్రీ జె. రాంమోహనరావు:- డెసిషన్ ఏమయినా తీసుకోవలసి ఉంటే సష్ఫ్యడిగా నేను చెప్పుకునే అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎంతవరకూ అవసరమో అంతవరకూ ఇప్పుడు వచ్చేసింది. మీ మనసులో చాలా విషయాలు ఉండవచ్చు. దానికి అవసరమయినది మీరు చెప్పారు. ఇందులో వచ్చేసింది. ఇంకా మీరు చెప్పవలసిన అవసరం లేదు. వాటికి అన్నిటికీ ఇక్కడ అవకాశం లేదు.

శ్రీ జె. రామమోహనరావు:- ఇదెక్కడి అన్యాయం సర్?

(అంతరాయం)

నాకు అన్యాయం జరిగింది. విషయం నాది కాబట్టి పూర్తి ఎక్స్‌ప్లనేషన్ సభకు వినిపించవలసిన అవసరం వున్నది.

శ్రీ పి. వెంకటరావు:- నేను ఒక విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను. నిన్న 1-మ 304 నోటీస్ మీద దాదాపు అరగంట పైన చర్చ జరిగింది. అన్ని ఫాక్ట్స్ అనండి, లేకపోతే వారి దగ్గర వున్న మెటీరియల్ అనండి, పెద్దలు చెప్పుకువచ్చారు. ఇష్యూ ఏమో అటనిది. రెండవది గవర్నమెంట్ సమస్య. గవర్నమెంట్ ఏమో దానిని రద్దు చేయడం, ఇష్యూ ఏమో ఆయనది. పెద్దలు విద్యాధరరావుగారు చెప్పినట్లు ఇక్కడ ఫ్లోర్ లీడర్స్ అందరం ఆర్బిటరీలోనే రోజూ వుంటున్నామా? ఒక మెంబర్ తన నైతిక బాధ్యత మీద లేకపోతే తన ఫంక్షనింగ్ మీద 304 నోటీస్ ఇక్కడకు వచ్చినప్పుడు తనకు వున్న ధోరణిలోనే చెప్పవచ్చు. ఫలానా పార్టీ అనేది గాకుండా విద్యాధరరావుగారంత నైపుణ్యంగా చెప్పలేకపోవచ్చు. తప్పే చెప్పనేయ్యండి, లేకపోతే అబద్ధం చెప్పనేయ్యండి, లేకపోతే మంచి చెప్పనేయ్యండి. చెప్పే దానికి అవకాశం లేకుండా అతని నోరు నొక్కడానికి ప్రయత్నం చేయడం మంచిది కాదు. వారిని చెప్పనేయ్యండి.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- పాలడుగు వెంకటరావుగారు నోరు నొక్కకూడదని అన్నారు. నిన్న డైరెక్ట్ ఎలిగేషన్‌కు మెంబర్ వచ్చినప్పుడు ఆ మెంబర్ చెప్పుకోడానికి కనీసం అవకాశం అయినా ఇవ్వకుండా ఎంక్వయిరీ వేశారు. ఆ రోజున హౌస్‌లో వచ్చిన చర్చ మీద ప్రస్తావించడానికి అలౌవ్ చేయలేదు. ఎక్స్‌పంజ్ చేయించారు. ఈనాడు It is regarding the issue of a G.O.

(Interruptions)

What was the ruling yesterday?

Mr. Deputy Speaker:- With regard to the relevancy or irrelevancy the Chair knows better.

శ్రీ పి. వెంకటరావు:- ఎలిగేషన్స్ పర్సనల్‌గా చెప్పలేదు. ఇష్యూ వారికి చెప్పవలసిన అవసరం లేదు. ఈ సభకు చెప్పవలసి అవసరం వున్నది.

శ్రీ పి. జనార్థనరెడ్డి:- తెలుగుదేశ ప్రభుత్వం వున్నప్పుడు సభ్యుని మీద అన్యాయంగా కేసు పెట్టారు. అదే కేసు విషయంలో ఇప్పుడు చర్చ జరుగుతున్నది గనుక మా సభ్యునికి మాట్లాడే అవకాశం యివ్వాలి.

శ్రీ జె. రామమోహనరావు:- అధ్యక్షా .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామమోహనరావుగారు దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ పి. జనార్థనరెడ్డి:- తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలపైన ఎన్నో కేసులు పెట్టారు. అక్కడి ప్రజలు అతనిని ఎం.ఎల్.ఏ.గా ఎలెక్ట్ చేసుకున్నారు. ఆయనపైన అన్యాయంగా కేసు పెట్టినారనేది చెప్పుకునే అవకాశం ఇవ్వాలి. తరువాత ఆయనకు ఎలాంటి శిక్ష ఇప్పించాలనే ఆలోచనతో అక్కడ మర్డర్ లేకున్నా ఇరికించారు. అది వారికి తెలుసు. అతని ప్రాణం తీయడానికి ప్రయత్నించారు. ప్రజల తీర్పుతో ఎం.ఎల్.ఎ.గా ఎలెక్ట్ అయి ఇక్కడకు వచ్చారు. ఆయనకు సంబంధం వున్న విషయం కాబట్టి మాట్లాడడానికి అవకాశం యివ్వాలి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తమ దృష్టికి ఎన్నో పర్యాయాలు తీసుకురావడం జరిగింది. Whenever a particular subject arose for discussion on the floor of the House and when a particular issue pertains to a particular Member has been taken up, it has been the usual practice to give him an opportunity to explain himself. Even the Rule 284 contemplates the samething. You are aware of it and I need not repeat. Even yesterday this issue under 304 figures before this House and two of the Hon'ble Members Chandrababu Naidu and Muddu Krishnama Naidu got up to give their explanation. They were given ample opportunity to tell.

(తెలుగుదేశంపార్టీ గౌరవసభ్యుల నుండి యివ్వలేదు, యివ్వలేదు అనే కేకలు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏమిటండీ ఆ కేకలు. మర్యాద నేర్చుకోండి. మధ్యలో ఏమిటి కేకలు.

Sri D.K. Samarasimha Reddy:- If it is to be desputed I cannot help. Everyone of us were present in the House. Both the Members got up and made their own demands. We never hustlted them. Why do you stop a Member from speaking? Even to hang a person, you give him an opportunity to say. Let him say and then the Hon'ble Minister will reply. Then you can ask clarification.

Sri K. Vidyadhara Rao:- He can speak within the ambit of 304. This is a matter between judiciary and them. If he raises the

matter which is the subject of the court ..... I can explain the position of the Rules.

Mr. Deputy Speaker:- You need not tell me.

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ రెయిజ్ చేసుకోవడమేనా? రిప్లయ్ చెప్పే అవకాశం నాకు ఇవ్వరా? ఆయనకు రిప్లయ్ చెప్పవద్దా? సమరసింహారెడ్డిగారు ఇప్పుడు 284 నిబంధన క్రింద పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ of the affected Member or the concerned Member ...

Sri D.K. Samarasimha Reddy:- I agree.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు మెయిన్‌గా గవర్నమెంట్ ఇష్యూ తేవడం ఇర్రెగ్యులర్. ఇల్లీగల్. అబ్యూజ్ ఆఫ్ పవర్ అన్నారు తప్ప రామమోషనరావు నేరం చేశారని అనలేదు. ఆయన నిజంగా ఇంప్లికేట్ చేసుకున్నా మీరు ఎవ్వరు అనలేరు. అయినప్పటికీ ఆయన కేసుకు సంబంధించినది కాబట్టి అవకాశం ఇచ్చాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- కేసులో చెప్పేది ఏమి వున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎవరు రెయిజ్ చేసినా ప్రతిరోజు వారి తాలూకు హరికదలు వారు వాయించారని, ఈ రోజు మీ తాలూకు హరికథలు మీరు వాయిస్తామంటే అది న్యాయం కాదు. దీనిలో ఆయన ఫర్దర్‌గా చెప్పవలసినది ఏమీ లేదు. ఆయన మీద ఎలిగేషన్స్ లేవు. ఒకటి, రెండు డౌట్‌ఫుల్ పాయింట్స్ వుంటే ఆయన క్లారిఫై చేశారు. ఇక ఆ రోజులలో ఆయనకు పెట్టిన కష్టాలు ఆ నేరం ఎలా జరిగింది, లేకపోతే ఆ నేరంలో ఆయన ఎంత అమాయకుడు ఇవన్నీ మెరిట్స్ ఆఫ్ ది కేసులోకి వెళ్ళినట్లు వుంటుంది. ఈ ఇష్యూకు సంబంధించినది కాదు. దయచేసి మీరు మెంబర్‌కు సలహా ఇచ్చి, సహకరించాలి. మంత్రిగారు రిప్లయ్ ఇస్తారు. విషయం పరిష్కారం అవుతుంది. వారికి జరిగిన అన్యాయం చెప్పుకోవడానికి ఇది సమయం కాదు, సందర్భం కాదు.

(అంతరాయం)

శ్రీ జె. రామమోహనరావు:- అధ్యక్షా, ఇది ఏమి న్యాయం సార్.

Sri D.K. Samarasimha Reddy:- In the guise of making personal explanation if he is to make a charge or level allegation against anybody ... Let him have his say. Added to that he will not raise any debatable point here. ఆయన తనలోపల వున్న బాధను, తనకు జరిగిన అన్యాయాన్ని సభ్యుడిగా సభకు చెప్పుకుంటున్నారు. చెప్పుకోనివ్వండి. He is not challenging here. 2-00

నిజం చెప్పాలంటే నేను చాలా క్వయిట్‌గా వున్నాను. I was keeping quiet. As a matter of fact, people ...

(అంతరాయం)

about whom everybody knows in the State, it has become an open secret. They were trying to get out scot free.

(Interruptions)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అసమర్థుడవు. నేను ఓపెన్ ఛాలెంజ్ చేస్తున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- It is an open secret. It is an open book. It is known to everybody.

(అంతరాయం)

There is nothing to hide out. I did not make any challenge. Did I make any challenge? when my name is mentioned, I said that people who know them in the State is an open book. They were allowed to go scot free.

Sri N. Chandrababu Naidu:- You are a XXX.

Mr. Speaker:- It will not go into the record.

(Interruptions)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- XXX ఉండాలయ్యా నీకు. మాట్లాడుతున్నావు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇప్పుడు కేసు విత్‌డ్రా చేసుకుంటారా? ప్రూఫ్ అయిన తరువాత ...

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- స్టేట్‌మెంట్ హోం మినిస్టరుగారితో యిప్పించండి. లేకపోతే మాకు కూడా అవకాశం యివ్వండి.

(అంతరాయం)

Mr. Deputy Speaker:- Your time is over. రామ్మోహన్‌రావుగారూ మీరు మాట్లాడడం అయిపోయింది. మీకు అవకాశం యిచ్చాను. కూర్చోండి. ఛైర్‌ను దబాయించడం ఏమిటండీ? వారిని చూసి మీరు కూడా నేర్చుకుంటున్నారు. ఎవరి మీద ఎలిగేషన్స్ చేయకుండా, ఎవరి పేరు ఎత్తకుండా తొందరగా ఐదు నిముషాలలో ముగించండి.

---

XXX Expunged as ordered by the Chair.

శ్రీ జె. రామమోహనరావు:- అధ్యక్షా, ఎవరినీ విమర్శించకుండా, కనీసం ఎవరి పార్టీపేరు కూడా ఎత్తకుండా చెబుతాను. నిజానికి నేను, ఇది నా జీవితానికి సంబంధించింది సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- మీ ఈతి బాధలు చెప్పుకోవద్దు. త్వరగా ముగించండి.

శ్రీ జె. రామమోహనరావు:- ఈ హౌస్‌లో వున్న ఒక శాసనసభ్యుడి జీవితాన్ని నడిరోడ్డున పెట్టారు అందరూ. ఇది నా జీవితానికి, నా భవిష్యత్తుకూ, నా ప్రాణానికీ సంబంధించిన విషయం. మీరంత అన్యాయం చేయవద్దు. నాకు అన్యాయం జరిగితే పోడియం దగ్గర గానీ, శాసనసభ ఎదురుగుండా కానీ ఎంతకాలమయినా నిరాహారదీక్ష చేస్తాను కానీ, అధ్యక్షా, నాకు కనీసం అవకాశం యివ్వండి. జీ.వో. రద్దు చేయండి, వుంచండి మీ ఇష్టం, సభ ఏదైనా నిర్ణయం తీసుకోండి. జీ.వో.ను గురించి మాటాడను. తోటి సభ్యులు నా పేరెత్తి మాట్లాడినప్పుడు నా నిష్కృతి కాబట్టి మాట్లాడుతున్నాను. తప్పు అయితే రికార్డు నుండి తొలగించండి. కనీసం నా గోడు చెప్పుకోడానికి అవకాశం యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రామమోహనరావుగారు మీరు కావలసినంత చెప్పారు. సరిపోయినంత చెప్పారు. మీ మీద ఏలాంటి ఆపాదన లేదు. ముగింపు చేయండి.

శ్రీ జె. రామమోహనరావు:- సర్, ఇందులో ఉన్న ప్రధాన అంశం జీ.వో. ఇష్యూ చేయడం. రెండవది ప్రాపర్‌గా చేశారా అనే అంశం మీద తర్జనభర్జనలు జరుగుతున్నప్పుడు పెద్దలు ఒక ఇల్లాలుకు అన్యాయం జరిగిందనేదానిని ప్రధానంగా ఎత్తారు కాబట్టి ఇల్లాలు ఎవరు, ఉంపుడుగత్తె ఎవరు అన్న అంశం మీద మళ్ళీ అక్కడ ...

(అంతరాయం)

దయచేసి వాళ్ళ ప్రభుత్వం యిచ్చిన లీగల్ ఎయిడ్ కానీ, పేపర్ మిల్లులో ఆమెకు ఉద్యోగం కల్పించిన విషయం తీసుకుంటే, ఆనాటి ప్రభుత్వం ఎవరయితే ఫిర్యాదుదారు ఉన్నారో, వారికి హోమ్‌గార్డు ఉద్యోగం యిచ్చి ఒక ఉన్నత పోలీస్ అధికారి దగ్గర ఉండేట్లుగా చూచి, పోలీసు క్వార్టర్సులో హోమ్‌గార్డుకు అవకాశం యిచ్చిన సందర్భం, పైగా 294 వ్యభిచార నేరం క్రింద ఫైన్‌కట్టిపెట్టిన రసీట్స్ నా దగ్గర వున్నాయి. వాటిని సబ్మిట్ చేస్తాను. అటువంటి వ్యక్తులను అడ్డుపెట్టుకొని ఒక జీవితంతో, వ్యక్తులతో సంబంధించిన ఆధారం పట్టుకొని దయచేసి మరొకరి జీవితంతో చెలగాటం ఆడవద్దని కోరుతున్నాను ప్రధానంగా జీ.వో. యిష్యూ చేయడం మీద ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రభుత్వానికి విన్నవించేది, ఈ కేసులో పూర్వాపరాలను పరిశీలించి లోపల ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా పరీక్షించి నా నిర్దోషిత్వాన్ని నిరూపించమని కోరుతున్నాను. పెద్దలు వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లు ఈ కేసు ఇంకా ట్రయల్ స్టేజ్ కాలేదు. ఆర్గ్యుమెంట్ కాలేదు. బిఫోర్ జడ్జిమెంట్ మీరు ఏ విధంగా చెప్పగలుగుతారు. నేను మనవిచేసేది వారిని ఎవరినయినా తప్పుదోవ పట్టించి వుండవచ్చు. వాస్తవాలు నేను చెప్పవలసిన అవసరం ఉంది. ఈ శాసనసభలో వున్న కొందరు సీనియర్ నాయకులు వారికి తప్పుడు సమాచారం యిస్తే, నిజం చెప్పవలసిన అవసరం నాకుంది. నిజానిజాలు తెలుసుకొని నాది వాస్తవమా, వారిది వాస్తవమా తేల్చుకొని నాకు న్యాయం చేయమని అడుగుతున్నాను. శాసనసభ్యుడు అయిన నేను తప్పు చేశాను అని నాపైన

అంటున్నారు కాబట్టి ఈ రోజు శాసనసభకు గానీ, ప్రభుత్వానికి గానీ నన్ను కేసునుండి తప్పించమని ప్రాధేయపడడం లేదు పూర్తి న్యాయ విచారణ పెద్దలతో, బి.జె.పి. పెద్దలతో, కమ్యూనిస్టు పెద్దలతో వారు అక్కడి స్థానిక నాయకులను విచారించవలసిన అవసరం ఉంది 1,2 తెలుగుదేశం వారు చెప్పిన మాటలు ఆధారం చేసుకోకుండా పూర్తి విచారణ చేయవలసినదిగా కోరుతున్నాను. పూర్తిగా జస్టిస్ చేయవలసినదిగా ఈ సభను కోరుకుంటూ, నాకు ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, ఎవరి మనసయినా నొప్పించి వుంటే క్షమించవలసినదిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

Minister for Home (Dr. M.V. Misoora Reddy):- On 12-3-1988 one S. Sundara Rao resident of Ganapatinagaram, Mallayyapet, Rajahmundry was murdered and a case in Cr.No.92/88 under sections 147, 148 read with 302 and 149 IPC was registered in III Town Police Station Rajahmundry on 12-3-1988. As per the Investigation Report, previous enemity between the deseased and A-1 Sri Motha Rangarao was said to be the main motive for the murder. Along with Al Sri M. Rangarao, nine other persons were impleaded by the Police as accused based on the complaint given by the second wife of the deceased. Sri J. Rama Mohana Rao is one of the accused (A-5) in this case. A charge sheet was filed in I Additional Judicial First Class Magistrate Court, Rajahmundry in June, 1988 and it was committed to Ist Additional District and Sessions Judge Court, Rajahmundry in SC No. 6/89 in December, 1989. The case is under trial.

Sri J. Rama Mohana Rao has represented that he was an active political worker of the area and in order to snub his political activities, the local leaders influenced the police and got his name included as one of the accused, and he is not having any connection with the murder of the deceased.

The Government after careful examination of the issue decided to withdraw the presecution in public interst (S.C.No.6/89) pending trial and accordingly orders were issued in G.O.Ms.No. 241, Home, dated: 23-3-1990. Since the Collector, East Godavari District sought for a clarification on the said orders, instructions were issued in Memo.No. 835/Courts.B/90-3, dated: 5-9-1991. And it was committed to the First Additional District & Sessions Judge, Rajahmundry in S.E.No.6/89 in December, 1989. The case is under trial.

Sri J. Ramamohana Rao has represented that he is an active political worker of that area and in order to snub his political activities, the local leaders have influenced the police and got his name written as one of the accused, and it is not having any connection with the murder of the deceased.

2.10 మ. శ్రీ కె. విద్యాధరరావు:- పాయింటు ఆఫ్ ఆర్డర్ సర్. మంత్రిగారిని దయచేసి చెప్పమని ఒకటి అడుగుతున్నాను. మంత్రిగారు ఒక స్టేటుమెంటు చదివారు, యిన్ఫ్లూయెన్స్ చేస్తే కేసు రిజిస్టరు చేశారని. ఇన్ఫ్లూయెన్సు చేస్తే కేసు రిజిస్టరు చేసిన ఆ కరప్టు అఫిషియల్ మీద ఏమి యాక్షను తీసుకున్నారో అది కూడ చెప్పమండి.

డాక్టరు యం.వి. మైసూరారెడ్డి:- సరెలెండి, కూర్చోండి. మీరు చెప్పింది విన్నాను. దీని మీద ప్రభుత్వం జి.ఓ.యం.ఎస్.నెం. 241 ఆర్డరు యీ మాదిరి ఇష్యూ చేశారు. The Government have decided that the prosecution launched against Sri J. Ramamohana Rao and others in S.C. 6/89 during the trial in the Court of First Additional Judge and Sessions Judge, Rajahmundry in Crime No. 92/88 of 3 Town Police Station Rajahmundry be withdrawn. The Colllector and District Magistrate East Godavari is requested to instruct the Law Officer attached in which the case above is pending trial under Section 321 of the Cr.P.C./73. ఇంతకు ముందు పెద్దలు చెప్పారు. ఇటువంటి కేసులు 321 సెక్షను క్రింద ఎన్ని కేసులు విత్‌డ్రా చేయడం జరిగిందని - ఆ ప్రిసిడెంటు అయితే వుంది. విద్యాసాగరరావుగారికి చెప్పేది, మధ్యప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ అధికారములో వున్నప్పుడు దాదాపు 200 కేసులు 321 సెక్షను క్రింద విత్‌డ్రా చేశారు. అలాగే అదే 321 సెక్షను క్రింద మన రాష్ట్రప్రభుత్వం గతములో రెండు కేసులు విత్‌డ్రా చేయడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారిని సంపూర్ణమైనటువంటి స్టేటుమెంటు యివ్వమనండి.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- ఇస్తాను - సంపూర్ణంగా యిస్తాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మర్డరు కేసులో ఎవరు చేశారో స్పష్టంగా చెప్పమనండి. ఈ కేసులో యీ జి.ఓ. గురించి మేము మాట్లాడుతున్నాము. ఈ జి.ఓ.లో What are the grounds furnished by the Government?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చెప్పారు గదా, స్టే చేశారు గదా.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- ఈ 321 సెక్షను క్రింద శివప్రసాదు అనే ఒక వ్యక్తి మీద .....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నేమ్ ఒమిట్ చేయండి.

డాక్టర్ యం.వి. మైసూరారెడ్డి:- నేను ఏమీ ఎలిగేషన్సు చేయడం లేదు. ప్రభుత్వం జి.ఓ. యిష్యూ చేసింది - శివప్రసాదు అనే యం.ఎల్.ఏ మీద వున్న కేసును విత్‌డ్రా చేయమని - జి.ఓ.ఆర్‌టి.నెం. 401. ఈ జి.ఓ. ప్రకారము Government have decided that the prosecution launched against Dr. K. Siva Prasad Rao, M.L.A. in C.C.No. 70/85 in the Court of the Additional Munsiff Magistrate, Narasaraopet, Guntur District be withdrawn and the Collector, Guntur is requested to instruct the concerned Law Officer attached to the Court in which the case is pending to take action under Section 321 of the Cr.P.C./73. నేమ్ టైప్ అఫ్ జి.ఓ. ఇప్పుడు యిచ్చిన జి.ఓ. మాదిరే యీ జి.ఓ. కూడ వుంది.

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- సెక్షను చెప్పమనండి·

డాక్టర్ యం·వి· మైసూరారెడ్డి:- కూర్చోండి, సెక్షను కూడ చెబుతాను, అన్ని చెబుతాను· తొందరపడకండి· నేను యిప్పుడు 321 సెక్షన్ క్రింద ప్రభుత్వము జి·ఓ· యిష్యూ చేయవచ్చునా, చేయకూడదా అనే ప్రశ్న మీద మాట్లాడుతున్నాను· అలాగే యింకొక జి·ఓ· కూడా జి·ఓ·ఆర్·టి·నెం·61 యిష్యూ చేశారు 19-1-1987 నాడు· 22-5-85 నాడు కూడ ప్రభుత్వం జి·ఓ· యిష్యూ చేసింది· ఈ జి·ఓ· కూడ చూడండి, చదివి వినిపిస్తాను· సేమ్· ఇంతకుముందున్న జి·ఓ· మాదిరే యీ జి·ఓ· వుంది· Government direct that the prosecution launched against Sri P. Siva Reddy, M.L.A. and others in P.R.C.No.7/88 on the file of the Munsiff Magistrate in Jammalamadugu, Cuddapah District be withdrawn. The Collector and District Magistrate, Cuddapah is requested to instruct the concerned Law Officer attached to the Court in which the case is pending to take action U/S. 321 of the Cr.P.C./73. కేసు ట్రియల్ స్టేజిలో వుండగా విత్‌డ్రా చేయవచ్చునా అన్నారు· మీకు ఒకసారి సెక్షను 321 చదివి వినిపిస్తాను· సెక్షను 321 ప్రకారము The Public Prosecutor and Asst. Public Prosecutor in-charge of the case may with the consent of the Court at any time before the judgment is pronounced. దీనిలో జడ్జిమెంటు రాలేదు గాబట్టి At any time before the judgment is pronounced. అంటే యింతకు ముందు సెక్షను 321 ప్రకారం ప్రాసిక్యూటర్స్‌కు కేసు విత్‌డ్రా చేసుకోమని లా ఆఫీసరుకు చెప్పే దానికి ప్రభుత్వానికి హక్కు వుందని వారు యిష్యూ చేసిన జి·ఓ· చెప్పాను· అదే, సేమ్ టైప్ ఆఫ్ జి·ఓ· యిస్యూ చేశాము· ఆ స్టేజిలో విత్‌డ్రా చేయవచ్చునా అని మిత్రులు చెప్పారు గాబట్టి At any time the case may be withdrawn.

శ్రీ పి· నాగేశ్వరరావు:- చేశారు గతములో - So what you are doing and what they are doing?

డాక్టర్ యం·వి· మైసూరారెడ్డి:- నాగేశ్వరరావుగారు పెద్దలు· వారు మాట్లాడేప్పుడు నేను వూరుకున్నాను· నేను సమాధానం చెప్పిన తరువాత విని, వారికి ఏమైనా డౌట్సు వుంటే అడగమనండి· సెక్షను 321 ప్రకారము ఎప్పుడైనా Before the judgment of the case, can be withdrawn. అని చెప్పి వుంది· మరి నాగేశ్వరరావుగారు అడుగుతున్నారు, కేసులు ఎప్పుడైనా విత్‌డ్రా చేశారా అని - అటువంటి కేసులు విత్‌డ్రా చేశారా అని - ఒక కేసు - బరోడ డైనమైట్స్ కేసు - యీ కేసు కూడ సెక్షను 321 క్రింద విత్‌డ్రా చేశారు· ఫేమస్‌కేసు, జార్జి ఫెర్నాండెజ్‌గారు కూడ యీ కేసులో యిన్‌వాల్వ్ అయినారు· ఈ కేసు కూడ ట్రియల్‌లో వున్నప్పుడు విత్‌డ్రా చేశారు· That out of 25 accused sent up for trial ..... were declared proclaimed offenders by the Hon'ble High Court. పబ్లిక్ యింటరెస్ట్ మీద యీ కేసు కూడ చేశాము అన్నారు· తరువాత యింకొక కేసులో ప్రొక్లేమ్డ్ అఫెండర్సు - ట్రియల్ జరిగిన తరువాత ప్రొక్లేమ్డ్ అఫెండర్స్ అని డిక్లేరు చేసి తరువాత కేసును విత్‌డ్రా చేశారు· అందుకని స్టేజి చెప్పాను· పాపం, నిజం నిష్ఠూరంగా వుంటుంది· ఇంకొక కేసు - కంకిపాడు కేసును విత్‌డ్రా చేశారు - just one day before judgement. A case

against Devineni Nehru in Crime No. 342/ of principal Additional Sessions Judge. ఇది కూడ ప్రిన్సిపల్ అసిస్టెంటు సెషన్సు జడ్జి ముందు వున్న దానిని విత్‌డ్రా చేశారు. ఈ స్టేజిలో విత్‌డ్రా చేయవచ్చునా అన్నారు, అందుకని నేను చెబుతున్నాను. తరువాత ప్రిన్సిపల్ ప్రాసిక్యూటర్ మీద ప్రెషర్ తెచ్చారన్నారు, ఇటువంటి దారుణమైనటువంటి కేసును విత్‌డ్రా చేయవచ్చా, మర్డరు కేసు, అన్నారు. మధ్యప్రదేశ్‌లో భారతీయ జనతాపార్టీ అధికారములోకి వచ్చిన తరువాత మూడు కేసులు వున్నవి, ఆ మూడు కేసులు చదివి వినిపిస్తాను. ఎటువంటి కేసులో ఆలోచన చేసుకోవాలని మనవిచేస్తున్నాను. Sri Sambhaji Rao Angre, Minister of State for Public Health Engineering for theft. Despite the statements of 83 witnesses, and several documents, cases were withdrawn.

Dhyanendra Singh:- Minister of State for Tourism was charged with theft of priceless objects d'art from Gwalior palace. The three cases were withdrawn along with the two connected cases claimed that they were politically motivated.

Brij Mohan Agarwal Minister of State charged with assault, rioting, criminal intimidation and misbehaviour. 4 cases relating to assault, rioting and intimidation are withdrawn. Some cases are still remained. ఆయన మంత్రిగా ఉన్నారు. ఇవన్నీ సెక్షను 321 క్రిందనే విత్‌డ్రా చేసారు. ఇవే కాకుండా దాదాపు 200 కేసులు ఇటువంటివన్నీ విత్‌డ్రా చేసారు. దీనివల్ల వెయ్యిమంది బెనిఫిట్ అయినారు. తరువాత ప్రాసిక్యూషను మీద ఒత్తిడి చేసారు. మెమో ఇచ్చారని చెప్పారు.

(ఇంటరప్షన్స్)

బరోడా డైనమైట్ కేసు గురించి కూడా మీకు తెలుసు. కేంద్ర ప్రభుత్వాన్ని కూల్చే దానిమీద కేసు పెట్టారు దానిని కూడా సెక్షను 321 క్రింద విత్‌డ్రా చేసారు. అది కేంద్రంలో జనతా ప్రభుత్వం ఉన్నప్పుడు విత్‌డ్రా చేసారు. ప్రాసిక్యూషను మీద ఒత్తిడి తెచ్చి మెమో ఇచ్చారని చెబుతున్నారు.

Sri Ch. Vidyasagara Rao:- To refresh your memory, I want to say one thing. బరోడా డైనమైట్ కేసు అనేది – భారతదేశంలో అత్యవసర పరిస్థితి తీసుకొని వచ్చి యావత్ భారతదేశాన్ని కారాగారంగా మారిస్తే మళ్ళీ మేము స్వాతంత్ర్యన్ని తెచ్చాము. మళ్ళీ మేము స్వాతంత్ర్యన్ని మీకు కూడా ఇప్పించాము. ఈనాడు శ్రీ మైసూరారెడ్డిగారు మాట్లాడుతున్నారంటే ఆ స్వాతంత్ర్యం ఇప్పించింది మేమే అని చెబుతున్నాను. అందుకోసమే అది విత్‌డ్రా అయింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- షేమ్, షేమ్.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- అధ్యక్షా, శ్రీ చంద్రబాబునాయుడు షేమ్, షేమ్ అంటున్నాడు. ఆనాడు ఏమి అయింది షేమ్?

డాక్టర్ ఎమ్·వి· మైసూరారెడ్డి:- అధ్యక్షా, వారు ఏ స్వాతంత్ర్యాన్ని గురించి మాట్లాడుతున్నారో అందరికీ తెలుసు· ఏ విషయాలను గురించి మాట్లాడుతున్నారో తెలుసు· తరువాత కారణాలు చెప్పలేదని చెబుతున్నారు, కారణాలు చెప్పకుండా ఒక మెమో ఇష్యూ చేసారని చెబుతున్నారు· వారు మెమో చదివి వినిపించారు· మళ్ళీ ఇంకోసారి నన్ను చదివి వినిపించమని అంటే నేను చదివి వినిపిస్తాను· The attention of the Collector and District Magistrate, East Godavari is invited to his letter cited and he is informed that the Government, after careful consideration, is of the view that there is no reason to withdraw the prosecution ordered in the G.O. cited. The Collector and District Magistrate, East Godavari is, therefore, requested to implement the G.O. first cited and to withdraw the prosecution immediately. అని చెప్పారని చెప్పారు· As held in Rajender Kumar Jain V/S State (1980) 3 SCC 435 which was a case of **nolle prosequi** (withdrawal from prosecution involving an Ex-Central Minister, Ex-Governor of a State, some leading journalists and a host of Government officials, the Supreme Court summed up the position in the following terms -అవి కూడా ఉన్నాయి అందులో· ఆ సమప్ చేసిన ఫైండింగ్స్ మీకు చెబుతాను·

1. Under the scheme of the Code of Prosecution of an offender for a serious offence is primarily the responsibility of the executive.

2. The withdrawal from the prosecution is an executive function of the public prosecutor.

3. The discretion to withdraw from the prosecution is that of the Public Prosecutor and none else, and so, he cannot surrender that discretion to some one else.

4. The Government may suggest to the Public Prosecutor that he may withdraw from the prosecution but none can compel him to do so.

5. The Public Prosecutor may withdraw from the prosecution not merely on the ground of paucity of evidence but on other relevant grounds as well in order to further the broad ends of public justice, public order and peace. The broad ends of public justice will certainly include appropriate social, economic and we add, political purposes sans Tammary Hall enterprises.

6. The Public Prosecutor is an officer on the Court and responsible to the court.

వుందని వారు చాలా ఆశ్చర్యపడుతున్నారు. కాని ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని బలపరచిన బోడేపూడి వెంకటేశ్వరరావుగారుగాని విద్యాసాగర్‌రావుగారుగాని, వారి పార్టీగాని అది తప్పని ఆనాడు చెప్పలేదు, ఆనాటి ప్రభుత్వాన్ని వ్యతిరేకించలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రభాకరరావుగారు నా పేరు మెన్షన్‌చేశారు, ఆనాటి శాసన సభలో ప్రభాకర్‌రావుగారు కూడా సభ్యులుగా వున్నారు. ఆనాడు మంత్రిగావున్న XXX పై కేసును ఉపసంహరించుకొంటే ఆ పద్ధతి మంచిదికాదని మేము అన్నాం. అంతేకాదు, క్రిమినల్ కేరక్టర్ వున్నవారు ప్రజాజీవితంలోకి రాకుండా, శాసనసభ్యులుగా రాకుండా ప్రతిపార్టీకూడా జాగ్రత్త పడాలని సూచనకూడా ఇచ్చాం, ఇస్తున్నాం.

శ్రీ కె. విద్యాధరరావు:- XXX పేరు రికార్డులోకి పోయింది, అది ఎక్స్‌పంజ్ అయినా చేయండి, లేదా ఆయనకు అవకాశమైనా ఇవ్వండి.

శ్రీ కె. ప్రభాకర్‌రావు:- నేను ఆయనపేరు ఎత్తలేదు. I am confining myself to the truth. Nothing but truth, which is in black and white.

శ్రీ కె. విద్యాధరరావు:- మీరు కాదు, విద్యాసాగరరావుగారు ఎత్తారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావుగారు చెప్పింది - I am deleting that name from the record.

శ్రీ కె. విద్యాధరరావు:- కోర్టులో ఆర్గ్యుమెంట్స్ కాకముందే విత్‌డ్రా చేశారు.

Sri K. Prabhakara Rao:- That is why, we are not going into the merits or the demerits of the case. Sir, I am a student of law and I will confine myself to the subject-matter of the debate, and the periphery of the fact. జక్కంపూడిగారి కేసును 40 రోజుల్లో విత్‌డ్రా చేసుకొన్నారు. ఇంతవేగంగా ఎట్లా జరిగింది? సామాన్యులకు న్యాయం జరుగుతుందా అన్నారు. ఇక తమరు పేరు చెప్పవద్దన్నారు. కాబట్టి నేను చెప్పడంలేదు. గుంటూరు జిల్లాలోని నర్సారావుపేటకు సంబంధించిన కేసులో ఆనాడు శాసనసభ్యులుగా వున్నవారి కేసులో 1985మే 18వ తారీఖున ఆనాడు ముఖ్యమంత్రిగా వున్న ఎన్.టి. రామారావుగారికి రిప్రజెంటేషన్ పెట్టుకొంటే వారు "నాకు ఇమిడియట్‌గా 48 గంటల లోగా రిప్లయికావాలి" అని 19వ తారీఖునాడే వైర్‌లెస్ మెసేజీరావడం, 20వ తారీఖున ముఖ్య మంత్రిగారికి సబ్మిట్ చేయడం, 22 తారీఖునాటికి అంటే, విత్‌ఇన్ ఫైవ్ డేస్ కొలంబస్ స్పీడ్‌తో వేగంతో గవర్నమెంట్ ఆర్డర్స్ ఇష్యూ చేసి కేసును విత్‌డ్రా చేసుకొమ్మని కన్సర్న్‌డ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్‌కు చెప్పారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అది మర్డర్‌కేసా?

---

XXX Expunged as ordered by the Chair.

Sri K. Prabhakara Rao:- Whether it is a murder case or any other case - it is a criminal case. Going with a hand-bomb or going with a dagger is an offence.

Sri P. Nageswara Rao:- I do not know. I am just asking only.

Sri K. Prabhakara Rao:- It might not have caused death to the concerned, It may not amount to homicide. But, even an attempt to abetting is also a crime. It attracts Section 302.

Mr. Deputy Speaker:- All right. Please proceed with the subject.

శ్రీ కె. ప్రభాకరరావు:- 5 డేస్‌లో డిస్పోజల్ చేసిన కేసు ...

(ఇంటరప్షన్)

With due respect to the Deputy Leader of the Opposition I submit that I am not going into the merits of the case. Whether is it a fact or not? Is it black and white or not? Has the then Chief Minister signed that or not? Did not he ask to send him report within 48 hours or not? ఆ కేసులో ఛార్జెస్ పెట్టలేదు. 302 కేసు ... Whether the Police Department submitted the information getting it by wireless within 48 hours or not? After receiving the wireless report within two days has the then Chief Minister has issued instructions to the District Magistrate, Guntur district or not? It is all fact. It is in black and white. ఇవాళ యీ ప్రభుత్వం చేసింది 'ఏమిటంటె, ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చినా ఇది - It is only with the consent of the Court only - with the consent of the Judge only it can be withdrawn. Ultimately, the Judge is at liberty to accept it or not. The Government has got every prerogative. ఒక ఆఫీసర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయాలంటె, మూడు సంవత్సరాల లోపల చేయకూడదు అంటారు. But, at the same time, one rider is there. The Government has got the liberty to do it for anybody's sake or for administrative convenience. Government, in the interest of public or in the public justice can do it. దానికి స్పెసిఫిక్‌గా చెప్పింది ఏమిటంటె, జక్కంపూడి రామ్‌మోహనరావు, ఆనాడు వుండె ప్రభుత్వం యొక్క రిప్రెసివ్ మెజర్స్‌కు వ్యతిరేకిస్తూ, పార్టీలో పాల్గొన్న ఒక కాంగ్రెస్ పార్టీ, రాజకీయపార్టీ కార్యకర్తగా ఉండడం, ఆ ప్రాంతంలో - ఎక్స్‌ట్రా కాన్‌స్టిట్యూషనల్ అథారిటీస్ యీ విషయంలో యీ రామ్‌మోహన్‌ను ఏదో విధంగా యిబ్బంది పెట్టాలని చేసిన విషయమని మనవిచేస్తున్నాను. నా అనుభవం మీద చెప్పుతున్నాను. ఆనాడు యీ శాసనసభ్యునిగా

7. The court performs a supervisory function in granting its consent to the withdrawal. అది వారంతా మరచిపోయినట్లు ఉన్నారు.

8. The court's duty is not to reappreciate the grounds which led the Public Prosecutor to request withdrawal from the prosecution but to consider whether the Public Prosecutor applied his mind as a free agent, uninfluenced by irrelevant and extraneous consideration. The court has a special duty in this regard as it is the ultimate repository of legislative confidence in granting or withholding its consent to withdrawal from the prosecution." ఇక్కడ గవర్నమెంటు ప్రాసిక్యూటరు చెప్పింది ప్రాసిక్యూట్ ఫైల్ చేసారు. It is upto the Court to give consent. It is at that stage. It means that the Government can give this permission to withdraw from prosecution. అట్లాగే పబ్లిక్ ప్రాసిక్యూటరును ఒత్తిడి చేసారని చెబుతున్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటరు రోల్ గురించి ఎఐఆర్ 1980 సుప్రీం కోర్టు 15 (10)లో ఈ కేసు గురించి లాయరు కావలసి వచ్చింది. వి.ఆర్.కృష్ణయ్యర్ అండ్ చిన్నపరెడ్డి జడ్జీలు రాజేంద్ర కుమార్ జెయిన్ వెర్సస్ స్టేట్‌లో ప్రాసిక్యూషను రోల్ గురించి మెన్షను చేసారు. అందులో ఏమి మెన్షను చేసారంటే -".... Now, the Public Prosecutor is an Officer of the Court. He sets the criminal law in motion in the court. He conducts the prosecution in the Court for the people. So, it is he that is entrusted with the task of initiating the proceeding for withdrawal from the prosecution. But where such large and sensitive issues of public policy are involved, he must, if he is right minded, seek advice and guidance from the policy-makers. His sources of information and resources are of a very limited nature unlike those of the policy-makers. If the policy makers themselves move in the matter in the first instance, as indeed it is proper that they should where matters of momentous public policy are involved, and if they advise the Public Prosecutor to withdraw from the prosecution, it is not fro the court to say that the initiative came from the Government and therefore the Public Prosecutor cannot be said to have exercised a free mind. Nor can there be any quibbing over words. If ill-informed but well meaning bureaucrats choose to use expressions like "the Public Prosecutor is directed" or "the Public Prosecutor is instructed", the Court will not on that ground alone stultify the larger issue of public policy by refusing its consent on the ground that the Public Prosecutor did not act as a free agent when he sought withdrawal from the prosecution. What is at state is not

the language of the letter or the prestige of the Public Prosecutor but a wider question of policy ....."

(ఇంటర్రప్షన్స్)

ఇంతకుముందు చెప్పారు. మెయిడెన్ స్పీచెస్ చెబుతున్నారు కనుక ఆయన చెప్పకూడదని అన్నారు. నేను వకాల్తా చెబుతున్నాను కనుక వారు అభ్యంతరం పెట్టకుండా ఉంటే బాగుంటుంది. "If they advise the Public Prosecutor to withdraw from the prosecution, it is not for the Court to say that the initiative came from the Government and therefore the Public Prosecutor cannot be said to have exercised a free. Nor can there be any quibbling over words. If ill-informed but well meaning bureaucrats choose to use expressions like "the Public Prosecutor is directed" or "the Public Prosecutor is istructed", the Court will not on that ground alone stultify the larger issue of public policy by refusing its consent on the ground that the Public Prosecutor did not act as a free agent when he sought withdrawal from the prosecution what is at stake is not the language of the letter or the prestige of the Public Prosecutor but a wider question of policy. 321 సెక్షను ప్రకారం యిచ్చేదానికి అధికారం ఉంది. పబ్లిక్ ప్రాసిక్యూటరు జడ్జిమెంటులో చెప్పినారు. 353, 356 సెక్షన్స్ ప్రకారం ప్రభుత్వం ఇంటరుఫియరు అయినందువలన ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయాలని సభ్యులు చెప్పారు. మధ్యప్రదేశ్‌లో 200 కేసులో ప్రభుత్వము ఇంటరుఫియరు అయినందున అక్కడున్నటువంటి ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయవలసిందేనా? బరోడా డైనమైట్ కేసులో జనతా ప్రభుత్వం 321 ప్రకారం కేసు తీసి వేశారు. రాజ్యాంగ ప్రకారం ఆ ప్రభుత్వాన్ని డిస్మిస్ చేసేయాలా? ఆ ప్రభుత్వాన్ని అట్లాగే డిస్మిస్ చేసేయాలా అని అడుగుతున్నాను. మధ్యప్రదేశ్‌లో బి.జె.పి. పార్టీకి సంబంధించి ప్రభుత్వమే ఉంది. 321 ప్రకారం విత్‌డ్రా చేసినందువలన రాజ్యాంగం ప్రకారం డిస్మిస్ చేయాలని వారు ఏ విధముగా కోరుతున్నారో అర్థము కావడం లేదు. శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుగారు, శ్రీ బోడేపూడి వెంకటేశ్వరరావుగారు నైతిక విలువలను, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని కోరినారు. నాకేమీ అభ్యంతరం లేదు. నైతిక విలువలను కాపాడడంలోను ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలోను ఎవరికి ఎట్లాంటి అభ్యంతరం లేదు. 321 సెక్షను దుర్వినియోగం చేస్తూ విత్‌డ్రా చేసేందుకు ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చిందా అన్నారు. కాని ఈ కేసులో ఆయనను ఇంప్లికేట్ చేసినారు. ఈ కేసులో ఆయన నాకు అన్యాయం జరిగిందని చెప్పుకున్నాడు. అతను అప్పుడు యం.యల్.ఏ. కాడు, తరువాత అతను ఎన్నికలలో నిలబడడం ప్రజాస్వామ్యయుతంగా ఆ నియోజకవర్గములో ప్రజల చేత ఎన్నుకోబడి ఈ దినం శాసనసభ్యుడు అయినాడు. ప్రజలు గుర్తించి, నైతిక విలువలు గుర్తించి, ప్రజాస్వామ్య విలువలను, సాంప్రదాయాలను గుర్తించి వారిని యం.యల్.ఏ గా ఎన్నుకున్నారు. Is it not under the changed circumstances? 321 సెక్షను కేవలం దుర్వినియోగం చేసినారు, నైతిక ప్రజాస్వామ్య విలువలు ప్రక్కకు పెట్టారు. శాసనసభలో 294 మంది సభ్యులలో వారిని ఒక సభ్యునిగా ఎన్నుకుని చట్టాలు చేయమనీ, రాష్ట్రాన్ని పరిపాలించమని ఆ నియోజకవర్గ ప్రజలు పంపించారు. అట్లాంటప్పుడు

సెక్షను 321 క్రింద చేసినది న్యాయం కాదా? ప్రజాస్వామ్య విలువలు కావా? నైతిక విలువలు కావా? అధికార దుర్వినియోగం ఎక్కడ ఉంది? ప్రభుత్వం సెక్షను ప్రకారం ప్రాసిక్యూషన్‌కు ఫార్వర్డ్ చేసినారు. పబ్లిక్ ప్రాసిక్యూటరు కోర్టులో ఫైల్ చేసినారు. It is up to the Court but under the law, this Government has acted noting illegally in giving this order.

(Interruptions)

ప్రకటన

Mr. Speaker:- The remaining notice under Rule 304 and Call Attention Notices are postponed. All Papers to be laid on the Table of the House are deemed to have been laid on the Table.

సభాసమక్షములో వుంచిన పత్రములు

1. 47th Annual Report of M/s Praga Tools Limited for the year 1990-91.

A copy of the 47th Annual Report of M/s Praga Tools Limited for the year 1990-91, together with the Audit Report and comments of the Comptroller and Auditor General of India, in compiance with Section 619-A(2) of the Companies Act, 1956.

2. Report of the Commission of Inquiry on the death of 14 persons in Tarbund and Bolaram areas of Secunderabad Cantonment between 15th and 18th August, 1985.

A copy of the Report of the Commission of Inquiry on the death of 14 persons in Tarbund and Bolarum areas of Secunderabad Cantonment between 15th and 18th August, 1985 together with the memorandum of action taken thereon, in accordance with sub-section (4) of Section 3 of the Commissions of Inquiry Act, 1952.

Mr. Deputy Speaker:- Now the House is adjouned to meet again at 8-30 a.m. to-morrow.

(The House then adjourned at 2-34 p.m. to meet again at 8-30 a.m. on Saturday, the 20th September, 1991.)